RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 07.08.2024 | సంపుటి : 11 సంచిక : 28 | పేజీలు : 12 వెల: రూ.4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదుగుదాం

తెలంగాణలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అద్భుతమైన ప్రతిభ సంపద సిద్ధంగా ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమమైన మద్దతును అందిస్తుంది. నిజాంలు నిర్మించిన 425 సంవత్సరాల పురాతనమైన హైదరాబాద్, ఇంచుమించుగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో సమకాలీనంగా ఉండటం ఆసక్తి రేపుతోంది.

- సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణకు కొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తాం

- రాష్ట్రంలో వ్యాపారాలకు సులభతరంగా నిర్ణయాలు
- హైదరాబాద్ నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అమెరికాలో రౌండ్ టేబుల్ సమావేశంలో పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమల అవసరాలు, అభిరుచికి అనుగుణంగా తమ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తుందని ప్రకటించారు. అమెరికాలో ఉన్న వ్యాపార అవకాశాలన్నీ తెలంగాణలో ఉన్నాయని, చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనేది తమ సంకల్పమని అన్నారు. తెలంగాణ అంటేనే వ్యాపారం.. తెలంగాణ అంటేనే పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తామని చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను ఈ సందర్భంగా సీఎం వివరించారు. త్వరలోనే హైదరాబాద్ నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇది భారత దేశపు భవిష్యత్తుకు చిరునామాగా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు. దేశంలోనే జీరో కార్బన్ సిటీ ఇక్కడ ఏర్పడతుందని అన్నారు. ఫ్యూచర్ సిటీలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్తో పాటు, మెడికల్, టూరిజం, స్పోర్ట్స్, సాఫ్ట్‌వేర్, ఫార్మా విలేజ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ రాష్ట్ర అభివృద్ధితో పాటు పరిశ్రమలకు సిరుల పంట పండిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణను సులభతరం చేస్తామని సీఎం ప్రకటించారు. అటువంటి సరికొత్త ఆలోచనలతోనే కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు.

న్యూయార్క్, ఆగస్టు 6 (జనంసాక్షి) : సోమవారం న్యూయార్క్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వర్కింగ్ లంచ్ అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశమయ్యారు. ఫార్మా, ఐటీ, టెక్నాలజీ, ఈవీ, బయోటెక్, షిప్పింగ్ రంగాల్లో పేరొందిన కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నఛైర్‌పర్సన్‌లు, సీఈవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామిక క్లస్టర్లుగా విభజించి, అభివృద్ధి చేసేందుకు రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలు, తెలంగాణ చరిత్రపై ముఖ్యమంత్రి ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. తన మనసులోని మాటలతో పాటు తమ ప్రభుత్వం ఏం కోరుకుంటుందో.. తన రాష్ట్ర ప్రజల ఆకాంక్షలేమిటో వెల్లడిస్తానంటూ అందరినీ ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి హోదాలో ఇది తన మొదటి అమెరికా పర్యటన అని.. ఇక్కడి నుంచి వీలైనన్ని పెట్టుబడులు తెలంగాణకు తీసుకెళ్లాలలన్నదే తన లక్ష్యమని ప్రకటించారు. పెట్టుబడుల గమ్యస్థానంగా దేశంలోనే అందరినీ ఆకర్షిస్తున్న తెలంగాణకు ఉన్న అనుకూలతలన్నింటినీ ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. మిగతా 2లో..

హైదరాబాద్‌కు మరో ప్రతిష్టాత్మక సంస్థ

ఆర్సీసీయం విస్తరణ

తెలంగాణ సర్కారుతో ఒప్పందం

అమెరికా పర్యటనలో మరో విజయం

హైదరాబాద్ ఆగస్టు 6 (జనంసాక్షి) : హైదరాబాద్ నగరానికి మరో ప్రతిష్టాత్మక సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించేందుకు నిర్ణయించింది. టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసీయం కంపెనీ తెలంగాణలో మరిన్ని సేవలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్‌సీఎం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసీయం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ మిగతా 2లో..

హెల్త్ కేర్ రంగంలో తెలంగాణ ముందడుగు

- హెచ్‌సీఏ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్
- 400,000 చదరపు అడుగుల విస్తీర్ణం లీజుకు 2

రఫేల్ యుద్ధ విమానాల రక్షణలో భారత్‌కు హసీనా షేక్

- భారత గగనతలంలోకి రాగానే పర్యవేక్షణ
- సురక్షితంగా ఆమె విమానం చేరేలా పూర్తి భద్రత

న్యూఢిల్లీ ఆగస్టు 6 (జనంసాక్షి) : బంగ్లాదేశ్‌లో తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొన్న షేక్ హసీనా రాజీనామా తర్వాత చోటుచేసుకున్న నాటకీయ పరిణామాల దరిమిలా భారత్ అప్రమత్తమైన విషయం విదితమే. గతకొన్ని రోజులుగా తలెత్తిన ఆందోళనకర పరిస్థితులను భారత్ ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ వచ్చింది. సోమవారం రాజీనామా అనంతరం షేక్ హసీనా భారత్‌కు వస్తున్నారని తెలుసుకున్న భద్రతా దళాలు గగనతలంపై నిఘా వేసి ఆమెకు రక్షణగా నిలిచాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చే విమానం భారత్‌లోకి సురక్షితంగా ప్రవేశించేలా చూడాలని నిర్ణయించాయి. షేక్ హసీనా విమానం గాజియాబాద్‌లోని హిండన్ ఎయిర్ బేస్‌లో సోమవారం సాయంత్రం 5:45 గంటలకు దిగింది. ఆమెను జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆహ్వానించారు. అక్కడే దాదాపు గంటసేపు చర్చలు జరిపి, బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు సహా భవిష్యత్ కార్యాచరణ గురించి అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. అనంతరం అక్కడి నుంచి వెళ్లి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీకి పరిస్థితిని ఆయన వివరించారు.

బంగ్లాదేశ్‌లో షేక్ హసీనాకు మిగతా 2లో..

బంగ్లాలో పార్లమెంట్ రద్దు

- త్వరలో తాత్కాలిక సర్కార్
- ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం
- మాజీ ప్రధాని ఖలెదా జియా సైతం విడుదల

2

ప్రభుత్వ సలహాదారులుగా నోబెల్ అవార్డు గ్రహీత మహ్మద్ యూనుస్

- దేశం కోసం ఎలాంటి బాధ్యతలైనా నిర్వర్తిస్తా..
- ప్రభుత్వాన్ని నడిపించేందుకు సైతం సిద్ధమని వెల్లడి

బంగ్లా నుంచి భారతీయుల తరలింపు అవసరం లేదు

- కేంద్ర ప్రభుత్వం ప్రకటన
- మానవత్వ చర్యలో భాగంగానే హసీనాకు ఆశ్రయం

న్యూఢిల్లీ ఆగస్టు 6 (జనంసాక్షి) : భారతీయులను తరలించేంతగా బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ప్రమాదకరంగా లేవు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతతో గమనిస్తున్నాం' అని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో 12-13 వేల మంది భారతీయులున్నారని, పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం అని మంత్రి వెల్లడించారు. అలాగే ఆ దేశ మిగతా 2లో..

నా స్థానంలో కూర్చుంటే.. మీరంతా పారిపోతారు!

- న్యాయవాదులపై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ అసహనం
- కోర్టులు, న్యాయమూర్తులపై తీవ్ర ఒత్తిడి ఉందని వ్యాఖ్య
- కేసు విచారణలకు ఒత్తిడి తేవొద్దని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 6 (జనంసాక్షి) : న్యాయవాదులపై సీజేఐ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు సుప్రీంకోర్టు న్యాయవాదులపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కోర్టులు, న్యాయమూర్తులపై ఎంత ఒత్తిడి ఉందో కనీసం అర్థం చేసుకోవాలని సీజేఐ అన్నారు. న్యాయవాదులు ఒక రోజు సీజేఐ స్థానంలో కూర్చుంటే ఎంత ఒత్తడితో పని చేస్తున్నామో అన్న విషయం తెలుస్తుందని చంద్రచూడ్ అన్నారు. ఒక్కరోజు తమ స్థానంలో కూర్చుంటే.. మళ్లీ జీవితంలో ఆ స్థానంలోకి రాకుండా పారిపోతారని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పలువురు న్యాయవాదుల తీరుపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారు గానీ.. న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ శివసేన (యూబీటీ) మిగతా 2లో..

కేసీఆర్‌కు నోటీసులు

భూపాలపల్లి న్యాయస్థానం నుంచి జారీ

హైదరాబాద్ (జనంసాక్షి) : మేడిగడ్డ బ్యారేజీపై దాఖలైన పిటిషన్‌పై విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు భూపాలపల్లి జిల్లా కోర్టు నోటీసులు జారీచేసింది. ఆయనతో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ జీఎం సురేశ్‌కుమార్ సహా పలువురికి నోటీసులు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు నాటి కేసీఆర్ సర్కారే మిగతా 2లో..

ఆలస్యమెందుకు?

కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా

- ఎమ్మెల్యే ఫిరాయింపులపై విచారణ
- స్పీకర్‌పై హైకోర్టు మండిపాటు

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలన్న పిటిషన్లపై కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా.. అంటూ హైకోర్టు సోమవారం అడ్వొకేట్ జనరల్ ని ప్రశ్నించింది. ఇప్పటికే నెల గడిచిందని, ఒకవేళ ఇంకో మూడు నెలల్లో వీటిపై నిర్ణయం వెలువరించక పోతే స్పీకర్ కూడా చర్యలు చేపట్టరా అని అడిగింది. భారాస తరఫున ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్, భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు మిగతా 2లో..

అర్హులందరికీ రుణమాఫీ

రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

- ఆగస్టు 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ
- బిఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయిన ప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో మిగతా 2లో..

నాటి నిబంధనను జీవో 33లో కొనసాగించాం..!

ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపుపై మంత్రి రాజనరసింహ క్లారిటీ

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు విషయంలో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 33పై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ స్పష్టత ఇచ్చారు. జీవో 33తో స్థానిక విద్యార్థులు నష్టపోతారంటూ మాజీ మంత్రి కేటీఆర్ 'ఎక్స్' వేదికగా చేసిన వ్యాఖ్యలకు మంత్రి స్పందించారు. ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపునకు సంబంధి 2017 మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
7 ఆగస్టు 2024

హైదరాబాద్‌కు మరో ప్రతిష్టాత్మక సంస్థ ఆర్సీసీయం విస్తరణ

ఇన్సురెన్స్ రంగంలో హైదరా బాద్‌పై కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడు తుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరి గా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకు లు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్టాటజ్రీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్‌సీఎం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

హైదరాబాద్ నగరానికి మరో ప్రతిష్టాత్మక సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించేందుకు నిర్ణయించింది. టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసీయం కంపెనీ తెలంగాణలో మరిన్ని సేవలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్‌సీఎం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసీయం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్‌పై కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్టాటజ్రీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్‌సీఎం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

హైదరాబాద్‌లో ట్రైజిన్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్

- ఆరు నెలల్లో కార్యకలాపాల ప్రారంభం
- వెయ్యి మందికిపైగా ఉద్యోగాలు, శిక్షణ

ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్ లో తమ అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సెంటర్ నెలకొల్పనుంది. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని అధికారుల బృందంతో ఆ కంపెనీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే సెంటర్ పై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ఈ కంపెనీ డేటా అనలిటిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్‌లకు అవసరమయ్యే ఇంటెలిజన్స్ సొల్యూషన్స్ అందిస్తుంది. హైదరాబాద్ లో ట్రైజిన్ కంపెనీ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేండ్లలో 1,000 మందికి పైగా ఉద్యోగులను నియమించుకొని శిక్షణను అందిస్తుంది. ఈ కంపెనీ మొత్తం ఆదాయం 160 మిలియన్ డాలర్లకు పైగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ కంపెనీలో పని చేస్తున్న 2,500 మందిలో వెయ్యి మంది మన దేశంలో ఉండగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో దాదాపు వంద మంది ఉన్నారు. మరో ఆరు నెలల్లోనే తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు ఈ కంపెనీ ప్రకటించింది. రెండు దశాబ్దాలకు పైగా ఐక్య రాజ్య సమితితో పాటు అనుబంధ విభాగాలకు ఈ కంపెనీ సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. గత ఏడాది నుంచి ట్రైజిన్ కంపెనీ తమ సేవలను అందుకుంటున్న సంస్థల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో పాటు ఫలితాలపై విశ్లేషణలు చేస్తోంది. అన్ని రంగాలలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది.

చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదుగుదాం

ఇప్పటికే సాఫ్ట్‌వేర్, లైఫ్-సైన్స్, ఫార్మా రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలలో బలమైన పునాదులు వేసుకుందని చెప్పారు. కోవిడ్ను అధిగమించేందుకు మిలియన్ల కొద్దీ వ్యాక్సిన్‌లను తయారు చేసి ప్రపంచానికి సాయం చేసిందని అన్నారు.

అద్భుతమైన దూరదృష్టితో తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ప్రపంచ పారిశ్రామికవేత్తలందరూ ఒకసారి తెలంగాణకు రావాలని, హైదరాబాద్ నగరాన్ని సందర్శించాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. హైదరాబాద్లో ఉన్న అనుకూలతలతో పాటు అక్కడున్న అవకాశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కలిసికట్టుగా గొప్ప భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణను చైనాకు ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి దార్శనికతను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు వివరించారు. ప్రపంచంలోనే టాప్ టెన్ సిటీల్లో ఒకటిగా హైదరాబాద్ను అభివృద్ధి చేస్తామని, ఆ దిశగా రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించారు. ఈ సమావేశం తెలంగాణలో కొత్త పెట్టుబడులకు మరింత ఊతమిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్నింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాల్డ్ వెర్స్లీరెన్, కేకేఆర్ పార్టనర్ దినేష్ పలివాల్, సిగ్నా ఇంటర్నేషనల్ పబ్లిక్ పాలసీ హెడ్ ఎక్రమ్ సర్పర్, న్యూజెర్సీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బిల్ నూనన్, సేఫ్‌సీ గ్రూప్ ఛైర్మన్ ఎస్వీ అంచన్, టిల్మాన్ హోల్డింగ్స్ ఛైర్మన్ సంజీవ్ అహుజా, అమ్నీల్ ఫార్మా కో సీఈవో చింటూ పటేల్, జేపీ మోర్గాన్ చేజ్ ఈడీ రవి లోచన్ పోలా, ఆక్వాటెక్ వైస్ ప్రెసిడెంట్ (ఫైనాన్స్) సుబ్బారావు, యాక్సెంచర్ ఎండీ అమిత్కుమార్, డెలాయిట్ ఎండీ పునిత్ లోచన్, హాబిట్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వీర బుద్ధి, బీఎన్వై మెల్లన్ ఎండీ అట్లూరి, పేస్ యూనివర్సిటీ డీన్ డా. జోనాథన్ హిల్, అకుజెన్ చీఫ్ సైంటిఫిక్ హెడ్ అరుణ్ ఉపాధ్యాయ, ఎస్ అండ్ పీ గ్లోబల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ స్వామి కొచ్చెర్లకోట, ఇంటర్కాంటినెంటల్ ఎక్స్‌చేంజ్ ఎండీ అశ్విని పన్సే ఈ సమావేశంలో పాల్గొన్నారు.



ఆలస్యమెందుకు?

చేసిన వేర్వేరు పిటిషన్లపై సోమవారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి మరోసారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నంతవరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా అని న్యాయమూర్తి ప్రశ్నించగా ఏజీ ఎ.సుదర్శన్ రెడ్డి సమాధానమిస్తూ ఇవి రాజ్యాంగపరమైన అంశాలని, వాటిని కోర్టులు దాటవేయలేవని పేర్కొన్నారు. పిటిషనర్లు కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు స్పీకర్‌కు ఫిర్యాదులు ఇచ్చిన వెంటనే హైకోర్టును ఆశ్రయించారన్నారు. వాటిని పరిశీలించడానికి స్పీకర్‌కు తగిన గడువు కూడా ఇవ్వలేదన్నారు. పిటిషనర్లు స్పీకర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ నిర్ణయం తీసుకునేదాకా కోర్టులు జోక్యం చేసుకోజాలవని సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పులను ప్రస్తావించారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తరువాత వాటిని సమీక్షించవచ్చన్నారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. పిటిషన్లను తీసుకోవడానికే స్పీకర్ కార్యాలయం నిరాకరించిందని, హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసిన తరువాత తీసుకుందన్నారు. నెల రోజుల తరువాత కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ట్రైబ్యునల్‌గా స్పీకర్ నిర్దిష్ట గడువులోగా పిటిషన్లను తేల్చాల్సి ఉందన్నారు. వీటిపై మంగళవారం కూడా వాదనలు కొనసాగనున్నాయి.

రఫేల్ యుద్ధ విమానాల రక్షణలో భారత్‌కు హసీనా షేక్

ఆర్మీ మద్దతు లేక పోవడం ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కూడా ఆర్మీకి చెందినది కావడంతో ఎప్పుడైనా గాల్లో ఎటాక్ జరగవచ్చని అనుమానించారు. అందుకే భారత గగనతలంలోకి షేక్ హసీనా హెలికాప్టర్ ప్రవేశించిన వెంటనే పూర్తి స్థాయిలో రక్షణ కల్పించారు. రాడార్‌తో ఆమె హెలికాప్టర్ పయనం ఎటువైపు అన్నదాన్ని తెలియకుండా నియంత్రించారు. అలాగే.. రఫేల్ జెట్స్‌తో నితంతర పహారా కాశారు. యూపీలోని హిండన్ ఎయిర్ బేస్‌లో దిగే వరకూ రఫేల్ జెట్సే రక్షణగా నిలిచాయి. షేక్ హసీనా భద్రతపై భారత్ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది.

బీహార్, ఝార్ఖండ్ మీదుగా..

భారత వాయుసేన రాడార్లు బంగ్లాదేశ్ గగనతలాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నా యి. మధ్యాహ్నం 3 గంటల సమయంలో అటు నుంచి ఓ విమానం వస్తున్నట్లు మన భద్రతా బలగాలు గమనించాయి. ఆ విమానంలో ఎవరు వస్తున్నారో ముందే పసిగట్టిన అధికారులు దాన్ని భారత్‌లోకి అనుమతించాలని ఆదేశించారు. పైగా ఆ విమానానికి రక్షణ కల్పించేందుకు బంగాల్‌లోని హాసీమారా వైమానిక స్థావరం నుంచి 101 స్క్వాడ్రన్‌లోని రఫేల్ యుద్ధ విమానాలు బయలుదేరాయి. హసీనా ప్రయాణిస్తున్న విమానానికి బిహార్, ఝార్ఖండ్ మీదుగా అవి రక్షణ కల్పించాయి.

మరోవైపు ఉత్తర్‌ప్రదేశ్‌లోని హిండన్ విమానా శ్రయంలో దిగే వరకు భద్రతా ఏజెన్సీలు హసీనా విమానాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉన్నాయి. అందులో ఉన్న సిబ్బందితో భారత్ దళాలకు చెందిన ఉన్నతాధికారులే స్వయంగా సంప్రదింపులు జరిపినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ పరిణామాలన్నింటినీ భారత వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, పదాతిదళాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది నిశితంగా పరిశీలించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో భద్రతాదళాలకు చెందిన ఉన్నతాధికారులతో పాటు నిఘా విభాగాధిపతులు, జనరల్ ద్వివేది, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జాన్సన్ ఫిలిప్ మాథ్యూ కలిసి ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ సలహాదారులుగా నోబెల్ అవార్డు గ్రహీత మహ్మద్ యూనుస్

ఢాకా (జనంసాక్షి) : బంగ్లాదేశ్‌లో కొత్తగా ఏర్పడబోయే మధ్యంతర ప్రభుత్వానికి ప్రధాన సలహాదారుగా ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత డాక్టర్ మహ్మద్ యూనుస్ ఎంపిక దాదాపు ఖాయంగా తెలుస్తోంది. ముహమ్మద్ యూనస్ పేరును విద్యార్థి సంఘాలు ప్రతిపాదించాయి. ఆయనను చీఫ్ అడ్వైజర్‌గా నియమించాలని విద్యార్థి సంఘాల వేదిక 'యాంటీ డిస్క్రిమినేషన్ స్టూడెంట్ మూవ్‌మెంట్' డిమాండ్ చేసింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమాన్ని నడిపించినవారిలో ఒకరైన నహీద్ ఇస్లాం సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ పెట్టారు. తమ ప్రతిపాదనకు డాక్టర్ యూనుస్ అంగీకరించారని, దేశ భవిష్యత్తు కోసం బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించుకున్నారని తెలిపారు.

1940 జూన్ 28న చిట్టగాంగ్‌లో యూనస్ జన్మించారు. ఆర్థికశాస్త్రంలో 2006లో నోబెల్ అవార్డును అందుకుని.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అత్యంత బలోపేతం చేశారు. మైక్రో క్రెడిట్, మైక్రో ఫైనాన్స్ రంగంపై గట్టి పట్టు సాధించారు. బ్యాంకింగ్ సేవలను గ్రామణీ ప్రాంతాలకు విస్తరింపజేయడంలో డాక్టర్ మహ్మద్ యూనస్ కీలకంగా పని చేశారు. అలాగే, 2009లో యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్.. 2010లో కాంగ్రెషనల్ గోల్డ్ మెడల్‌తో సహా పలు ప్రతిష్టాత్మక అవార్డులను నోబెల్ అవార్డు గ్రహీత డాక్టర్ యూనస్ అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక కార్యకలాపాలను చేపట్టడానికి 2011లో యూనస్ సోషల్ బిజినెస్- గ్లోబల్ ఇనిషియేటివ్స్ అనే సంస్థను స్థాపించారు. 1969లో ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన యూనస్ డాక్టరేట్ అందుకున్నారు. వాండర్‌బిల్ట్ యూనివర్సిటీలో చదువుకోడానికి ఫుల్‌బ్రైట్ స్కాలర్‌షిప్‌ను సైతం పొందారు. విద్యాభ్యాసం ముగిసి తర్వాత మిడిల్ టెన్నెస్సీ స్టేట్ విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వర్క్ చేశారు. అలాగే, చిట్టాగాంగ్ యూనివర్శిటీ ఎకనమిక్స్ హెడ్‌గా కూడా బాధ్యతులను నిర్వర్తించారు.

మతంపేరుతో ప్రజలు మధ్య చిచ్చు

- కేసీఆర్ ఎన్నడైనా పెట్టుబడుల కోసం విదేశాలకు పోయిండా?
- పీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్: భూ దందాలకు కేరాఫ్ బీజేపీ అని, కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏంటని పీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ప్రశ్నించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాది రాయి వేస్తే బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని ఫైర్?అయ్యారు. గాంధీభవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. 'తెలంగాణకు పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందం అమెరికాలో పర్యటిస్తుంది. గత సర్కార్ కాకి లెక్కలతో కోట్ల రూపాయలను దోచుకుంది. గతంలో సీఎంగా అన్న కేసీఆర్ ఎప్పుడైనా పెట్టుబడుల కోసం విదేశీ పర్యటన చేశారా? స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ఉపాధి. ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. బీజేపీ, మోదీ రాష్ట్రానికి చేసింది ఏమి లేదు. కేంద్రం పదేండ్లు ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. ధర్మంపేరుతో బీజేపీ నేతలు భూ కుంభకోణాలు చేస్తున్నారు. రక్షణ భూములను కొట్టేశారు. స్కిల్ యూనివర్సిటీ పేరుతో భూదందా చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపణలు చేస్తున్నారు. పాదయాత్ర పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే కదా ఆయన్ను బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ పోస్ట్ నుంచి తప్పించింది. మతంపేరుతో రాష్ట్రంలో ప్రజలు మధ్య చిచ్చుపెడుతున్నారు' అన్నారు.

బంగ్లాలో పార్లమెంట్ రద్దు

ఢాకా (జనంసాక్షి) : బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షాహబుద్దీన్ మంగళవారం పార్లమెంట్‌ను రద్దు చేశారు. దీనితో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధాని షేఖ్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆమె తన పదవికి రాజీనామా చేసి, దేశం నుంచి పారిపోయిన మరునాడు ఈ పరిణామం చోటు చేసుకున్నది. 'అధ్యక్షుడు ఒక ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు కింద జాతీయ సంగ్సద్ (పార్లమెంట్)ను రద్దు చేశారు' అని బంగభవన్ (అధ్యక్ష ప్రాసాదం) అధికార ప్రతినిధి ఒకరు పిటిఐతో చెప్పారు. 'మూడు సాయుధ దళాల అధిపతులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, పౌర సమాజ ప్రతినిధులు, వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమం (ఎడిఎస్ఎం) నేతలతో అధ్యక్షుని చర్చల అనంతరం పార్లమెంట్ రద్దుకు నిర్ణయం తీసుకోవడమైంది' అని అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు.

పూర్తి స్థాయి మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అధికారులు ప్రకటించారు. కాగా, పార్లమెంట్ రద్దుకు అధ్యక్షుని ఉత్తర్వుతో తిరిగి ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి)చీఫ్, మాజీ ప్రధాని ఖాలెదా జియాను గృహ నిర్బంధం నుంచి విడుదల చేసినట్లు కూడా ఆ ప్రతినిధి వెల్లడించారు. 79 ఏళ్ల మాజీ ప్రధాని ఖాలెదా మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత సమస్యలతో సహా వివిధ రుగ్మతలతో దీర్ఘ కాలంగా బాధ పడుతున్నారు. జూలై 1 నుంచి అరెస్టు అయిన వారిని విడుదల చేసే ప్రక్రియ మొదలైనట్లు, చాలా మందిని ఇప్పటికే విడుదల చేసినట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు. వరుసగా నాలుగవ విడత ప్రధానిగా హసీనాను నియమిస్తూ జనవరి 7 తరువాత ఏర్పాటైన 12వ పార్లమెంట్ రద్దుకు వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమ బృందం అంతకుముందు గడువు విధించింది. ఉద్యమ కీలక సమన్వయకర్తల్లో ఒకరైన నహీద్ ఇస్లామ్ మంగళవారం తెల్లవారు జామున సామాజిక మీడియాలో పోస్ట్ చేసిన ఒక వీడియోలో మధ్యంతర ప్రభుత్వ అధినేతగా నోబెల్ గ్రహీత మొహమ్మద్ యూనస్ పేరును ప్రతిపాదించారు.

84 ఏళ్ల యూనస్‌తో తాము ఇప్పటికే మాట్లాడామని, బంగ్లాదేశ్‌ను కాపాడేందుకు ఆ బాధ్యత స్వీకరణకు ఆయన అంగీకరించారని నహీద్ తెలిపారు. 'విద్యార్థులు ప్రతిపాదించిన ప్రభుత్వం కన్నా వేరే ప్రభుత్వాన్ని అంగీకరించేది లేదు. మేము చెప్పినట్లుగా ఏ సైనిక ప్రభుత్వాన్నీ లేదా సైన్యం మద్దతు ఉన్న ప్రభుత్వాన్నీ లేదా ఫాసిస్టుల ప్రభుత్వాన్నీ అంగీకరించేది లేదు' అని నహీద్ స్పష్టం చేశారు. నహీద్‌కు రెండు వైపులా మరి ఇద్దరు సమన్వయకర్తలు ఉన్నారు. యూనస్ ప్రస్తుతం దేశంలో లేరు. కానీ, హసీనా ప్రభుత్వం ఉద్వాసనను ఆయన స్వాగతించారు. ఈ పరిణామం దేశ 'రెండవ విమోచన'గా ఆయన పేర్కొన్నారు. గ్రామీణ్ బ్యాంక్ ద్వారా దారిద్ర్య వ్యతిరేక ఉద్యమం సాగించినందుకు ఆయన 2006లో నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్నారు. ముఖ్య సలహాదారుగా మధ్యంతర ప్రభుత్వానికి సారథ్యం వహించేందుకు ఆయన అంగీకరించారని ఒక ప్రతినిధిని ఉటంకిస్తూ 'డైలీ స్టార్' తెలియజేసింది. 'విద్యార్థులు ఎన్నో త్యాగాలు చేసినప్పుడు, దేశ ప్రజలు ఎన్నో త్యాగాలు చేసినప్పుడు నాకూ కొంత బాధ్యత ఉంటుంది. ఆ బాధ్యత స్వీకరించగలనని విద్యార్థులతో అప్పుడు చెప్పాను' అని యూనస్ తెలిపారు.

హెల్త్ కేర్ రంగంలో తెలంగాణ ముందడుగు

- హెచ్‌సీఏ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్
- 400,000 చదరపు అడుగుల విస్తీర్ణం లీజుకు

హైదరాబాద్, (జనంసాక్షి) : హెల్త్‌కేర్ లో ప్రపంచంలో పేరొందిన హెచ్‌సిఎ హెల్త్‌కేర్ హైదరాబాద్ లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని ప్రారంభించిన ఈ సంస్థ తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించనుంది. తెలంగాణలో ఏర్పాటు చేసే కొత్త క్యాంపస్ కు నాలుగు లక్షల చదరపు అడుగుల స్థలాన్ని లీజుకు తీసుకుంది. అమెరికా పర్యటనలో హెచ్‌సిఎ హెల్త్‌కేర్‌కు చెందిన ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో చర్చలు జరిపారు. హైదరాబాద్‌లో తమ హెల్త్ కేర్ సేవల విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ప్రభుత్వం తగిన మద్దతు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో హెచ్‌సిఎ హెల్త్‌కేర్ తన కార్యకలాపాలను విస్తరిస్తున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు. దీంతో కొత్త ఉద్యోగాలు లభించటంతో పాటు హెచ్‌సిఏ పెట్టుబడులు తెలంగాణను ఆరోగ్య సంరక్షణ రంగంలో మరింత ముందుకు తీసుకువెళుతుందన్నారు.

హైదరాబాద్ లో హెచ్‌సీఏ ఏర్పాటు చేసే గ్లోబల్ సెంటర్ అర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్? తో పాటు మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగంలో ప్రతిభకు పెద్దపీట వేయనుంది. హెచ్సీఏ హెల్త్‌కేర్ గ్లోబల్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలకమైన హబ్ గా ఉపయోగపడుతుంది.

ఈ చర్చల సందర్భంగా హెచ్‌సిఎ హెల్త్‌కేర్ గ్లోబల్ కెపాబిలిటీస్ నెట్‌వర్క్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణల అభివృద్ధికి తమ విజన్కు అనుగుణంగా ఉన్న హైదరాబాద్‌లో హెల్త్ కేర్ సేవలను విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ అందుబాటులో ఉన్న ప్రతిభావనరులు, మౌలిక సదుపాయాలు కొత్తగా ఏర్పాటు చేయబోయే గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ కు బలమైన పునాదులు వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సరికొత్త మైలురాయిగా నిలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. హెల్త్ కేర్ రంగంలో హైదరాబాద్ గణనీయమైన వృద్ధి సాధిస్తుందని, హెచ్?సీఏకు ప్రభుత్వం తరఫున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ గ్లోబల్ సెంటర్ త్వరలోనే పని ప్రారంభిస్తుందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. బ్రిటన్ తో పాటు ఇరవై దేశాల్లో పలు శస్త్రచికిత్స కేంద్రాలతో పాటు, అత్యవసర సంరక్షణ కేంద్రాలు మరియు ఫిజిషియన్ క్లినిక్‌లతో దాదాపు 188 ఆసుపత్రులు, 2,400 ఆంబులేటరీ సైట్‌లను ఈ సంస్థ నిర్వహిస్తోంది.

మెడిసిన్ సీట్ల విషయంలో లోకల్ సమస్య

- తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారాల
- ఎక్స్ వేదికగా కెటిఆర్

హైదరాబాద్, (జనంసాక్షి) : మెడిసిన్ సీట్ల విషయంలో తెలం గాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా అని కాంగ్రెస్ సర్కార్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరి స్తున్న తీరు అనుమానాస్పదంగా కనిపిస్తున్నదని విమర్శించారు. జీవో 33 ప్రకారం నిర

వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు

చెట్లెక్కువ పెంచాలి

- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి, ఆగస్టు 06(జనంసాక్షి) : వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ఎక్కువగా చెట్లు పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండలం చాల్వయి గ్రామం బుస్సాపూర్ రోడ్డులోని 5వ బెటాలియన్ క్యాంపులో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ప్రత్యేకాధికారి, ఎస్ క్రిష్ణ ఆదిత్య లేబర్ డైరెక్టర్, ఉపాధి, శిక్షణ, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఓఎస్డి మహేష్ బాబాసాహెబ్ గీతే, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, సీఎంటి టి అలెక్‌లతో కలసి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం వ్యాస రచన, ఉపన్యాసంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సరిఫికేట్స్, బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చెట్లను పెంచకపోవడం, ఉన్న చెట్లను నరికి వేయడం వంటి కారణాలవల్ల వాతావరణ సమతుల్యాన్ని కాపాడడంలో విఫలమవుతున్నామని, అందువల్ల పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉందని, ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని, మొక్కల పెంపకంలో భాగంగా పండ్ల మొక్కలతో పాటు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని 5 రోజులు మాత్రమే కాకుండా నిరంతర ప్రక్రియగా అలవాటు చేసుకోవాలనీ అన్నారు.

ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ

అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉన్న జిల్లా అని, జిల్లాలో 100 కిలోమీటర్ల మేర గోదావరి నది పరవాళ్ళు, ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించే పర్యాటక ప్రాంతాలకు ములుగు జిల్లా కేంద్ర బిందువుగా ఉందని మంత్రి కొనియాడారు. మానవుడు నివసించే పరిసర ప్రాంతాలు పచ్చదనంగా, స్వచ్ఛదనంగా ఉంటేనే జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని, మరింత బాధ్యతగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని మంత్రి తెలిపారు. చెట్లను ఎక్కువగా పెంచడం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిపై పడే అవకాశం ఉండదు. కాబట్టి భూగర్భ జలాలు పెరిగే అవకాశం కూడా ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో కుంటలు, చెరువుల పరిసర ప్రాంతాలలో చెట్ల పంపకం చేపట్టాలని సూచించారు. సైంటిఫికంగా ఒక ప్రణాళిక బద్ధంగా చెట్ల పెంపకం జరిగేలా చూడాలని జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్‌ను కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో మొక్కలను నాటడం జరుగుతుందని నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా తప్పనిసరిగా చూసుకోవాలని సూచించారు. మొక్కలను కాపాడే బాధ్యత కేవలం అధికారులదే కాదని ప్రతి ఒక్కరి తప్పనిసరి విధులలో మొక్కలను కాపాడడం ఒక భాగం అని పేర్కొన్నారు. మొక్కలు ఎక్కువగా ఉన్నచోట సమృద్ధి అయిన వర్షపాతం నమోదవుతుందని,వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని నగర ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉండటానికి ప్రధాన కారణం పచ్చదనమే అని , దానితో పాటుగా నివసించే ప్రదేశాలు పరిశుభ్రంగా చూసుకుంటే ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురికారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోకపోతే అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి శ్రీకారాం చుట్టిందని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెట్లను బాధ్యతయుతంగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీందర్, మండల ప్రత్యేక అధికారి విజయ చంద్ర, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ ఆశయ సాధనకు

అందరూ కృషి చేయాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ దోపిడీ చీకట్లు కమ్మినవేళ తెలంగాణలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింపజేసిన జ్వాల అని, తొలి విడుత పోరాటానికి.. మలి విడుత సమరానికి మధ్య వారధిగా నిలిచి.. తెలంగాణ సాధన ఉద్యమానికి ఐదు దశాబ్దాలు మార్గదర్శనం చేసిన దివిటీ అని తెలిపారు. దగా పడిన తెలంగాణకు న్యాయంకోసం జీవితాంతం కొట్లాడిన యోధుడు అని ఆయన అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై అక్షర శస్త్రాలు సృష్టించిన విరామమెరుగని మేధో పరిశ్రమ ఆచార్య జయశంకర్ సార్ అని తెలంగాణ మురిసిపోయే పేరు.. మరువలేని పేరు అని ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను బతికించి ఉచ్ఛ దశకు చేర్చి అని లక్ష్యాల దరికి తీసుకుపోయిన తెలంగాణ సేనాని జయశంకర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సల్వా చారి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

- ఆయన జీవితం యువతకు ఆదర్శం
- ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ బ్యూరో, ఆగస్టు6 (జనం సాక్షి) : తెలంగాణ సాదనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాధనకై తొలి, మలి దశ ఉద్యమంలో ఆయన పాత్ర చాలా కీలకమని, ఆయన జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన కన్న కలల దిశగా జిల్లా అభివృద్ధికి అధికారులందరు అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డిఓ కొమురయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేం

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి) : ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని.. అలాగే ఆయన చూపిన మార్గంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి అందరం సమష్టిగా కృషి చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథి గా మాట్లాడారు. తొలి దశ ఉద్యమం నుంచి మలి దశ పోరాటం వరకు ఆయన చేసిన భావజాల వ్యాప్తి, చూపించిన స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజర్ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్, డైరెక్టర్(పి అండ్ పి) జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం(పి అండ్ పి) సాయిబాబు, జీఎం ఎన్.వి.రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

పాల విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

వరంగల్ ఈస్ట్, ఆగస్టు 06 (జనం సాక్షి) : కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్, వరంగల్ లో పాల విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ ఎన్ రాజన్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. పాల ఉత్పత్తి అన్ని కాలాలలో ఒకే రకంగా ఉండదు ఎండాకాలంలో తక్కువగా ఉంటుంది అదేవిధంగా శీతాకాలము మరియు వర్షాకాలంలో అధిక పాల ఉత్పత్తి ఉంటుంది. ఈ అధిక పాల ఉత్పత్తి ఉన్నప్పుడు ఉత్పత్తిదారులకు సరైన గిట్టుబాటు ధర లభించదు ఆ సమయంలో పాల నుంచి విలువ ఆధారిత పాల ఉత్పత్తులు తయారు చేసుకోవాలి దాంట్లో ముఖ్యంగా కోవా, కలాకండ్, పన్నీరు మరియు రసగుల్లా లాంటివి రైతు స్థాయిలోనే తయారు చేసుకోవచ్చు. కాబట్టి ఈ పాల ఉత్పత్తిని ఆధారంగా చేసుకొని ఉత్పత్తులను తయారు చేసుకుంటే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని సూచించారు. డాక్టర్ అరుణ్ జ్యోతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, పాలు, పాల విలువ ఆధారిత ఉత్పత్తులు పాలలో ఉన్న పోషకాల గురించి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ గణేష్ పాల్గొన్నారు.

మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలి

- ప్రభుత్వ సలహాదారులకు వినతిపత్రం ఇచ్చిన మాదిగ సంఘాల ప్రతినిధులు

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : హైదారాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ వేమ్. నరేందర్ రెడ్డిని తన కార్యాలయంలో మాదిగ సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి యస్.సి.వర్గీకరణలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చి కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో ఆగం చంద్రశేఖర్, డా.పిడమర్తి రవి, దేవని సతీష్ మాదిగ, గజ్జల కాంతం, ఊట్ల వరప్రసాద్, మోదుగు జోగారావు తదితరులు పాల్గొన్నారు

నక్షత్ర దీక్ష మాల స్వీకరించిన మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి) : భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో రవాణా బీసీ,సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం స్వామివారి నక్షత్ర దీక్ష మాల స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రావణ మాసంలో ప్రతి సంవత్సరం భద్రకాళి సామెత కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో 27 రోజుల పాటు నక్షత్ర మాల అలంకరణ జరుగుతోందని, తాను గతంలో ఈ దేవాలయానికి వచ్చినప్పుడు దేవుడి ఆశీర్వాదంతో మీ అందరి ఆశీర్వాదంతో శాసన సభ్యుడిగా గెలిస్తే మాల దీక్ష తీసుకుంటానని మొక్కుకున్నామని, మంగళవారం దీక్ష తీసుకొని 27 రోజులు దేవాలయ నియమ నిబంధనలకు అనుగుణంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. చారిత్రాత్మక మహిమ కలిగిన భద్రకాళి సహిత వీరభద్రస్వామి నిన్ననే శ్రీశైలం వెళ్ళడం జరిగింది.శ్రీశైలం రెండవ ద్వాదశ లింగాల్లో భాగంగా దేవుడి పక్కకు రాగానే భద్రకాళి సమేత వీరభద్ర స్వామి విగ్రహం ఉంటుంది. బయటకు రాగానే వేములవాడ రాజ రాజేశ్వర స్వామి విగ్రహాలు ఉంటాయి. పూజలు జరుగుతాయి. ప్రాచుర్యం కలిగి ఇంత మహిమ కలిగిన ఈ దేవాలయంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వస్తారు.దేవుడి మహిమ మీద విశ్వాసం ఉంది. ఈ విశ్వసం భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అందరూ కూడా ఈ దీక్ష నా ఒక్కడి మంచి కొరకే కాకుండా సర్వేజనా సుఖినోభవంతు రైతులు వ్యవసాయం, ఈ మధ్య అనేక అనారోగ్య సమస్యలు వస్తుండడంతో అందరూ అరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరూ పాడి పంటలతో సస్యశ్యామలం గా బాగుండాలని ఈ దీక్ష తీసుకున్నానని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా ధైర్యాన్ని మనం బలాన్ని ఇవ్వాలని వీరభద్ర స్వామి కోర మీసాల స్వామిని వేడుకుంటున్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా తెలంగాణ కొట్లాడే ధైర్యం ఇవ్వాలని అనేక సందర్భాల్లో మొక్కుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టి పెల్లి ఐలయ్య, వీరభద్రస్వామి ఆలయ నిర్వహకులు పి కిషన్ రావు,ముల్కనూర్ ఎస్సై నద్రు సాయిబాబు వేలేరు ఎస్సై సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు అదరి రవి,ఊస కోయిల ప్రకాష్, మంగ రామచంద్రం కేతిరి లక్ష్మిరెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి,ఆలయ అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు,సందీప్, గుడి కందుల రాజు,వల్లపు శ్రీనివాస్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా పాఠశాల

నల్లబెల్లి ఆగస్టు 06(జనం సాక్షి): మండలంలోని నారక్క పేట ప్రాథమిక పాఠశాల మందుబాబులకు అండగా మారింది. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తరగతి గది ముందు మద్యం సేవించి బీరు సీసాలను అక్కడే వదిలిపెట్టి పోయారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు కాళీ మందు సీసాలు తరగతి గది ముందు కనబడ్డాయి. విషయాన్ని వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేశారు. గ్రామపంచాయతీ సిబ్బందితో వాటిని తీపించారు. నిత్యం ఇలా జరుగుతూ ఉండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

మీడియా రంగంలో వేగంగా మార్పులు

- ఫ్రీ లాంన్స్ జర్నలిస్ట్ డాక్టర్ వెంకటనారాయణ

వరంగల్ బ్యూరో, ఆగస్టు 06 (జనం సాక్షి) : ఇండియాటుడే పూర్వ ప్రతినిధి, మల్టీ మీడియా ఇండిపెండెంట్ సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, డాక్టర్ ఎస్.వెంకట నారాయణ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులతో చిట్–చాట్ చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి జర్నలిజంలో కూడా మార్పులు సంభవిస్తున్నాయని, ఇపుడు డిజిటల్ మీడియాదే హవా అని అన్నారు. పలువురు జర్నలిస్టులు అడిగిన సందేహాలకు ఆయన తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. పలు అంతర్జాతీయ అంశాలపై మాట్లాడారు. ఏ దేశమైనా సరే భారతదేశంతో మంచి సంబంధాలు పెట్టుకోకపోతే మనుగడ కష్టం అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తాజాగా బంగ్లా పరిణామాలపై ఆయన మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో ఏ పార్టీ వారు వచ్చినా భారత్‌తో స్నేహపూర్వకంగా ఉండాల్సిందేనని అన్నారు. బంగ్లాదేశీయులు లండన్‌లో రెస్టారెంట్లు పెట్టుకున్నారని.. అయితే పాకిస్తానీయులైనా, బంగ్లాదేశీయులైనా ఇండియన్ రెస్టారెంట్‌పేరుతో నడిపిస్తారని పేర్కొన్నారు. బంగ్లా అల్లర్లతో ప్రధాని షేక్ హసీనా నేరుగా ఇండియాకు వచ్చారని.. కానీ, ఇక్కడ ప్రధానిని కానీ, ఎవరినీ కలువలేదని పేర్కొన్నారు. నేషనల్‌సెక్యూరిటీ అడ్వయిజర్ మాత్రమే వెళ్లి ఆమెతో మాట్లాడారని చెప్పారు. ఆమె కుమారుడు అమెరికాలో ఉన్నాడని.. షేక్ హసీనా తన కొడుకు దగ్గరికి వెళుతుందా..ఇంగ్లండ్ వెళుతుందా.. లేక ఇక్కడే ఉంటుందా తెలియదని పేర్కొన్నారు. షేక్ హసీనా మంచి మనిషి అని.. అయితే 15 ఏళ్లపాటు రాజ్యం పాలించిన క్రమంలో కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత రావడం సహజమని అన్నారు. బంగ్లాతో మనకు ఏమవుతుందోనని భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. "చంద్రబాబు జీవిత చరిత్ర రాస్తున్నా" ఈ నెల 22 నుంచి రెండు వారాల పాటు ఏపీలోని అమరావతికి వెళుతున్నానని.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవిత చరిత్ర రాయబోతున్నానని వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన వృత్తిపరంగా దేశ ప్రధానులతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ ఎస్.వెంకటనారాయణ ను ప్రెస్ క్లబ్ కార్యవర్గం శాలువాతో సత్కరించి, మెమోంటో అందించి గౌరవించింది. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, ఉపాధ్యక్షుడు గోకారపు శ్యాం, జాయింట్ సెక్రెటరీ విష్ణువర్ధన్, పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, పిన్నా శివకుమార్, పీవీ.మదన్ మోహన్, నేతలు వల్లాల వెంకటరమణ, చిలుముల్ల సుధాకర్, వేముల సదానందం, మెండు రవీందర్, అంతడపుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ దారి వెంట ప్రయాణం నరకయాతనే..

మంగపేట ఆగస్టు 06(జనంసాక్షి) : మండలంలోని చెరుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బెస్తగూడెంకు వెళ్లే ప్రధాన దారిలో ప్రయాణం చేయడమంటే నరకయాతనేనని అటుగా ప్రయాణించే గ్రామస్తులు అంటున్నారు.ఈ ప్రధాన దారిలో ఎన్నో సంవత్సరాలుగా ఇదే దుస్థితి అని ఎప్పుడు వర్షాలు పడిన రోడ్లు పూర్తిగా బురదమయంగా మారుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఈ దారి వెంట నిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తుంటారు. కానీ ఈ రోడ్డుకు మోక్షం ఎన్నడు వస్తుందోనని ఎదురుచూపులే తప్ప పరిష్కారం చూపడం లేదు అని అంటున్నారు.ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శికి పలుమార్లు గ్రామ సభలో చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మాపై దృష్టి సారించి బురద రోడ్డును పూర్తిచేయాలని వేడుకుంటున్నారు.

మహా విహారయాత్రది

తెల్లారిగట్లల్ల ఐదు గొట్టంగనే లేశి
రాత్రిపూట గట్టిపెట్టుకున్న సామాను
మూటలను
తలొక్కటి పట్కొని
బయల్దేరేటోళ్ళం

టార్చి లైటున్న బాపు సైకిలు
పెద్ద పెద్ద మూటలను
దాని ఈపు మీదికెక్కిచ్చుకొని
మాతోని పాటిగె నడుస్తు
మాకు తొవ్వ జూపిచ్చుకుంట
మస్తు సాయం జేశేటిది
రాళ్ళూరప్పల నుంచి
పురుగూపుట్ర నుంచి
తప్పిచ్చుకుంట టకటక అడుగులేశేది
మేం
జెల్లి శేరుకోవాలెగద మరి
తీర్తాల చోటు కాడికి
దూరమనుకున్న చోటు దగ్గరైతాన కొద్దీ
మనసుపిట్ట గిరికీలు గొట్టేది
నడిశే దారిలనే
ఊటశెలిమె నుంచి పారుకచ్చిన నీళ్ళు
మా పాదాలను కడిగేటియి
ఆ సల్లని తాకిడికి
కాలిఏళ్ళు నాట్యమాడేటియి
ఓ మంచి జాగ జూస్కున్నంక
ఆడ సామాను దిగేది
ఎండను మా మీద పడనియ్యకుంట
శెద్దరే టెంటు లెక్కయ్యేది

పచ్చని గడ్డిపర్కల మీద
జారకుండ నిల్సున్న మంచుబొట్లను
గప్పుడే పొడుసుకచ్చిన సూరీడు
మెల్లమెల్లగ తాగి మాయంజేశెటోడు

అప్పటిదాక బండ లెక్కనే ఉన్న బండ
మా ఊరోళ్ళ శెయ్యి పడ్డెంటనే
పసుపుబండార్లు తొడుక్కొని
అందరు మొక్కే దేవతయ్యేది

జనంసాక్షి

పొత్తుల కొన్న యాటపిల్ల
తెగి, పొతమయ్యి
పొయ్యి మీద కుతకుత ఉడికెదాక
మేమైతె బిందాస్ గ ఆటకు ఎగవడేది

పెద్ద పెద్ద పైసలబిళ్ళలు
రైలు పట్టాల మీదికెక్కేటియి
రేగు శెట్ల శిఖల మీద ఆలిన బంగారు
పురుగులు
అగ్గిపెట్టెల పంజరాలల్ల ఇరుక్కపోయేటియి
మెత్తటి ఆరుద్ర పురుగులు
అరశేతుల్లల్ల ముద్దుగ పాకేటియి
తియ్యటి పరికి పండ్లు జేబుల్లల్ల జేరి
ఒక్కోటీ నోట్లె నాని కరిగిపోయేటియి
కోపుల్లల్లున్న నీలం రంగు నీళ్ళు
మా దూకుడుకు ఓ ఊపు ఊగేటియి
ఒక్కరోజుల ఎన్ని జరిగిపోయేటియో

కలిశికట్టుగ బంతిల కూసొని
మోదుగాకు ఇస్తార్లేసుకొని
ఒకళ్ళనొకలం అర్సుకుంట తినెటోళ్ళం

మెతుకు ఒదిలితె ఒట్టు
మనసు నిండిపొయ్యేది

మేమచ్చిన యాళ్ళకే అచ్చిన సూరీడు
మేం తిరిగిపొయ్యే యాళ్ళకే తిరిగిపొయ్యెటోడు
నడిమిట్ల మబ్బుజేస్తే ఆగమాగమయ్యెటోళ్ళం
వాన పడద్దని ప్రకృతికి మొక్కుకునేటోళ్ళం

శిన్నప్పుడు
అన్ని పండుగలల్ల
గా శెట్ల తీర్తాలంటేనే మస్తిష్టం
ఏ విహారయాత్రకు పొయ్యే స్తోమత లేని మాకు
గా శెట్ల తీర్తమేగదా
మహా విహారయాత్ర!!

కార్తీక రాజు
హనుమకొండ
8977336447

18 శాతం 'జీఎస్టీ'తో భీమా భయం!

జీవిత భీమా మీద 18 శాతం జిఎస్టీ కారణంగా భీమా ప్రీమియం అంటేనే భయపడుతున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఈ విషయం లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాసారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడ ఆరోగ్య, జీవిత భీమా మీద 18 శాతం జిఎస్టీని ఎత్తివేయాలని కోరారు. 145 కోట్ల జనాభా ఉన్న భారతదేశం లో 74 శాతం మందికి అసలు ఎలాంటి భీమా లేని పరిస్థితి ఉన్నది. మరో వైపు ఒక ట్రిలియన్ రూపాయల భీమా బజార్ లో ప్రైవేట్ భీమా కంపెనీలు కూడ భీమా పై జిఎస్టీ కారణంగా ఇబ్బందులు ఎదురువుతున్నట్లు చెబుతున్నాయి. ఆరోగ్య సేవా, ఆయుష్మాన్ మీద జిఎస్టీ లేదు అంటున్నారు. ఏడాదికి ఐదు లక్షల స్కీమ్ ఇది, కుటుంబం మొత్తానికి ఎలా ఉపయోగం ఉంటుంది.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

వైద్యం భారం పాకెట్ ఖర్చు మీద 48 శాతం పడుతున్న పరిస్థితి వల్ల వారంతా పేదరికం లోకి నెట్టబడుతున్నారు. ఇది అవుట్ అఫ్ పాకెట్ ఖర్చు అవుతున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరం లో ఎల్ఐసి వార్షికోత్సవ రిపోర్ట్ ప్రకారం 8,263 కోట్ల జిఎస్టీ ప్రభుత్వం వసూలు చేసింది. నిజానికి భీమా అనేది ఒక సామాజిక రక్షణకు సంబంధించింది. ఒక ప్రీమియం మీద 44,000 రూపాయల జిఎస్టీ పడుతున్నది. పదివేల ప్రీమియం ఉంటే వెయ్యి రూపాయల జిఎస్టీ పడుతున్నది. 30 ఏండ్ల పాలసీ 25 లక్షలు ఉంటే, దానికి 44,000 వేలు జిఎస్టీ చెల్లింపు ఉంటది. ఇప్పుడు భీమా సామాజిక రక్షణ లా కనిపించడం లేదు. సీనియర్ సిటిజన్ మొదలు, మధ్యతరగతి కి చెందిన అందరు పది ఏండ్ల నుంచి టాక్స్ దెబ్బకు గురి అవుతున్నారు. 1200 కోట్లు ఇలా సర్కార్ బ్యాంకులకు లాభం చేకూరుతున్నది. సర్కార్ బ్యాంక్ ల కోత 5,000 కోట్ల దాకా ఉంటున్నది.

జనంసాక్షి

జిఎస్టీ పరిషద్ కు పట్టడం లేదు!

జిఎస్టీ పరిషత్ ముందు భీమా పై జిఎస్టీ తొలగింపు కు సంబంధించి విషయం వెళ్ళాలి. 27 సిట్టింగ్ లు జరిగినా ఒక్క సారి కూడ భీమా పై జిఎస్టీ రద్దు మీద సిఫార్సు రాలేదు. కేంద్రం విషయాన్ని పరిషద్ మీద వదిలేసి చోద్యం చూస్తున్నది. భీమా మీద జిఎస్టీ భారం వల్ల ఎల్ఐసి కి భీమా దారులు తగ్గుతున్నారు. ప్రైవేట్ లోనూ ఇదే పరిస్థితి ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వం విషయం మీద ఆలోచించాలి. ఆరోగ్య భీమా తో పాటు, జీవిత భీమా పైన జిఎస్టీని మినహాయించాలి. ఉచిత వైద్యం, విద్య ఎలాగూ సాధ్యం కావడం లేదు. ఆ దిశన ప్రభుత్వం కు ఆలోచించే చిత్త శుద్ధి, నిజాయితీ లేదు. కనీసం భీమా పైన అయినా జిఎస్టీని మినహాయిస్తే కొంత కుటుంబాలలో ఖర్చు తగ్గుతుంది. ఆర్థిక భారం తగ్గి, కొంత అయినా వెసలు బాటుకు అవకాశం ఉంటుంది. ఎల్ఐసి కి పాలసీలు పెరుగుతాయి.

వైద్యం పిరం అయిపోయింది!

భారతదేశం లో వైద్యం రోజు రోజుకు పిరం అయిపోతుంది. ప్రైవేట్ వైద్యం విచ్చలవిడిగా అర్రులు చాచుతున్నది. ఒక్కో సారి ఇదో మాఫియా లా విస్తరిస్తున్నది. రియల్ ఎస్టేట్ లోనూ వీరే ఇప్పుడు నెంబర్ వన్ స్థానం లో ఉన్నారు. మొత్తం ప్రభుత్వ వైద్యులే 95 శాతం క్లినిక్ లు, నర్సింగ్ హోమ్ లు పెట్టుకుని ఉన్నారు. ఇదే మరీ రెండు చేతులా సంపాదన అంటే! ఈ నేపథ్యంలో ఆరోగ్య భీమా జిఎస్టీ కారణంగా తగ్గుముఖం పడితే ఇంకా సామాన్యుడు చితికి పోతాడు! సామాజిక సంరక్షణ లేక ఆగమైపోతాడు! పీఎం నరేంద్ర మోదీజీ విషయం మీద ఒక్కసారి దృష్టి పెట్టి ఆలోచించండి! సామాన్యుడి కి ఆరోగ్య, జీవిత భీమా మీద వేసిన 18 శాతం జిఎస్టీని రద్దు చేసి కొంత లో కొంత అయినా మేలు చేయండి!

చేయూత లేని 'చేనేత'

స్వాలంబనకు సంకేతం
ఆత్మగౌరవానికి నిదర్శనం
హస్తకళా పటిమకు చిహ్నం
స్వదేశి "చేనేత"కళారంగం
అద్భుతమైన ఆకృతులకు
కళాత్మక రూపము అద్దింది
స్వతంత్ర
మహోద్యమానికి
ఊపిరిపోసి
ఊతమిచ్చింది
అగ్గిపెట్టెలో పట్టే
చీరేను నేసి
అంతర్జాతీయ కీర్తి
పొందేలా
చేసిన నైపుణ్యం నేతన్నలదే
దేహాన్ని దాచే వస్త్రరూపం
మనసులు దోచే కళాత్మకం
సంస్కృతి చాటే ప్రావీణ్యం

మన నేతకారుల
స్వంతం
అంతటి
మేటిచరిత్ర
కల్గిన
స్వదేశి చేనేత
కళా రంగం
ఇపుడు

జనంసాక్షి

వెలవెలబోతుంది
పాలకుల చేయుత దక్కక
చేనేత కార్మికుని బతుకు
దరిద్ర్యంలో చిక్కుకుంది
ఉపాధి దారులు కానరాక
మరణాన్ని ఆశ్రయిస్తుంది
ఇకనైన ఏలికలు మేల్కొని
మొక్కుబడి చేష్టలు మాని
నేత కార్మికుల సంక్షేమానికి
చిత్తశుద్ధిగా పాటుపడితేనే
నేతన్నల కుటుంబాలలో
కొత్త వెలుగులు చిందేను
చేనేత కళారంగం వర్ధిల్లెను

(ఆగష్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా..)

కోడిగూటి తిరుపతి
9573929493

చేనేత భవిత

చేనేత మనం అనాది చరిత
వస్త్రం పరిశ్రమలకు అందించాలి చేయూత
నేత కార్మికులకు అందించాలి చేయూత
యంత్రాలకు ముందు మరమగ్గాల గుడ్డలు
శరీరానికి ఊతం
విదేశీ వస్త్రాలను బహిష్కరించెను గాంధీ
తాత
స్వాతంత్ర్య ఉద్యమం లోని భాగమే ఈ ఘనత
కళాకారులపై రాజకీయాలు వద్దు
వారి నైపుణ్యానికి తలవొగ్గడమే ముద్దు
అన్నం లేకుండా ఉండగలమేమో.....
వస్త్రం కట్టుకోకుండా మనలేమని మరవద్దు
సదా ఆ కుటుంబాలకు బాసటగా నిలవడమే కద్దు

జనంసాక్షి

ప్రాచీన, పురాణ చరిత్రనైతేనేమి
రారాజుల నేటి నాయకుల వరకు
అలంకరణ గా, కలంకారీలదే ప్రాముఖ్యత
తడబడకుండా మార్చాలి పద్మశాలీల తలరాత
ఆ బక్క పలచని జీవితాలకు మనమే భవిత
అందరం ఖద్దరునే వాడాలి
అద్దకాలకు తోడునీడ కావాలి.....

(చేనేత దినం సందర్భంగా)

నమిల కొండ నాగేశ్వర్ రావు
మేడ్చల్
8688553470

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలను నిలువరించాలి

అంతర్జాతీయ సమాజం ఆక్షేపిస్తున్నా కూడా ఫాసిస్ట్ ఇజ్రాయిల్ పాలస్తీనాపై సాగిస్తున్న యుద్ధోన్మాదం నేడు పతాక స్థాయికి చేరుకొని నరమేధానికి సజీవ సాక్షిభూతంగా నిలవడం విచారకరం. పాలస్తీనా లోని గాజాపై మొదలైన ఈ యుద్ధం నేడు ఏకంగా పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే దిశగా విస్తరించడం గమనార్హం. గాజాలో గత పది నెలలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధానికి 40 వేల మందికి పైగా చనిపోయి లక్ష మంది దాకా గాయాలపాలయ్యారు. మరెందరో నిరాశ్రయులు కావడం కడు విచారకరం.

ఇటీవల హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే ఇరాన్ రాజధాని టెహరాన్ లో హత్య గావించబడ్డారు. హనియే హత్యకు ముందు ఇజ్రాయిల్ దేశం లెబనాన్, ఖతార్ సిరియా, యెమెన్ తదితర దేశాలపై దాడులకు పాల్పడింది. దక్షిణ లెబనాన్‌పై జరిపిన డ్రోన్ల దాడిలో హిజ్బుల్లా నాయకుడుని సైతం ఇజ్రాయిల్ హతమార్చింది. అలాగే సిరియా, ఇరాక్‌లపైనా ఇజ్రాయిల్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఈ రకంగా ఇజ్రాయిల్ ఒకపక్క గాజాపై మారణకాండని కొనసాగిస్తూనే మరోపక్క హమాస్ మరియు దాని మిత్ర పక్షాలకు చెందిన వివిధ సంస్థల నాయకులను సైతం హతమారుస్తుండడం మూలంగా నేడు పశ్చిమాసియా అట్టుడికిపోతుండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు.

జనంసాక్షి

ఇస్మాయిల్ హనియే హత్య తరువాత హమాస్ - ఇజ్రాయిల్ సంక్షోభం ఇరాన్ - ఇజ్రాయిల్ మధ్య తీవ్రమైన ఉద్రిక్తతలకు దారితీయడమే కాకుండా మొత్తం పశ్చిమసియా వ్యాప్తంగా మంటలు రేకెత్తుతున్నాయి. తమ గడ్డపై హనియేను హత్య గావించినందుకు ఇజ్రాయిల్‌కు తగిన గుణపాఠం చెబుతామని ఇరాన్ ఇప్పటికే ప్రకటించడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. అందుకు అనుగుణంగానే 'ఇస్మాయిల్ హనియే హత్యకు తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటాం' అని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హెచ్చరించినట్లుగా భావించవచ్చు. ఈ ఉద్రిక్తతల తరుణంలో నేడు పశ్చిమాసియాలో క్రమంగా యుద్ధజ్వాలలు రగులుకోవడం ఖాయం అని చాలా విస్పష్టంగా అవగతం అవుతుంది.

నేడు యుద్ధ సవాళ్లు మరియు ప్రతి సవాళ్ళతో పశ్చిమాసియా మారుమోగిపోతుండడాన్ని అంతర్జాతీయ సమాజం నిశితంగా గమనిస్తూనే ఉంది. ఇరాన్ హెచ్చరికల తరుణంలో 'ఇజ్రాయిల్ కి రక్షణ కల్పిస్తాం' అని అమెరికాలోని శ్వేతసౌధం వెల్లడించడం గమనార్హం. యుద్ధోన్మాద కాంక్షతో రగిలిపోతూ నరమేధాన్ని సృష్టిస్తున్న ఇజ్రాయిల్‌కు రక్షణగా అమెరికా జెట్ విమానాలు, క్షిపణులు తదితర యుద్ధ సామగ్రిని మధ్య ధరా సముద్రం వైపుగా తరలిస్తుండడాన్ని గమనిస్తే త్వరలోనే పశ్చిమాసియా రక్తపుటేరులలో మునిగిపోనుండే విషమ పరిస్థితులను ఎంతమాత్రం కాదనలేము. అందువల్ల జరగబోయే ఈ యుద్ధోన్మాద వినాశకాన్ని నిలువరించే దిశగా అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం నేడు తప్పకుండా ఉంది. ఆ దిశగా అంతర్జాతీయ సమాజం చొరవ తీసుకొని యుద్ధ నివారణకు ఆంతిమంగా శాంతి స్థాపనకు దోహదపడాల్సిన తరుణం ఆసన్నమైనది.

జేజేసీపీ
బాబూరావు
రీసెర్చ్ స్కాలర్,
9493319690

వయనాడ్.. విలయం

ప్రకృతి రౌద్ర ప్రతాపానికి
వన్నెల వయనాడ్ ఇపుడు
వళ్ళకాడుని తలపిస్తుంది
భీకర వర్ష బీభత్సానికి
దేదివ్యమైన కేరళ ఊటి
దుఃఖ సంద్రంగా మారింది
నిమిషాల వ్యవధిలోనే
కొండచరియలు విరిగిపడి
ఊళ్ళను చిదిమేసినాయ్
వందల నిండు ప్రాణాల్ని
కసాయిగా కబలించినాయ్
ఇల్లు వాకిలి చెట్టూపుట్ట
ఏ ఒక్కటిని వదలకుండా
బురదలోనే కలిపేసినాయ్
క్షతగాత్రుల అర్థనాధాలు
బాధితుల వలపోతలతో
తీరాలు దద్దరిల్లుతున్నయ్
వ్యధాబరిత దృష్యాలు
గుండెల్ని పిండేస్తున్నాయ్
ఈ ఉత్పాతానికి హేతువు
మానవుల వికృత చేష్టలు
పాలకుల తెంపరితనాలు

ఇకనైనా సోయికివచ్చి
ప్రకృతిని పరిహాసించే
పర్యావరణను హరించే
స్వార్థపరుల ఆగడాలకు
అడ్డుకట్టలు వేస్తేనే క్షేమం
లేకుంటే జల ప్రళయాలు
ప్రకృతి విలయాలు తప్పవు
మానవాళి విలాపాలు తగ్గవు

జనంసాక్షి

కోడిగూటి తిరుపతి
9573929493

సమయం

సమయం అందరికీ సమమే
వాడుకున్న తీరున
కలసివచ్చు వారి వారికి!
సమయం లేదు అనేది
సాధించలేక సాకు మాత్రమే
సమయం లేక కాదు సాధన సరిపోక!
త్రికరణశుద్ధిగా చేస్తే
త్రికాలాలు నీవే!!

జనంసాక్షి

జగ్గయ్య.జి
9849525802

'బంగ్లా'లో ఏం జరుగుతోంది!

చిలికి చిలికి గాలి వానగా మారినట్లు. గోరుతో పోయే స్థితులను గొడ్డలి దాకా తెచ్చుకున్నట్లుగా ఉంది నేటి బంగ్లాదేశ్ పరిస్థితి. చిన్న నిరసనలతో మొదలై దేశ ప్రధాని రాజీనామా చేసే వరకు హింసాత్మక పరిస్థితులు దిగజారాయి. ప్రధానమంత్రి షేక్ హసీనా ప్రాణాలు నిలుపుకోవడానికి దేశాన్ని వదిలి పారి పోయినట్లు తాజా సమాచారం. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా (17.5 కోట్లు) కలిగిన 10 దేశాల జాబితాలో 8వ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ నేడు ప్రజా నిరసనల హింసాత్మక మంటల్లో వందలాది ప్రాణాలు వదులుతున్నారు. వేల మంది గాయపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఒక్క ఆదివారం 04 ఆగష్టు రోజు మాత్రమే నిరసనకారులు 100లకు పైగా ప్రాణాలు కోల్పోవడం, నిరసనల మంటలు తీవ్ర రూపం దాల్చడం, దేశ మిలటరీ నిరవధిక కర్ఫ్యూ విధించడం వరకు పరిస్థితి దిగజారడం చూసితున్నాం. ప్రభుత్వ కార్యాలయాలు, "అవామీ లీగ్ పార్టీ" కార్యాలయాలు, మంత్రుల నివాసాలు, అధికార పార్టీ బడా నాయకుల ఆస్తులను ధ్వంసం చేయడం, అగ్నికి ఆహుతి ఇవ్వడంతో బంగ్లాదేశ్ అంతటా అల్లర్ల మంటలు చెలరేగుతున్నాయి. ప్రధాని అధికార భవనంలోకి కూడా నిరసనకారులు చొరబడతారనే సమాచారంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దేశ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి దేశం వదిలి సోమవారం 5 ఆగష్టున పారి పోయారనే తాజా వార్త చక్కర్లు కొడుతున్నది. రెండు పర్యాయాలుగా దాదాపు రెండు దశాబ్దాల పాటు 'అవామా లీగ్ పార్టీ' నేతగా ప్రధానిగా కొనసాగిన 76 ఏండ్ల షేక్ హసీనా నేడు దేశం వదిలి పారి పోయే దుస్థితి చేరడం విచారకరం.

జనంసాక్షి

హింసాత్మక నిరసన ప్రదర్శనలకు కారణాలు: 1971లో స్వాతంత్ర్యం పొందిన బంగ్లాదేశ్ నాటి దేశ తొలి ప్రధాని "షేక్ ముజబుర్ రహమాన్" చొరవతో ఫ్రీడమ్ ఫైటర్స్‌కు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటా అమలు పరిచయం ప్రారంభించారు. ఇటీవల ప్రధానమంత్రి షేక్ హసీనా ప్రభుత్వం తీసుకున్న 'స్వాతంత్ర్య సమరయోధుల పిల్లలకు ఉద్యోగాల్లో కోటా'ను ఇప్పుడు కూడా కొనసాగించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకించిన విద్యార్థి ఉద్యమం నేటి హింసాత్మక దుస్థితికి కారణంగా నిలుస్తున్నది. ఉద్యోగాల్లో కోటా కల్పించడమనే నిర్ణయాన్ని దేశ యువత వ్యతిరేకిస్తూ ఆందోళనలు జూన్ 2024లో ప్రారంభించారు. రిజర్వేషన్ కోటాను తొలగించాలనే కోరికతో ప్రారంభమైన ప్రజా ఉద్యమం నేడు తీవ్ర రూపం దాల్చి ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా, షేక్ హసీనా గద్దె దిగాలనే వరకు చేరింది. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు తరతరాలుగా ఉద్యోగాల్లో కోటా కేటాయించడం సముచితంగా లేదని, మెరిట్‌ను దెబ్బ తీసేదిగా ఉందని, అధికార పార్టీ అనుచరులకు లాభం చేకూర్చేదిగా ఉందనే కారణాలతో విద్యార్థిలోకం రోడ్ల వెంట నిరసనల ప్రదర్శనలు చేయడం ప్రారంభించారు. ఈ కోటా వల్ల ప్రభుత్వ సానుభూతిపరులకు మాత్రమే ప్రయోజనం కలుగుతున్నదని, అన్ని ఉద్యోగాల్లో అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు చేరి షేక్ హసీనా ప్రభుత్వానికి గట్టి సపోర్టుగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరసనల తీవ్రత తగ్గించడానికి విద్యాలయాలను కూడా మూసి వేయడం, ఇంటర్‌నెట్ సేవలను ఆపి వేయడం జరిగింది. ఇటీవల సుప్రీమ్ కోర్టు రిజర్వేషన్ కోటాను రద్దు చేసినప్పటికీ నిరసనలు తగ్గుముఖం పట్టకపోగా రోజు రోజుకు మరింత తీవ్ర రూపం దాల్చి, షేక్ హసీనా ప్రభుత్వం తప్పుకోవాలనే స్థాయికి చేరడంతో ఇప్పటి వరకు 300లకు పైగా మరణాలు నమోదు అయ్యాయి.

బంగ్లా అల్లర్ల వెనుక పాకిస్థాను ఐఎస్ఐ హస్తం: ప్రస్తుత అల్లర్లు తీవ్ర రూపం దాల్చడానికి, షేక్ హసీనా ప్రభుత్వాన్ని బలహీన పరిచి గద్దె దించడానికి, ప్రతి పక్ష బిఎన్‌పి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పాకిస్థానీ ఐఎస్ఐ ప్రేరేపిత నిషేధిత 'జమాత్-ఇ-ఇస్లామ్' విద్యార్థి సంస్థ బంగ్లా రాజకీయ ఉద్యమానికి పరోక్షంగా సపోర్టు ఇవ్వడం, విధ్వంసకాండను పెంచి పోషించడం కొనసాగుతోంది. ఈ ఉద్యమం రూపు మార్చుకొని అధికారమే పరమావధిగా ఎదురు చూస్తున్న ప్రతిపక్ష రాజకీయ పార్టీల సపోర్టుతో హింసాత్మకంగా మారడం, ప్రాణాలు పోవడం కొనసాగుతోంది.

రోజు రోజుకు హింసాత్మకంగా మారిన నిరసన మంటలు: ప్రభుత్వ ఉద్యోగాల్లో ఫ్రీడమ్ ఫైటర్స్ కుటుంబాలకు 30 శాతం కోటా అంశాన్ని వ్యతిరేకిస్తూ జూన్/జూలై-2024 మాసాల్లో ఢాకా యూనివర్సిటీ విద్యార్థిలోకం నిరసన ప్రదర్శనలు ప్రారంభించింది. జనవరిలో 5వ దఫా ఏర్పడిన షేక్ హసీనా ప్రభుత్వం తొలుత తేలికగా తీసుకొన్న నిరసనల పర్వం రోజు రోజుకు తీవ్ర రూపం దాల్చుతూ పరిస్థితులు అదుపు తప్పే స్థాయికి చేరడం గమనార్హం. జూలై 16న నిరసన ఉద్యమంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో అల్లర్లు చెలరేగడం ప్రారంభమైంది. జూలై 18న "నియంత షేక్ హసీనా దిగిపోవాలంటూ" నినాదాలు మారుమోగడం, కర్ఫ్యూ విధించినప్పటికీ 32 మంది ప్రాణాలు కోల్పోవడం చూసాం. 21 జూలై రోజున దేశ సుప్రీమ్ కోర్టు రిజర్వేషన్ కోటాను రద్దు చేసినప్పటికీ ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలు కొనసాగాయి. ఆగష్టు 04 ఆదివారం నిరసనలు, అల్లరులలో 14 మంది పోలీసులతో పాటు దాదాపు 100 మంది మరణించడం జరిగింది. ఈ హింసాత్మక నిరసన అల్లర్లలో ఇప్పటి వరకు దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోయారని తెలుస్తున్నది. పూర్వ ఆర్మీ ఛీఫ్, ప్రస్తుత ఆర్మీ ఛీఫ్‌లు ప్రజల పక్షాన నిలుస్తున్నామని ప్రకటించే వరకు పరిస్థితులు దిగజారాయి.

రాజీనామా చేసి దేశం వదిలి పారి పోయిన ప్రధాని షేక్ హసీనా: 05 ఆగష్టు సోమవారం కూడా నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి, ప్రభుత్వ సపోర్టర్ల నివాసాలు అగ్నికి ఆహుతి అవుతూనే ప్రధానమంత్రి షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి ప్రాణాలు కాపాడుకోవడానికి ఏయిర్ ఫోర్స్ విమానంలో దేశాన్ని వదిలి (గుర్తు తెలియని) పారి పోయారని కడపటి వార్తలు స్పష్టం చేస్తున్నాయి. మిలటరీ కర్ఫ్యూ విధించినప్పటికీ, ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేసినప్పటికీ అల్లర్లు సద్దుమనుగక పోగా మరింత హింసాత్మక రూపం దాల్చి వందల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి.

షేక్ హసీనా రాజీనామా చేసి దేశం వదిలి పారి పోయిన తర్వాత మిలటరీ ఛీఫ్ 'వాకర్-ఉస్-జమన్' ప్రకటన చేస్తూ ఇప్పటికే అధిక ప్రాణ ఆస్తి నష్టం జరిగిందని, హింసకు చరమగీతం పాడావని, ప్రధాని రాజీనామా చేసిందని తెలపడం ఫలితంగా దేశంలో పూర్వపు శాంతియుత వాతావరణం నెలకొంటుందనే విశ్వాసాన్ని ప్రకటించడం ముదావహం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

రెవెన్యూ అధికారుల లీలలు

అసైన్డ్ భూమి పట్టాగా మారిందోచ్..!

- రెవెన్యూ అధికారుల చేతివాటానికి సుమారు 100 కోట్ల విలువచేసే అసైన్డ్ భూమి ధారా దత్తం
- ప్రభుత్వ భూమిలో యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ కార్యాలయం
- 111 జీవోకు తూట్లు.
- చూసి చూడనట్టు వదిలేస్తున్న రెవెన్యూ, మండలం అధికారులు



శంషాబాద్, ఆగష్టు 6 (జనంసాక్షి)

రెవెన్యూ అధికారుల చేతివాటానికి సుమారు 100 కోట్లు విలువ చేసే అసైన్డ్ భూమి దారాదత్తం. శంషాబాద్ మండల పరిధిలోని శంకరాపురం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని కాపాడవలసిన రెవెన్యూ అధికారులే కాలరాస్తున్నారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి అధికారుల చేతివాటానికి దారాదత్తమవుతున్నాయి. శంషాబాద్ మండల పరిధిలోని శంకరాపుర్ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 24లో 57 ఎకరాలు ప్రభుత్వ లావుణి భూమి ఉంది. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన రెవెన్యూ అధికారులే చేతివాటానికి సుమారు 100 కోట్ల విలువచేసే అసైన్డ్ ప్రభుత్వ భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల సొంతమయ్యింది. శంకరాపురం రెవెన్యూ పరిధిలోని పి వన్ రోడ్డుకు సమీపంలో సర్వేనెంబర్ 24లో 57 ఎకరాల లావుణి భూమి ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారుల లావుణి భూమిపై కన్ను పడింది. 20 ఎకరాలు భూమిపై ఓ బడాబాబు అండదండలతో దళితులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటే. భూమిపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్నేశారు. రోడ్డుకు దగ్గరగా ఉన్న లావుణి భూమిని ఎలాగైనా సొంతం చేసుకోవాలన ఆశతో గత కొంత కాలం నుంచి ప్రభుత్వ ప్రయత్నిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వం మళ్ళీ తన ఆధీనంలోకి తీసుకుంటుందాని ఒక పుకారును గ్రామంలో విస్తరింపజేశారు. దాంతో భూములు ఉన్న దళితులు భయాందోళన గురి కావడంతో అదే అదునుగా చూసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంతో కొంత డబ్బును ముట్ట చెప్పి కబ్జా నుంచి దళితులను పంపించి వేశారు. ఆ తర్వాత లావుణి భూమిని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై 20 ఎకరాల లావుణి భూమిని రిజిస్ట్రేష చేయించారు. లావుణి భూమి చుట్టుముట్టు భారీ బౌండరీ వాళ్ళను ఏర్పాటు చేశారు. బౌండరీ వాళ్ళు లోపలికి ఎవరన్నా వచ్చారా ట్రేస్ పాస్ కేసులు పెడతామంటూ బోర్డులు ఏర్పాటు చేసి గ్రామస్తులను రైతులను భయపెడుతున్నారు. బౌండ్రి వాల్ లోపల వెంచర్ నిర్మాణం చేపట్టారు. వెంచర్ లోపలి కి వెళ్లే దారి ప్రభుత్వ భూమిలోంచి రోడ్డు వేసి వాడుకుంటున్నారు. గ్రామస్తులు రైతులు ఎన్నిసార్లు 24 సర్వే నంబర్ లావుణి భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేశారని ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగి అలసిపోయామంటూ వాపోతున్నారు. నిషేధిత జాబితాలో ఉన్న వేల ఎకరాలు భూమికి ఇవ్వని క్లియరెన్స్ సర్టిఫికెట్ కేవలం శంకరపురం రెవెన్యూ పరిధిలో భూమికి మాత్రమే ఇచ్చారా. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై పేదలకు చెందవలసిన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అధికారులు అప్పజెప్పారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు సంబంధిత క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఉన్నాయంటూ రెవెన్యూ అధికారులు రైతుల పట్ల దురుసుగా సమాధానం చెప్తున్నారాని శంకరాపురం ప్రజలు వాపోతున్నారు. 111 జీవోలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమ వెంచర్ నిర్మిస్తున్న మండల అధికారులు అటుపక్క తొంగి చూడలేకపోవడం విడ్డూరం. ఇంత యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారంటే రెవెన్యూ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు. నెల ముందు శంషాబాద్ తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తమ భూమిని ధరణి పోర్టల్ నుంచి తొలగించారని ఒక వ్యక్తి పెట్రోలు పోసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డడు. ఎన్నో ఆరోపణలు వచ్చాయి. రిజిస్ట్రేషన్ కోసం చాలామంది రైతులు వ్యాపారులు కుటుంబ సభ్యులు వారసులు ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతానే ఉన్నారు. ఎవరికి జరుగని న్యాయం శంకరాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 24 లో క్లియరెన్స్ సర్టిఫికెట్ ఎవరిచ్చారు ఎలా వచ్చింది అన్న ప్రశ్న ఉత్పన్నం కాక మానదు. ఇలాంటివి ఎన్నో శంషాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిత్యకృతంలా మారాయి. సర్వే నెంబర్ 24 ధరణి పోర్టల్ లో నిషేధిత జాబితాలో ఉన్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్ ఎలా చేశారాని ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులతో పాటు మండల అధికారులు స్పందించడం లేదు. ఇంత జరిగిన అధికారుల సమాధానం మాత్రం గుండు సున్నాగాఉంది. అధికారులు పాత రికార్డులు, కొత్త రికార్డుల పేరుతో కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు గుర్రు మీదున్నారు.

రైతుల ఆవేదన

50 సంవత్సరాల క్రితమే తమకు పట్టాలిచ్చారు

50 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన దళితులకు మరి కొంతమంది పేదవారికి లావుణి భూమి సర్టిఫికెట్లు ఇచ్చారు. భూములలో గత కొన్ని సంవత్సరాలుగా వ్యవ సాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాం. గత కొన్ని రోజుల క్రితం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు బడాబాబులు వచ్చి రైతులను భయభ్రాంతులకు గురి చేశారు. మికు ఇచ్చిన లావుణి భూములను అమ్ముకుంటే ప్రభుత్వం గ్రామంలో ఎంక్వయిరీ చేసి భూములను తిరిగి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పి భూములు ఉన్నవారికి ఎంతో కొంత ఇచ్చి భూములను తీసుకున్నారు. తమ భూములను లాక్కొని కబ్జా చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వ భూమిలో రోడ్డు వేసి తమ లావుణి భూమిలో వెంచర్ చేస్తున్నారు. అందులో అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారని ఫిర్యాదు చేసిన వారిని వారించి పోలీసులతో తమను భయపెట్టిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిమ్స్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

ఖైరతాబాద్, ఆగస్ట్ 06 (జనం సాక్షి) :

తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిమ్స్ లర్నింగ్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా నిమ్స్ సంచాలకులు నగరి భీరప్ప జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ ఆశించినట్లు స్వయం పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ముఖ్యంగా వైద్య రంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శముగా నిలిచిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పేదలందరికి ఆరోగ్యశ్రీలో మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ లిజా రాజశేఖర్, రవి(ప్లానింగ్), మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, పారా మెడికల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శాంతి, భరత్ భూషణ్, శ్రీనివాసులు, తెలంగాణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీనివాస్ రావు, లైజనింగ్ ఆఫీసర్ మార్త రమేష్, రమణమ్మ, రాధికలు పాల్గొని నివాళులర్పించారు.

వాజ్ పేయి నగర్ ఆర్యుబి నిర్మాణం కొరకు మార్కింగ్

మల్కాజిగిరి,ఆగస్టు6 (జనంసాక్షి)

నేరెడ్ మెట్‌లోని వాజ్ పేయి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పనుల కొరకు అధికారులు మార్కింగ్ చేశారు. రైల్వే గేటు దగ్గర ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలపై స్థానికులు ఎన్నికల ముందు మర్రి రాజశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆయన గెలిచిన నాటి నుండి అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసి ప్రతిపాదనలు పంపారు. మంగళ వారం ఆర్‌అండ్‌బి అధికారులు, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు,వాజ్ పేయి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మార్కింగ్ వేశారని తెలిపారు. దీంతో స్థానికులు వర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 6(జనంసాక్షి)

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు కస్తూర్బా పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల లను వసతి గృహంను, కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందికి తమ తీరు మార్చుకోవాలని విద్యార్థులకు అసౌకర్యం కలవకుండా ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు వసతులు కల్పించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలోని

వంటగదిని పరిశీలించారు. గురుకులానికి కావలసిన మాడ్రన్ కిచెన్, కంప్యూటర్ల పరికరాలు, డిజిటల్ తరగతులకు సంబంధించిన పరికరాలు ఏర్పాటుకు 60 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు కళాశాలలో కస్తూర్బా పాఠశాలలో రోజువారి చెత్త సేకరణ చేసి డంప్ యార్డుకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ కళాశాల ప్రాంగణంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మొక్కలు నాటారు. తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ సమస్య పరిష్కారం చేయడంతో పాటు పచ్చదనం పెంపొందించడం కోసం మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమం విజయవంతం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని యువజన సంఘాల సభ్యులను మహిళా సంఘాల సభ్యులను భాగస్వామ్యం కావాలన్నారు . సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ పాండు, కళాశాల ప్రిన్సిపాల్ బి ఎల్ సద్గుణ మేరీ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల ఆగస్టు 06 (జనంసాక్షి)

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధినికి సంబంధించిన 188 మంది లబ్ధిదారులకు చెక్కులని పంపిణీ చేశారు. మొత్తం రూ. 67లక్షల 50వేలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిది వరమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ చైర్మన పడాల వెంకటస్వామి, రాష్ట్ర పొల్యుషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, టిపిసిసి ప్రధాకార్యదర్శి ఎలుగంటి మధుసూధనరెడ్డి, సున్నపు వసంతం, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పీఎసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మర్పల్లి కృష్ణా రెడ్డి, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ నియోజకవర్గంలోని మాజి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

అక్షర దోషాలపై విద్యార్థులకు కాంపిటీషన్ పోటీ

కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్

తాండూరు ఆగష్టు 6 (జనంసాక్షి)

విద్యార్థుల మేధస్సు కోసం అక్షర దోషాలపై కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగిందని కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణం కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో మొదటి తరగతి నుండి 5వ తరగతి చదివే విద్యార్థులకు స్పెల్లింగ్ బీకాంపిటీషన్ పోటిలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ పోటీ యొక్క ప్రధాన లక్ష్యం పదాలను సరిగ్గా స్పెల్లింగ్ చేసే నాణ్యతను పెంపొందించడం, పఠన నైపుణ్యాలను మెరుగు పరచడం వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడానికి నిర్వహించామన్నారు. ఈ ఫైనల్ అనేది క్లాస్‌రూమ్‌లో నిర్వహించబడిన అనేక రోజుల ప్రిపరేషన్ మరియు (క్వాలిఫై యింగ్ రౌండ్) దశ క్లాస్‌రూమ్‌లో నిర్వహిం చబడింది, ఇక్కడ నుండి 5వ తరగతికి చెందిన ప్రతి విభాగం నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతి తరగతి నుండి 6 మంది ఫైనలిస్టులలో 3 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. రెండు నిమిషాల వ్యవధిలో ఉపాధ్యా యులు అడిగిన అత్యధిక పదాలను స్పెల్లింగ్ చేసిన వారికి బహుమతులు అందజేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్

తాండూరు అగష్టు 6(జనంసాక్షి)

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణం 20 గాంధీ నగర్‌లోని డ్వాక్రా భవనం ఏర్పాటుకు గాను కృతజ్ఞతగా డాక్రా మహిళలు ఆర్పీలు ఓబీలు మరియు గ్రూప్ సభ్యులు కలిసి కౌన్సిలర్ సంగీత ఠాకూర్‌ని సన్మానించారు. డ్వాక్రా భవనాన్నంలో పూజలు నిర్వహించారు. ఈ డ్వాక్రా భవనంలో మూడు సమైక్యలు తమ సమావేశాలను జరుపుకుంటారు. ఆర్పీలు శోభా, విజయలక్ష్మి,మంజు, వీరి ఆధ్వర్యంలో ఇక్కడ సమైక్య సమావేశాలు జరుపబడతాయి. కావున వారిని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జీవితంలో పోరాడుతూ ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆడవాళ్లు ఆడవాళ్ళనే కించపరచుకోకుండా ఒక ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. ఆడపిల్లలు అని కించపరచకుండా ఆడ, మగ అని భేదాలు

చూపించకుండా అందర్నీ సమానంగా చూడాలన్నారు. అదేవిధంగా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

వైద్యురాలి నిర్లక్ష్యం-బాలింత మృతి

ఆస్పత్రి ఎదుట ధర్నా రాస్తారోకో

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,ఆగస్ట్6(జనంసాక్షి):

రెండు నెలల క్రితం ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ ఆసుపత్రి వైద్యుల నిర్లక్షం తో చనిపోయిన ఘటన మరువక ముందే మరో బాలింత మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని ప్రియాంక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక నిర్లక్ష్యం ఫలితంగా బాలింత మృతి చెందిన సంఘటన చోటు చేసుకోవడంతో పాటు నిర్లక్ష్యంగా ఆసుపత్రి నిర్వహకులు రెండు గంటల సమయం పాటు ఆసుపత్రిలోనే వైద్యం అందించి హైదరాబాదుకు రెఫర్ చేయడంతో పాటు సొంత అంబులెన్స్‌లో హైదరాబాదుకు తరలించడంతో వైద్య పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రి వైద్యులు బాలింత అప్పటికే మృతి చెంది చాలా సమయం అయిందని తెలపడంతో వైద్యురాలి నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. దీంతో మృతురాలి భందువులు, వివిధ సంఘాలు మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆస్పత్రి ముందు ధర్నా రాస్తారోకో చేపట్టడంతో అక్కడికి పోలీసులు చేరుకొని ఆసుపత్రి నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. పెద్ద ఎత్తున బిజెపి సిపిఎం బీఆర్ ఎస్ సిపిఐ బిఎస్ పి పార్టీల నేతలతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకొని నిరసనకు దిగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యురాలపై బిజెపి నాయకులు సీఐ కి ఫిర్యాదు చేయగా ఆర్యవైశ్య సంఘ నాయకులతో పాటు పార్టీల నేతలు మాట్లాడుతూ ఆసుపత్రి వైద్యురాలి నిర్లక్ష్యం ఫలితంగా అనేకమంది రోగులు మృతి చెందుతున్నారని వెంటనే ఆసుపత్రి సీజు చేయడంతో పాటు వైద్యురాలు డాక్టర్ ప్రియాంకపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ వెంకట దాసు ఆసుపత్రికి చేరుకొని విచారణ నిర్వహించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందిస్తామని తెలిపారు. వైద్యురాలిపై కఠిన చర్యలు తీసుకునే వరకు విరమించేది లేదని ఆందోళనకారులు భీష్మించడంతో సీఐ కనకయ్య జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

డాక్టర్ ప్రియాంకపై చర్యలు తప్పవు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

జిల్లా కేంద్రంలోని ప్రియాంక ఆసుపత్రిలో వైద్యురాలు ప్రియాంక నిర్లక్ష్యం వల్ల కావ్య అనే బాలింత మృతి చెందిందని కుటుంబ సభ్యులతో పాటు పలు రాజకీయ పార్టీలు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో మంగళవారం ఆయన కావ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆసుపత్రి వైద్యురాలు నిర్లక్ష్యం వరస సంఘటనలపై వివరించగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా ఎస్పీకి వివరాలను వివరించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిని సీజు చేసి వైద్యురాలి పై కఠిన చర్యలు తీసుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07 ఆగస్టు 2024

మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారించడమే ధ్యేయం

సిద్ధిపేట పోలీస్ కమిషనర్ బి. అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి ఆగష్టు 06 (జనం సాక్షి)

కమిషనరేట్ పరిధిలో నిన్న సోమవారం సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వాహనాల తనిఖీలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 52 నమోదు చేయడం జరిగిందని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై 49 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అక్రమంగా తరలిస్తున్న 4.8కిలోల బంగారం పట్టివేత

మునిపల్లి,ఆగష్టు 6(జనంసాక్షి):

అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్‌లో డిటిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ముంబయి నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా బంగారం తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అరెంజ్ ట్రావెల్స్ బస్సులో 4.8కిలోల బంగారం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. బంగారం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి ప్రొఫెసర్ జయశంకర్

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 6(జనంసాక్షి)

బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని స్థానిక అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ రాణి, కలెక్టరెట్ ఏఓ పరమేష్ సంబంధిత అధికారులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

స్వచ్ఛ దనం – పచ్చ దనం కార్యక్రమం లో బాగంగా రెండవ రోజు మంగళవారం మహబూబ్ నగర్ మండలం మన్యం కొండ లో గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. 70 ఎం.ఎల్.డి మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా సురక్షిత త్రాగు నీరు సరఫరా, త్రాగు నీరు టెస్టింగ్ ల్యాబ్ ద్వారా త్రాగు నీరును కలెక్టర్ పరిశీలించారు. మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలో 78 ఆవాసాలకు, నారాయణ పేట జిల్లాలోని 187 ఆవాసాలకు త్రాగు నీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఈ.జగన్ మోహన్, ఈ.ఈ ఇంట్రా పుల్లా రెడ్డి, ఈ ఈ గ్రిడ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేస్తాం
- స్వచ్ఛదనం-పచ్చదనంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ టౌన్,అగష్టు 6 (జనంసాక్షి):

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రాల్లోని మినీ ట్యాంక్ బండ్ వద్ద జరిగిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం నాటే మొక్కలు భవిష్యత్తులో రాబోయే తరానికి ఊపిరిని ఇస్తాయి అన్నారు. కరోనా లాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు

ఆక్సిజన్ ప్రాధాన్యత ఎంతో తెలిసి వచ్చింది అన్నారు. కనుక ప్రతి ఒక్కరు పుట్టిన రోజులు, పెళ్లి వేడుకలు, ఇతర శుభకార్యాల్లో మొక్కలు నాటడం హాబీగా మార్చుకోవాలన్నారు. ఇక పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంటి చెత్త తీసి బయట పారవేస్తే మాకేం అనుకోవద్దన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో దోమలు, ఈగలు లాంటి కీటకాలు పెరిగి డెంగ్యూ, మలేరియాలాంటి అనారోగ్యాలు వస్తాయన్నారు. కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతోపాటుగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200యూనిట్ల ఉచిత కరెంటు, రైతు రుణమాఫీలాంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలో కొత్తగా రేషన్ కార్డులు, పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఏ సమస్య ఉన్నా తనకు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కల్పన, కమీషనర్ నరేశ్ బాబు, కౌన్సిలర్లు కొత్త శ్రీను, నిజాం, జక్కా రాజు, సునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

సంగారెడ్డి, ఆగష్టు 06 (జనం సాక్షి):

సంగారెడ్డిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం... తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య సూచన మేరకు కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు బీసీ నేతలతో కలిసి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు కిష్టయ్య, వెంకటేశం, సుధాకర్ గౌడ్,శ్రీనివాస్, జావిద్, అంతయ్య, కొండయ్య, విజయ్ కుమార్, రాజేశ్వర్, సుభాష్, అనిత గ్రేస్,దాసు, రాములు యాదవ్, విజయ్ కుమార్ తోపాటు బీసీ శ్రేణులు పాల్గొన్నారు.

త్రిబుల్ఆర్ భూముల అభిప్రాయ సేకరణలో రైతుల ఆందోళన

సంగారెడ్డి ప్రతినిధి,ఆగస్టు 6(జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న రీజినల్ రింగ్ రోడ్ భూ సేకరణ కోసం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పెద్దాపూర్, కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామస్తులతో మంగళవారం సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఆర్డీవో వసంతకుమారి ఆధ్వర్యంలో రింగ్ రోడ్ నిర్మాణ పనుల్లో భాగంగా భూములు కోల్పోతున్న రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్ వల్ల భూములు కోల్పోతున్న తమకి భూమికి భూమి ఇవ్వాలని, లేకపోతే బహిరంగంగా మార్కెట్లో భూములకు పెరిగిన ధరల ప్రకారం నష్టపరిహారం కట్టించాలని కోరారు. త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్ వల్ల చిన్న చిన్న రైతులు జీవన ఉపాధి కోల్పోతున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రైతులకు కట్టిచ్చే నష్టపరిహారం విడుదల వారీగా కాకుండా ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు వెల్లడించిన డిమాండ్లను లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి, రింగ్ రోడ్డు పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మరికొందరు రైతులయితే తమ భూమిని ఇచ్చేది లేదంటూ అధికారుల ముందు తమ ఆవేదన వ్యక్తం

చేశారు. తమ తాతల కాలం నుండి వస్తున్న భూములను కోల్పోతే తమకు జీవన ఉపాధి కోల్పోతామని తమ భూములు ఇచ్చే ప్రసక్తి లేదని అన్నారు. అనంతరం ఆర్డీవో వసంతకుమారి మాట్లాడుతూ రైతుల అభిప్రాయ సేకరణలో రైతులు తెలిపిన విషయాలను పై అధికారులకు తెలపడం జరుగుతుందని, ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించే త్రిబుల్ ఆర్ భూ సర్వే కు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్తయ్య, ఎమ్మార్వోలు సరస్వతి, వనిత, త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణ సంబంధిత అధికారులు, పోలీస్‌లు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మించాలి

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు ఆగస్టు06(జనంసాక్షి)

మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపట్టనున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలో చేపడుతున్న విస్తరణ పనుల మూలంగా పెద్ద మొత్తంలో వ్యాపార, వాణిజ్య సంస్థల భవనాలు తొలగించాల్సిన పరిస్థితి వస్తోందని, ఇందుకు ప్రత్యామ్నాయంగా పటాన్చెరు మీదుగా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరుతూ రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి కి వినతి పత్రం అందించిన పటాన్చెరు శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి. త్వరలోనే పటాన్చెరు పట్టణంలో పర్యటించి, నివేదిక రూపొందించి జాతీయ రహదారి సంస్థ విభాగానికి అందించనున్నట్లు రాష్ట్ర ఉన్నత అధికారులు తెలిపారని ఎమ్మెల్యే జిఎం ఆర్ తెలిపారు.

తూప్రాన్ అభివృద్ధికి కృషి చేస్తా

మెదక్ ఎంపీ రఘునందన్ రావు

తూప్రాన్ ఆగస్టు 6(జనం సాక్షి):

తూప్రాన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు హామీ ఇచ్చారని పట్టణ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ తెలిపారు. తూప్రాన్ మండల అభివృద్ధిపై మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో కలిసిన బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ తూప్రా సమస్యలపై చర్చించినట్లు చెప్పారు. తూప్రాన్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక నివేదిక ఇచ్చినట్లు తెలిపారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న తూప్రాన్ మున్సిపల్‌లో సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాలకవర్గం సమస్యలపై దృష్టి సారించడం లేదని అన్నారు.

ఎంపీకి వివరించానని ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారని తెలిపారు. ఎంపీ పరిధిలోని ముఖ్య నాయకులు మూడు రోజులపాటు రఘునందన్‌తో పాటు ఉండి కేంద్ర ప్రభుత్వంతో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని వారు కోరారు. రఘునందన్ రావు సానుకూలంగా స్పందించి ప్రత్యేకంగా తూప్రాన్ లో మెజారిటీ ఇచ్చినందున తూప్రాన్ పైన దృష్టి సారిస్తానని జానకి రాముకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సమన్వయంతోనే లక్ష్య సాధన సాధ్యం

డిఎల్పిఓ జీ అమృత

న్యాల్ కల్, 06 ఆగస్టు, (జనంసాక్షి) :

వివిధ శాఖలకు చెందిన అధికారులు, తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన శ్రేణులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళ సంఘాలు, యువకుల సహకారం, సమన్వయంతోనే "స్వచ్ఛదనం పచ్చదనం" అనుకున్న లక్ష్యసాధన సాధించగలుగు తామని జహీరాబాద్ డివిజన్ డిఎల్పిఓ జి అమృత సూచించారు. మంగళవారం మండలంలోని రుక్మాపూర్, రామ్ తీర్థం, న్యాల్ కల్ గ్రామాల్లో రెండవ రోజు కొనసాగుతున్న 'స్వచ్ఛతనం పచ్చదనం" కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ నెల 5న ప్రారంభమైన కార్యక్రమం 9 వరకు కొనసాగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లా ఉన్నతాధికారులు నిర్దేశించిన ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన శాఖా పరమైన చర్యలు తప్పవని డీఎల్పిఓ హెచ్చరించారు. పారిశుద్ధ్యం, హరితహారంపై మరింతగా దృష్టి సాధించాలని, గ్రామస్తులు అంటు రోగాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ కుమార్, కార్యదర్శి ధనరాజ్, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి పోసి, మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా మారి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ఎంతో మందికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జయశంకర్ 90 వ జయంతిని పురస్క రించుకొని కలెక్టరేట్ లోని ప్రజావాణి గదిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని జయశంకర్ ఎంతగానో శ్రమించాడని తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్‌డిఓ మధు మోహన్ ఇంచార్జి బి. సి.వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, కలెక్టర్ ఏవో జయసుధ, డిఆర్‌డిఓ రాజేశ్వరి, డీపిఆర్ఓ ఎంఏ రషీద్, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి జయశంకర్

అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్

తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య

కొత్తపల్లి జయశంకర్ అని నారాయణపేట జిల్లా అదనపు (డి ఎ ఆర్)ఎస్పి రియాజ్ హుల్ హక్ కొనియాడారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్ లింగయ్య, ఆర్ ఐ. నరసింహ, ఆర్ ఎస్సై శివ శంకర్, అర్ముడు రిజర్వ్ పోలీస్, డిపి ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలి

రాష్ట్ర ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ భారతి హోలికేరి

సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 6(జనంసాక్షి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులపాటు జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలని రాష్ట్ర ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ భారతి హోలికేరి అన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణం 32 వార్డును ,హత్నుర మండలం, బోర్పట్ల గ్రామంలో నిర్వహించిన "స్వచ్ఛదనం –పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి జిల్లా ప్రత్యేకాధికారిణగా భారతి హోలికేరి పరిశీలంచారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి కలసి మంచి నీటి ట్యాంక్ ను పరిశీలించారు.నీటి ట్యాంక్ ను ఎన్ని రోజులకు శుభ్రం చేస్తున్నారు. నీటిని టెస్టుటింగ్ చేస్తున్నారా అని, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు పరిశుభ్రంగా ఉంటే సరిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరుబయట చెత్త వేయకుండా మున్సిపల్, గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనాలలో మాత్రమే చెత్తను వేయాలన్నారు ఎవరైనా ఆరు బయట చెత్త వేస్తే వారికి

ఆరుబయట చెత్త వేయకుండా చూడాల్సిన బాధ్యత ఆయా కాలనీల ప్రజలకు ఉంది అన్నారు. హత్నుర మండలం, బోర్పట్ల గ్రామంలో నిర్వహించిన నిర్వహించిన "స్వచదనం–పచ్చదనం" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీళ్ళు పోసి వాటిని సంరక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రై నీ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, విజేందర్ రెడ్డి 32వ వార్డు కౌన్సెలర్ రామప్ప ,మున్సిపల్ కమీషనర్ మునిసిపల్ డిఈ, ఇంతియాజ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నరు.

క్షణికావేశాల్లో జీవితాలను బలి చేసుకోవద్దు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, ఆగష్టు 06 (జనంసాక్షి):

క్షణికావేశాలకు లోనై నిండు నూరేళ్ళ జీవితాలను బలి చేసుకోవద్దని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హితవు పలికారు వనపర్తి జిల్లా చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ విద్యార్థి నాయకులు ఉదయ్ కిరణ్ చారి అంతిమ యాత్రలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో పాటు బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాడేమోసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్వేగాలకు గురై మృత్యువాత పడడం వలన కుటుంబ సభ్యులకు తీరని వేదన కలిగించిన వాళ్ళు అవుతారని అన్నారు.తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా యువత ఆత్మస్థైర్యంతో సమస్యలు ఎదురుకోవాలని అన్నారు. మలిదశ ఉద్యమ సమయంలో తన పోరాటపటిమతో ఎందరికో స్ఫూర్తిని కలిగించారని గుర్తు చేశారు .ఈ అంతిమ యాత్రలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జె.యేసి మాజీ చైర్మన్ వేణు గోపాల్,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,నాయకులు మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, సూర్యవంశపు గిరి,హేమంత్ ముదిరాజ్,చిట్యాల రాము గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తొలితరం విద్యా కుసుమం సావిత్రిబాయి ఫూలే





భారతీయ సంఘ సంస్కర్తలలో మేటి
తొలి భారతీయ ఉపాధ్యాయురాలు
తొలి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి
తొలి బాలికల పాఠశాలలను కట్టించిన సాహసి
తొలి సారిగా సకల హక్కుల కోసం పోరాటం
తొలి తరం మహిళా ఉద్యమకారిణి
తొలి మహిళా సంఘం స్థాపన
తొలి సత్యశోధన సంఘం ఆవిర్భావం
సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి
భారతదేశ చరిత్రలో సావిత్రి బాయి ఫూలే తెలియని వారు ఉండరేమో! ఈమె పుట్టుక భారతదేశానికి ఒక విప్లవ ఉద్యమ అధ్యాయం మొదల్కెంది. సావిత్రిబాయి ఫూలే భారతీయ సంఘ సంస్కర్త, తొలి ఉపాధ్యాయురాలు, తొలి రచయిత్రి.

ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్ ఫూలే భార్య, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణెలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు ఫూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశం లో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం యోధురాలు మహిళా ఉద్యమకారిణి.

జీవిత చరిత్ర:సావిత్రిబాయి ఫూలే మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో, 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించింది. సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లాలో బోధన్, నాందేడ్ కొండల్ వాడి ప్రాంతంలో, ఆదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నారు. బోధన్ ప్రాంతపు మున్నూరు కాపులు వీరికి చుట్టాలు. ఆమె తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు ఫూలేను 1840లో వివాహమాడిరది. నిరక్షరాస్యురాలిగా

ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు ఫూలే మొదటి గురువు. జ్యోతిరావు ఫూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అహ్మద్ నగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ పొంది, 1848లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణెలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్ళిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా "నా విధిని నేను నిర్వహిస్తున్నాను" అని చెప్పేది. అయినా రోజూ వేధింపులకు విసిగి ఒకరోజు ఒకడి చెంప పగులకొట్టింది. పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం, గుర్తింపు లభించాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటాయించాడు. కొంతమంది పుస్తకాలు సేకరించారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు. 1851లో మరల పాఠశాల ప్రారంభించారు. బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. ఆ దంపతులకు స్వంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావు (బ్రాహ్మణ వితంతువు కుమారుడు) ను దత్తత తీసుకున్నారు.

భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు-సావిత్రిబాయి ఫూలే: భారతదేశంలోనే ధనిక పేద బహుజన మరియు అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి, 1848 మే 12న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. కేవలం 4 సంవత్సరాలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించారు. 1848లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె. దళితుల, స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 సంవత్సరాలు మాత్రమే. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య కులాల వారినుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొంది. ఈ నేపథ్యంలోనే 1849లో ఫూలే, సావిత్రీబాయి దంపతులను గృహ బహిష్కారానికి గురిచేశారు. అయినా ఆమె విశ్వాసానికి బాలికలకు మంచి చదువు అందించాలనే ప్రయత్నం చాలా దృఢంగా బలపడిరది.

సామాజిక విప్లవ ఉద్యమ కారిణిగా: మహాత్మ జ్యోతిరావు ఫూలే బాటల్లోనే సావిత్రిబాయి ఫూలే కూడా ముందుడుగు వేశారు. సావిత్రిబాయి ఫూలే మానవ హక్కుల గురించి, ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించారు. లింగ సమస్యలకు తోడుగా, కుల పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారత కోసం ఈ సంస్థ కృషి చేసింది. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించింది సావిత్రిబాయి ఫూలే. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెనమెట్ల కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873లో తన భర్త మహాత్మా ఫూలేతో కలిసి "సత్యశోధక్ సమాజ్"ను ప్రారంభించి బాల్యవివాహలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతువు పునర్వివాహాల కొరకు అసమాన బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతోమంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్ళు పోసి వారి కళ్ళల్లో వెలుగు చూశారు. అలా పురుడు పోసుకుని తనవద్దే వదిలేసి పోయిన ఒక బిడ్డను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్‌గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేశారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండిరచి, క్షురకులను చైతన్యపరచి వారిచేత వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ 1860లో సమ్మె చేయించారు సావిత్రీబాయి. తరువాత 1873 సెప్టెంబరు 24న "సత్యశోధక్ సమాజ్" అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, సత్యశోధన కోసం ఉద్యమాన్ని నడిపారు ఫూలే. ఈ సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రీబాయి నేతృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శుభకార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబరు 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యశోధక్ సమాజ్ ఆధ్వర్యాన వివాహం జరిపించారామె. 1868 నుంచి సావిత్రీబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి, 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు ఫూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువు వాతపడిన కుటుంబాలలోని దాదాపు 2,000 మంది అనాథ బాలలను అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించారు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగానే కాదు, రచయిత్రిగా కూడా వేగుచుక్కగా నిలిచారు. 1854లోనే ఆమె తన కవితా సంపుటి 'కావ్యఫూలే'ను ప్రచురించారు. మరో కవితా సంపుటి 'పావన కాశీ సుబోధ్ రత్నాకర్'ను 1891లో ప్రచురించారు. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892లో పుస్తక రూపంలో వచ్చాయి.

మహాత్మ జ్యోతిరావు ఫూలే మరణం: జ్యోతిరావు ఫూలే 1890 నవంబరు 28న మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఃఖసాగరంలో మునిగిపోయారు. ఈ దుఃఖంలో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త ఫూలే చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. భారత దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇది. ఫూలే మరణానంతరం సత్యశోధక్ సమాజ్ బాధ్యతను స్వీకరించి నడిపించారు. 1897లో ప్లేగు వ్యాధి పూణే నగరాన్ని వణికించింది. నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. అయినా సావిత్రీబాయి ఫూలే, కొడుకు యశ్వంత్‌తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవచేశారు.

సావిత్రిబాయి ఫూలే మరణం: 1896-97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు, పేదల కోసం జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు సావిత్రిబాయి. ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు రెండు వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించారు. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత పిల్లలను తన చంకన వేసుకుని చికిత్స చేసి కాపాడారు. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకు సోకి, మార్చి 10, 1897లో మరణించారు. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ ఆమె అంత్యక్రియలు జరిపించారు. సావిత్రిబాయి జయంతిని భారత దేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా బిళ్ళను విడుదల చేసింది. పూణే విశ్వవిద్యాలయంతో పాటు అనేక సంస్థలకు, విద్యాలయాలకు, వసతి గృహాలకు సావిత్రిబాయి ఫూలే పేరు పెట్టడం జరిగింది.

- పసుపులేటి గీత, కరీంనగర్

మహా యజ్ఞంలా స్వచ్ఛధనం - పచ్చదనంలో భాగస్వాములవుదాం

- **పృథ్వి ఏస్టేట్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

నందిగామ: ఆగస్టు 06(జనం సాక్షి):

స్వచ్ఛధనం - పచ్చదనం మహా యజ్ఞంలో అందరు భాగస్వాములు కావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంతిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పృథ్వి ఏస్టేట్లో నిర్వహించిన స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం - పచ్చదనం మహా యజ్ఞంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.మొక్కలతోనే పచ్చదనమని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అలాంటప్పుడే మానవ మనుగడ సాధ్యమన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ విప్లవయోధుడు, ప్రజా గాయకుడు, దివంగత గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో పలువురు అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పారిశుద్ధ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,మహిళా గ్రూపు సభ్యులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హెూంగార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- **హెూంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్**

ఖైరతాబాద్, ఆగస్ట్ 06 (జనం సాక్షి) : రాష్ట్రంలో హెూంగార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించా లని కోరుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్,అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆర్గనైజేషన్, హెూంగార్డ్స్ తెలంగాణ స్వాతి లక్రా(ఐపీఎస్)లకు వినతి పత్రాలు అంద జేసినట్లు తెలంగాణ హెూంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పా ల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర హెూంగార్డుల సర్వీస్ లను క్రమ క్రమబద్ధీకరిం చాలన్నారు.రాష్ట్రంలో దాదాపు 16 వేలపై చిలుకు మంది హెూంగార్డులు శాంతి భద్రతల పరిరక్షణ లో సమాజ సేవలో సంఘ విద్రోహ శక్తులను అణిచి వేయడంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన ప్పుడు కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా విధులు నిర్వహించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గౌరవ అధికారుల ఆదేశాలను పాటిస్తూ సమాజ సేవే లక్ష్యంగా పోలీసు శాఖలో చాలా సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.కానిస్టేబుల్ తో సమానంగా విధులు(టీఏ, డిఏ, హెచ్ ఆర్ఏ, యూనిఫామ్ అలవెన్సు, హెల్త్ కార్డు,డెత్ బెనిఫిట్స్ ,రిటైర్మెంట్ బెనిఫిట్స్) అందజేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజీవ్ త్రివేది

రూపకల్పన చేసిన ఎస్ పిఏ ఉత్తర్వులను అమలు చేయాలన్నారు.లేదా విఆర్ఏల మాదిరి తమ విద్యా అర్హతలను బట్టి ఏదైనా యూనిఫామ్ సర్వీసులలో విలీనం చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.తమ ఆర్థిక స్థితిగతులను పరిశీలించి తమ భవిష్యత్తును బంగారు భవి ష్యత్తుగా తీర్చిదిద్ది జీవితాలలో వెలుగు నింపి సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కోత్వాల్ దయా నంద్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఉపా ధ్యక్షులు హనుమంత్ రెడ్డి, హరిబాబు, అశోక్, తాహెర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి తోడ్పడాలి

- **రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకి ప్రత్యేకమైన నిధులు విడుదల చేయాలి**
- **యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్యాగారి వెంకటేష్**

తాండూరు అగస్టు 6(జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి తోడ్పడాలని యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్యాగారి వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలో ని ప్రభుత్వ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్యాగారి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ గత ప్రభుత్వాలు ప్రభుత్వా విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేశాయని అన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి తోడ్పడాలని పూర్తిస్థాయిలో ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేసే విధంగా తోడ్పడాలన్నారు. అదేవిధంగా మిస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని పూర్తిస్థాయిలో ప్రభుత్వ విద్యను రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో తీర్చిదిద్ది కార్పొరేట్ వ్యవస్థకు దీటుగా ప్రభుత్వ విద్యానంగానే తీర్చిదిద్దాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలకి ప్రత్యేకమైన నిధులు విడుదల చేసి వాటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ప్రతి ఒక్క నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై తమ వంతు సహకారాన్ని కూడా ఇవ్వాలని కోరారు. నిజామాబాద్ కోటగిరి మండలం, కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం గుడ్డుకారంతో విద్యార్థులు భోజనం చేయడం చాలా బాధాకర విషయం ఈ విషయమై అధికారులు స్పందించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పూర్తిస్థాయిలోమోటిక్ చార్జీలు పెంచాలని సంక్షేమ హాస్టల్లో అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.యు ఎస్ ఎఫ్ ఐ చేసే పోరాటానికి ఆకర్షితులై వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ సంఘాల నాయకులు భారీ ఎత్తున ఈరోజు ఎస్ఎఫ్ఐ లో జాయిన్ కావడం జరిగిందని అన్నారు. విద్యార్థులపక్షాన మరింతగా ముందుండి పోరాటాలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ ఐక్యంగా కలిసి విద్యార్థి వ్యతిరేక విధానాలను తీసుకున్న ప్రభుత్వాలపైన పోరాటం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా జాయిన్ అయినా దీపక్ రెడ్డి,సాయి చారి, గౌరి శంకర్, దీపికా, శ్రీలత, అంబికా, మౌనిక, రామ్ చరణ్, ఇమ్రాన్, రాము, నందు,నాయకులు జాయిన్ అయ్యారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని యుఎస్ఎఫ్ఐ కు మద్దతు పలికారు.

స్వచ్ఛదనం-పచ్చదనంతోనే కాలుష్య నివారణ

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, ఆగస్టు 6 (జనంసాక్షి) : స్వచ్ఛదనం-పచ్చదనం కాలుష్య నివారణకు నిరంతర ప్రక్రియ అని చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు చేవెళ్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పుష్కరిని వద్ద ఎంపీడీవో హిమబిందు సారధ్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం-పచ్చదనం ఐదు రోజుల కార్యక్రమానికి ప్రారంభోత్సవ సభ ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే కాలే యాదయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏలగంటి మధుసూదన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...ఇప్పుడున్న సమాజంలో స్వచ్ఛదనం-పచ్చదనం రెండు నిరంతర ప్రక్రియాలని అన్నారు. అదేవిధంగా స్వచ్ఛదనం పచ్చదనం కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని ఇది ప్రజలందరి బాధ్యత అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు ఒక ఉద్యమంలా చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య, పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక మొక్క ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకుంటే ఇంటి అనుమతులు సులభతరం చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం చెప్పిందని మొక్కలు అవసరం లేని చోట నాటుకుంటూ పోతే వాటిని కొందరు తీసుకుంటూ పోతారని, అలా కాకుండా అవసరమైన చోట మాత్రమే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ప్రజలను భాగస్వాములు చేసుకుంటూ వారిని ఆలోచింపజేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. మున్సిపల్ మాస్టర్ ప్లాన్ రూపొందించి దానికి అనుగుణంగా పనులు చేపట్టాలని వెల్లడించారు. ఈ కార్యమంలో మాజి సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి, పడాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు

అందరూ కృషి చేయాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్, ఆగస్టు 6 (జనం సాక్షి) : ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ప్రో.జయ శంకర్సార్ జయంతి సందర్భంగా ఎల్బి నగర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ దోపిడీ చీకట్లు కమ్మినవేళ తెలంగాణ లో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింపజేసిన జ్వాల. తొలి విడుత పోరాటానికి.. మలి విడుత సమరానికి మధ్య వారధిగా నిలిచి.. తెలంగాణ సాధన ఉద్యమానికి ఐదు దశాబ్దాలు మార్గదర్శనం చేసిన దివిటీ. దగా పడిన తెలంగాణకు న్యాయంకోసం జీవితాంతం కొట్లాడిన యోధుడు అని ఆయన అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై అక్షర శస్త్రాలు సృష్టించిన విరామమెరుగని మేధో పరిశ్రమ ఆచార్య జయశంకర్ సార్ అని తెలంగాణ మురిసిపోయే పేరు.. మరువలేని పేరు అని ఆయన తెలిపారు.ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను బతికించి ఉచ్ఛ దశకు చేర్చి అని లక్ష్యాల దరికి తీసుకుపోయిన తెలంగాణ సేనాని జయశంకర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు వెళ్లోజు సల్వా చారి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07 ఆగష్టు 2024
తెలంగాణ

గడువులోగా జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తి చేయాలి

అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల

ఖమ్మం ఆగస్టు 6(జనంసాక్షి): వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు దాసరి హరిచందన, ప్రత్యేక కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖ గారితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాల మంజూరు మరియు ప్రగతిపై సమీక్షించారు. హైద్రాబాద్ %-% విజయవాడ జాతీయ రహదారిపై ఖమ్మం నుండి సూర్యాపేట ఎంట్రీ వద్ద ఫై ఓవర్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంబించాలని, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల ప్రగతి, ఖమ్మం %-% దేవరపల్లి ధమ్సలాపూరం వద్ద ఎగ్జిట్ / ఎంట్రీ పాయింట్ల కోసం అయ్యే భూసేకరణ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని దానికి అనుగుణంగా %చీనా×% కి లేఖ రాయాలని, తదనుగుణంగా వెంటనే పనులు ప్రారంభమయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ధమ్సలాపూరం ఎగ్జిట్ / ఎంట్రీ పాయింట్ ల నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే వెంబడి నూతన కలెక్టరేట్ వరకు సర్వీస్ రోడ్డులను కూడా పూర్తి చేసినట్లయితే ఖమ్మంలో ట్రాఫిక్ నియంత్రణకు మరింత సహకరిస్తుందని తెలిపారు, కావున సర్విస్ రోడ్డులను సత్వరమే మంజూరుచేయాలని కోరారు అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఖమ్మం %-% కురవి రోడ్డు, ఖమ్మం %-% కోదాడ రోడ్డు పురోగతిపై సమీక్ష చేసారు. నెహ్రూ నగర్ %-% కొత్తగూడం జాతీయ రహదారి, టెండర్ల దశలో ఉందని, టెండర్ పూర్తికాగానే వాటి నిర్మాణ పనులు మొదలు పెడ్తామని శ్రీమతి దాసరి హరిచందన గారు తెలియజేశారు. చిల్లకల్లు (హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారి) క్రాస్ రోడ్డు నుండి బోనకల్లు, వైరా, తల్లాడ నుండి కొత్తగూడం వరకు జాతీయ రహదారి మంజూరు కోసం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని త్వరలోనే మంజూరు అవుతుందని మంత్రి తుమ్మల తెలియజేశారు.

అనుమతులు ఒక చోట.. ప్లాట్ల విక్రయాలు మరో చోట..

- అక్రమ వెంచర్లతో అధికారులు, జనాలను బురిడీ కొట్టిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- ప్రభుత్వ భూమిని సైతం మింగినట్లు అరోపణలు
- నే(పా)పాన్ని ఒకరిపై ఒకరు నెట్టి వేసుకుంటున్న రెవెన్యూ పంచాయతీ అధికారులు..
- జిల్లా కలక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని స్థానికుల డిమాండ్..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (జూలై 6) జనంసాక్షి : ఆ ప్రాంతం 1/70 అమలులో ఉన్న ప్రదేశం. అంటే గిరిజనులు తప్ప మరొకరు నివాసం కానీ ఇతర వాణిజ్య అవసరాల కోసం వినియోగించే అవకాశం లేదని చట్టం చెబుతుంది. కానీ డబ్బులు ఉంటే చాలు ఎటువంటి నిబంధనలు ఐనా తుంగలోకి తొక్కి పబ్బం గడుపుకోవచ్చునని నిరూపిస్తున్నారు అక్కడ వెంచర్లు వేసిన రియల్టర్లు. గిరిజనేతరులు అక్కడ యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని సైతం కబ్జా చేస్తూ ఏకంగా 20 ఎకరాలను అక్రమ పద్ధతుల్లో తమ దారిలోకి తెచ్చుకున్నారు. తొలుత 5 ఎకరాలకు మాత్రం తూతూ మంత్రంగా డిటిపిసికి అప్లై చేసి అనుమతులు తెచ్చుకున్నట్లుగా నాటకం ఆడుతున్నారు. అది కూడ అనుమతి నాటకం ఒక చోటా..విక్రయాలు మరో చోట.స్థానిక గ్రామ పంచాయితీకి గానీ మండల అధికారులకు గానీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు గానీ ఎటువంటి సమాచారం లేదంటే నమ్మే తీరాలి . ఇదంతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీ దేవి పల్లి మండలం రేగల్ల గ్రామ పంచాయితీ పరిధిలో జరుగుతున్న భూ భాగోతం కథ.

కొత్తగూడెం జిల్లా కేంద్రంగా మారినా తరువాత నివాస యోగ్యమైన స్థలాలకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. టౌన్ పరిధిలో మాత్రమే రిజిస్ట్రేషన్ లాండ్స్ ఉండడంతో పెరుగుతున్న జనాభాకు సరిపడ భూమి లేకపోవడం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను చుట్టు పక్కల గ్రామాలు , పల్లెల మీద పడింది. అయితే అవి గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతాలు కావడంతో అప్పటి ప్రభుత్వాలు 1/70 ఆక్ట్ అమలు చేశాయి.. అయితే డబ్బులు వెదజల్లుతూ ఉంటే ఏ చట్టమైన చుట్టంగా మారిపోవాల్సిందే అనే నానుడిని నిజం చేస్తూ రియల్టర్లు అక్కడ కూడా వెంచర్లు వేసేస్తున్నారు. తాజాగా లక్ష్మీదేవిపల్లి మండలం రేగల్లలో ఇదే తరహా భూభాగోతం బయటపడింది.

స్థానికంగా ఎటువంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు సిండికేట్ గా మారి ఓ భారీ వెంచర్ కు ప్లాన్ చేశారు. వాస్తవానికి ఈ భూమి సమీప గ్రామ పంచాయితీ భావోజి తండ పరిధిలో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఇక్కడి సిబ్బంది మాత్రం అసలు ఈ వెంచర్ గురించి తమకు ఎటువంటి సమాచారం లేదని చెబుతుందడం గమనార్హం. రేగల్ల అధికారులు కూడా తమకు తెలియదని బుకాయిస్తుండడం కొసమెరుపు. మండల పరిషత్ భాధ్యులని వివరణ కోరగా వారు రెవెన్యూ అధికారులపై నెట్టి వేయడం ద్వారా నే(పా)పాన్ని కడిగి వేసుకునే ప్రయత్నం చేశారు. చివరికి లక్ష్మీ దేవి పల్లి తహసీల్దార్ జనం సాక్షి బ్యూరో ప్రతినిధితో మాట్లాడుతూ ఆ ప్రాంతంలో వేసిన వెంచర్ వేసిన వారు డిటిసిపి లే ఔట్ పర్మిషన్ కోసం అప్లై చేశారని వివరించారు. ఐతే ఈ విషయమై మరింత లోతుగా అధ్యయనం చేయగా నమ్మశక్యం కాని నిజాలు బయటపడ్డాయి. రియాల్టర్లు అనుమతులు ఒక సర్వే నంబర్ లో తీసుకొని ప్లాట్ల విక్రయం కోసం మరో ప్రదేశంలో భూమిని చదును చేసినట్లు తెలిసింది. సర్వే నంబర్ 123 లో 19 కుంటలు, 98/2 లో 2.25 , 98/1లో 2.5 మొత్తం 5 ఎకరాలు విక్రయానికి సిద్ధంగా ఉంచారు. చెట్లని తొలగించే క్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి కూడా పర్మిషన్ తీసుకోలేదు. ఈ విషయాన్ని సంభందిత అధికారులే ధృవీకరించారు. ఇక్కడ ఉన్న హై టెన్షన్ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ఈ ప్రాంతం నివాస యోగ్యమైన స్థలం కాదనీ నిపుణులు తేల్చేశారు. అయినా విక్రయాలు ఆగడం లేదని ఈ ప్రాంత వాసులు అంటున్నారు. హరితహరం పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇటీవల ఈ వెంచర్ ఎదురుగా జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐతే అయన పర్యటనలో ఈ భూ భాగోతం కనిపించకుండా పరదాలు కట్టారని అయన వెళ్లిన రెండు రోజుల తరువాత తొలగించారని కొందరు గొర్రెల కాపరులు విలేకరులతో చెప్పడం ఇవి అక్రమమైన ప్లాట్ల విక్రయాలు అని చెప్పకనే చెబుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ భూ మాఫియాకు చెక్ పెట్టి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని గిరిజన చట్టాల ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రపంచానికి గానం నేర్పిన గాయకుడు గద్దర్

మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చండూరు, ఆగస్టు 6,(జనంసాక్షి): ప్రపంచానికే గానం నేర్పిన గాయకుడు గద్దరని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చండూరు పట్టణ కేంద్రంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా చండూరు పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చండూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.చండూరు పట్టణంలో మెరుగైన తాగునీటి సరఫరా కోసం అమృత్ 2.0 పథకంలో భాగంగా 9 కోట్ల 80 లక్షల వ్యయంతో త్రాగునీటి పనుల అభివృద్ధి పనులకు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరు పట్టణ సమస్యల గురించి ఆనాడు అసెంబ్లీలో ఎన్నోసార్లు కొట్లాడినానని పేర్కొన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా చండూరు పట్టణంలో ప్రతి గల్లీ గల్లీ తిరగడం తో సమస్యల గురించి నాకు పూర్తి అవగాహన వచ్చిందన్నారు. ప్రజల కష్టాలను దగ్గర నుండి చూసిన మనిషిని చెప్పారు.చండూరు పట్టణాన్ని అద్దంలాగా చేసే బాధ్యత నాదన్నారు.నేను రాజకీయాల్లోకి వచ్చింది పోరాడింది గెలిచింది ప్రజల కోసమే నని పేర్కొన్నారు.ఎప్పుడైనా చరిత్రలో ధర్మమే గెలుస్తదని,చండూరు పట్టణానికి నాకు పర్సనల్ అటాచ్మెంట్ ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం తరఫున వీలైనంతవరకు సహాయం చేసి పేద ప్రజలకు న్యాయం చేస్తానని,చండూరులో జరిగే అభివృద్ధి పనులకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

ప్రభుత్వాసుపత్రులను సద్వినియోగం చేసుకోండి

- డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు
- ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలన్ని ఉన్నాయి
- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నల్గొండ బ్యూరో,ఆగస్టు 6,(జనంసాక్షి): ప్రభుత్వ ఆసుపత్రులలో ఇప్పుడు సౌకర్యాలన్ని,మందులు,అవసరమైతేనే సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని గవర్నమెంట్ ఆసుపత్రికి వస్తే ఎలాంటి డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని,మీరు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ మండలం గుట్ట కింది అన్నారం గ్రామాన్ని ఆకస్మికంగా తనకి చేశారు.జిల్లా కలెక్టర్ గ్రామం మొత్తం కలియతిరిగారు. పాఠశాల పక్కన పెంటకుప్ప ఉండడాన్ని గమనించి సంబంధిత వ్యక్తిని అప్పటికప్పుడే పిలిపించి వారం రోజుల్లో పెంట కుప్పను తీసివేయాలని ఆదేశించారు.గ్రామం మధ్యలోమురికి నీరు రోడ్డుపైన ప్రవహిస్తుండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే సోక్ పిట్ల నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సాయి చరణ్ కుమార్,ఏపిఓ స్ఫూర్తి ని ఆదేశించారు.అక్కడక్కడ రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఉండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే మొరం లేదా మట్టి వేయించి నీరు నిల్వ ఉండకుండా చూడాలని,గ్రామ ఇన్చార్జి అధికారి, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ షఫీ ఉద్దీన్ ను ఆదేశించారు. గ్రామంలోని కొన్ని ఇళ్లకు మిషన్ భగీరథ తాగునీరు రావడంలేదని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,గ్రామం మొత్తాన్ని తిరిగి తాగునీటిని తనిఖీచేయాలని,తాగునీరు రాని ఇళ్లకు తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా స్ప్రే చేయించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు.ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఉండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ఆచారి జయశంకర్ జయంతి ఎందుకు జరుపుకుంటున్నామని..? ఆచార్య జయశంకర్ ఎవరని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కేవలం 15 మంది విద్యార్థులు మాత్రమే ఉండడం పట్ల విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు ఇల్లిల్లు తిరిగి తీసుకురావాలని సూచించారు.పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి అక్కడ పిల్లల సంఖ్య,పిల్లలకు పెడుతున్న ఆహారం వివరాలను,అదేవిధంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు.జూలైలో ఎన్ని కాన్పులు అయ్యాయని? ఈ నెలలో ఎంత మంది కాన్పుకు ఉన్నారని పక్కనే ఉన్న ఆశ కార్యకర్త ద్వారా అడిగి తెలుసుకున్నారు.గత నెల 3 ప్రసవాలు కాగా,ఈనెలలో ఒకరు ఉన్నారని ఆశ తెలిపారు.గత నెలలో ఇద్దరు ప్రైవేట్ ఆసుపత్రికి ప్రసవానికి వెళ్లగా,ఒకరు మాత్రమే ప్రభుత్వాసుపత్రికి వచ్చారని ఆశ తెలుపగా, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సరిగా పరీక్షించరని,అక్కడున్న మహిళలు ప్రభుత్వ ఆసుపత్రులపై అప నమ్మకం వెలిబుచ్చగా ఇందుకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రులలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని,గతంలో లాగా లేవని,కాన్పుల కోసం ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే డబ్బు ఖర్చుతో పాటు,ఆపరేషన్ వల్ల ఆరోగ్యం పాడవుతుందని, సాధారణ ప్రసవాలు జరిపేందుకే కృషి చేయాలని, ప్రభుత్వాసుపత్రిలో ఎలాంటి డబ్బు ఖర్చు లేకుండా,సౌకర్యాలన్ని కల్పిస్తున్నామని,అందువల్ల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులు సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఉదాహరణకు 100 ప్రసవాలు జరిగితే అందులో 65 ప్రసవాలు ఆపరేషన్ల ద్వారా జరిగితే,35 మాత్రమే సాధారణ ప్రసవాలు అవుతున్నా యని, ఇందుకు కారణం ఇప్పటి తరం నొప్పులు భరించలేకపోవడం, ఓపిక లేకపోవడం, తల్లిదండ్రులు సైతం పిల్లలు ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశంతో సిజేరియన్ చేయిస్తు న్నారని, పూర్వకాలంలో అన్ని సాధారణ ప్రసవాలు జరిగేవని,అలాంటిది ఇప్పుడు డబ్బులు ఖర్చు పెట్టి మరి ఆపరేషన్లు చేయిస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గొల్లగూడ 2 రిజర్వ్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును తనిఖీ చేసి అక్కడ మొక్కల పెంపకాన్ని,పార్కును పరిశీలించారు.పట్టణ పార్కును మరింతగా తీర్చిదిద్దేందుకు గాను ప్రత్యేకించి గడ్డి తీయడం,బెంచిలు ఏర్పాటు చేయడం,బోర్డ్ ఏర్పాటు, ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి వి.సుధాకర్ రెడ్డిని ఆదేశించారు.ఇందుకు అవసరమైతే నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. నల్గొండ ఆర్డీ ఓ రవి,తదితరులు ఉన్నారు.

తెలంగాణ కోసం పోరాడిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్

కలెక్టర్ సి నారాయణరెడ్డి

నల్గొండ బ్యూరో,ఆగస్టు 6,(జనం సాక్షి) తెలంగాణ ఏర్పడితే ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన మహానుభావుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ రని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్నే అంకితం చేశారని కలెక్టర్ అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో,అంతకు ముందు జరిగిన నాన్ ముల్కీ ఉద్యమంలోనూ ఆయన ఎంతో కృషి చేశారని, ముఖ్యంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు తన రచనల ద్వారా తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో తనదైన శైలిలో కృషి చేశారని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర,అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్,డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి,హౌసింగ్ పీడీ రాజ్ కుమార్ డీఎస్ఓ వెంకటేశ్వర్లు,కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్ తదితరులు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

కమ్యూనిస్టు కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా ఉండాలి

- దేశంలో మోడిది బ్లాక్మెయిల్ రాజకీయం
- ప్రతిపక్షాలు, ప్రజలను గౌరవించని వారు ఇళ్లకే పరిమితమయ్యారు
- రౌడీయిజం, అవినీతి, అహంభావం పెరిగితే పతనం తప్పదు
- దేశానికి కమ్యూనిస్టుల అవసరాన్ని అంతా గుర్తిస్తున్నారు..
- సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె నారాయణ

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (జూలై 6) జనంసాక్షి : కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా విలసిల్లాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ అన్నారు. చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయాన్ని (రజబ్ అలి భవన్)మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఎగురవేశారు. ఇందులో భాగంగా రజబ్ అలి భవన్ కార్యదర్శి కార్యాలయన్ని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, చంద్ర సత్యం సమావేశ మందిరాన్ని ఏఐటియూసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియ్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ రజబ్ అలీ కాలం నాటి రాజకీయాలకు, ప్రస్తుత రాజకీయాలకు ఎంతో వ్యత్యాసం ఉందనీ, పవిత్రమైన రాజకీయాలు నేడు అపహాస్యం పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్రమోడి బ్లాక్మెయిల్ రాజకీయాలకు తెరలేపారని, బెదిరింపులకు పాల్పడుతూ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. మొన్న ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని ప్రగల్భాలు పలికిన బిజేపికి కేవలం 240సీట్లే వచ్చాయని, ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సంఖ్యా బలం లేకున్నప్పటికీ ఏపిలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబుతో, బిహార్ లో నితీష్ కుమార్ తో జతకట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లాల కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శీతారామయ్య, కే రాజుమార్లు మాట్లాడగా. సిహెచ్ మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, నరాటి ప్రసాద్, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, పూర్ణచంద్రరావు, ఏ సాయిబాబు, బి కేశవరావు, కంజర్ల జమలయ్య, భానోత్ గోవింద్, పోలమూరి శ్రీనివాస్, వి. పద్మజ, కే రత్నకుమారి, ఉదయ్ భాస్కర్, ధనలక్ష్మీ, గెద్దాడి నగేష్, దీటి లక్ష్మీ పతి, బండి నాగేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, సుధాకర్, ఫహీమ్, చంద్ర పూర్ణ, చంద్ర మధు, విజయలక్ష్మీ, వివిధ పార్టీల నాయకులు ఎంవి చౌదరి, నాగ సీతారాములు, కనగాల అనంతరాములు, పౌలు, కూసపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్ఛదనంను విజయవంతం

ప్రైదే ప్రైదే ను పెద్దఎత్తున చేపట్టాలి : కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ బ్యూరో,ఆగస్టు6,(జనంసాక్షి): స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ దనం-పచ్చదనం పై మంగళవారం అయన జిల్లా,మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ మార్గనిర్దేశాల ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలని, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని,పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించాలని,మురికి కాలువలను శుభ్రం చేయాలని,రహదారులపై వాన నీరు నిల్వ ఉండ కుండా గుంతలన్నీ పూడ్చివేయాలని ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పల్లె ప్రకృతి వనాలు,బృహత్ పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, సంపద వనాలు,రహదారులకు ఇరు వైపులా, పాఠశాలలు ,అన్ని ప్రభుత్వ సంస్థలలో మొక్కలు నాటాలని, నూటికి నూరు శాతం మొక్కలు నాటాలని, అలాగే వనమహోత్సవం కింద నిర్దేశిం చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.వీధి కుక్కల నియంత్రణ లో భాగంగా ప్రతి డివిజన్ కు ఒక ఎనిమల్ బర్త్ కంట్రోల్ ను ఏర్పాటు చేస్తామన 3 నెలల్లో జిల్లాల్లోని కుక్కలకు స్టెరిలైజేషన్ చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 16 పురాతన దేవాలయాలు, కట్టడాలను గుర్తించడం జరిగిందని, ఉపాధి హామీ పథకం కింద వాటన్నిటిని శుభ్రం చేయించాలని అన్నారు.అన్ని మున్సిపాలిటీ లలో ఈ నెల15 తర్వాత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నామని,ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని,ఒకవేళ 15 తర్వాత ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని వినియోగించి నట్లయితే జరిమానా విధిస్తామనే విషయాన్ని తెలియజేయాలని చెప్పారు. గ్రామపంచాయతీలలో సైతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా అవగాహన కల్పించా లని ఆయన సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, డిఆర్డిఓ నాగిరెడ్డి,డిపిఓ మురళి, మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు ,ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

పసిడి పరుగుకు కళ్లెం

● రూ.8,700 తగ్గిన గోల్డ్ రేటు..

హైదరాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) : పసిడి ధరలు మంగళవారం భారీగా తగ్గాయి. గడచిన రెండు రోజులుగా స్తబ్ధుగా కొనసాగిన గోల్డ్ రేటు నేడు తగ్గటం భారతీయ కొనుగోలుదారులకు పెద్ద ఊరటగా నిలిచింది. 22 క్యారెట్ల పసిడి ధరలు నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు ఏకంగా రూ.8,700 పతనాన్ని చూసింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో తగ్గిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.6400, ముంబైలో రూ.6390, దిల్లీలో రూ.6405, కలకత్తాలో రూ.6390, బెంగళూరులో రూ.6390, కేరళలో రూ.6390, వడోదరలో రూ.6395, జైపూరులో రూ.6405, లక్నోలో రూ.6405, నాశిక్ లో రూ.6393, అయోధ్యలో రూ.6405, బళ్లారిలో రూ.6390, నోయిడాలో రూ.6405, గురుగ్రాములో రూ.6405 వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి.

ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు నేడు రూ.8,000 క్షీణతను నమోదు చేసింది. దేశంలోని ప్రధాన నగరాల్లో తగ్గిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.6982, ముంబైలో రూ.6971, దిల్లీలో రూ.6405, కలకత్తాలో రూ.6971, బెంగళూరులో రూ.6971, కేరళలో రూ.6971, వడోదరలో రూ.6976, జైపూరులో రూ.6986, లక్నోలో రూ.6986, నాశిక్‌లో రూ.6974, అయోధ్యలో రూ.6986, బళ్లారిలో రూ.6971, నోయిడాలో రూ.6986, గురుగ్రాములో రూ.6986గా విక్రయాలు జరుగుతున్నాయి.

ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6390గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.6971 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.3,200 తగ్గి రూ.87,500 వద్ద విక్రయాలు కొనసాగుతున్నాయి.



కీలక రంగాల్లో ఆదానీ పెట్టుబడులు

● డ్రాగన్‌కు ఆధిపత్యానికి సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6 (జనంసాక్షి) : గడచిన దశాబ్దకాలంగా అదానీ గ్రూప్ దేశంలోని వివిధ కీలక రంగాల్లో వేగంగా విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో ఇండియాకు కీలకమైన రంగాలు, దేశాల్లో సైతం గౌతమ్ అదానీ తన వ్యూహాత్మక పెట్టుబడులను కొనసాగిస్తున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. గౌతమ్ అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ తన వ్యాపారాన్ని దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో అదానీ పోర్ట్స్ మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, ఆగ్నేయాసియాలో మరిన్ని ఓడరేవులను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తోంది. అదానీ గ్రూప్ పోర్ట్స్ వ్యాపార విస్తరణ చర్య భారత్‌ను వ్యాపార కేంద్రంగా మార్చడంతో పాటు.. చైనా ఆధిపత్యానికి సవాలు విసురుతుంది.

పేలవమైన షిప్పింగ్ కనెక్టివిటీ కారణంగా భారతదేశ సముద్ర వాణిజ్యం సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల్లో ఉన్న అవాకాశాలను అందిపుచ్చుకోవాలని సౌత్-మిడిల్ ఈస్ట్‌లలో అదానీ పోర్ట్స్ నిర్ణయించింది. అలాగే మార్కెట్ క్యాప్ పరంగా అదానీ పోర్ట్స్ ప్రపంచంలోనే అతిపెద్ద లాజిస్టిక్స్ ఆపరేటర్. కంటైనర్ ట్రాఫిక్ పరంగా ప్రపంచంలో చైనా తర్వాత రెండవ స్థానంలో కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో తూర్పు నుంచి పడమర వరకు మొత్తం సరఫరా గొలుసులో భారతదేశాన్ని కేంద్ర బిందువుగా మార్చడానికి తాము కృషి చేస్తున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ స్పష్టం చేశారు.

అదానీ గ్రూప్ తన వృద్ధి ప్రణాళికలను వేగంగా పునరుద్ధరిస్తున్న సమయంలో ఈ కొనుగోలు డ్రైవ్ వచ్చింది. గత ఏడాది కాలంగా అదానీ పోర్ట్స్ తన వ్యాపారాన్ని నిరంతరం విస్తరిస్తోంది. డా నాంగ్‌లో గ్రీన్‌ఫీల్డ్ అభివృద్ధికి వియత్నామీస్ ప్రభుత్వం నుంచి అదానీ పోర్ట్స్ ఇప్పటికే "సూత్రప్రాయంగా ఆమోదం" పొందింది. దీని విలువ 2 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. దీనికి తోడు ఇజ్రాయెల్‌లోని హైఫా, శ్రీలంకలోని కొలంబో, టాంజానియాలోని దార్ ఎస్ సలామ్ ఓడరేవులను కూడా అదానీ గ్రూప్ స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.

ఉదయం ఎగిసి.. సాయంత్రానికి ముగిసి..

● నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, ఆగస్టు 6 (జనంసాక్షి) : ఉదయం టోక్యో మార్కెట్లు తిరిగి పుంజుకోవటంతో దానికి అనుగుణంగా భారతీయ స్టాక్ మార్కెట్లు సైతం భారీ పెరుగుదలను చూశాయి. అయితే చివరికి లాభాలు ఆవిరై కీలక బెంచ్ మార్క్ సూచీలు నష్టాల్లో తమ ప్రయాణాన్ని ముగించాయి. వాస్తవానికి ఓలటాలిటీ మార్కెట్లను నష్టాల్లోకి నెట్టింది. మార్కెట్ క్లోజింగ్ సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 166 పాయింట్లు కోల్పోగా, మరో కీలక సూచీ నిఫ్టీ 63 పాయింట్ల నష్టంలో ముగిసింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 344 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 342 పాయింట్ల పతనాన్ని చూసింది. అలాగే బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున నష్టపోయాయి. మంగళవారం నాడు డాలర్‌కు 83.95 వద్ద సరికొత్త రికార్డు స్థాయి వద్ద ముగిసింది. సెక్టార్ల వారీగా పనితీరును గమనిస్తే నేడు ఆటో, బ్యాంక్, ఆయిల్ అండ్ గ్యాస్ 0.5 శాతం చొప్పున క్షీణించగా.. ఐటీ, మెటల్, రియాల్టీ రంగాల్లోని కంపెనీల షేర్లు 0.3-0.8 శాతం చొప్పున పెరిగాయి.

ఎన్ఈఎస్ఈలో బ్రిటానియా, జేఎస్డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఎల్ టి, హిందుస్థాన్ యూనీలివర్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, సిప్లా, అదానీ ఎంటర్ ప్రైజెస్, గ్రాసిమ్, ఎల్ టీఐఎమ్, విప్రో, టాటా స్టీల్, రిలయన్స్, ఎన్టీపీసీ, టీసీఎస్, అదానీ పోర్ట్స్, ఐటీసీ, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హీరో మోటార్స్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో హెచ్డీఎఫ్సీ లైఫ్, ఎస్బీఐ లైఫ్, బీపీసీఎల్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్బీఐ, ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోల్ ఇండియా, టైటాన్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, సన్ ఫార్మా, ఇండస్ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఆటో, కోటక్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్ గ్రిడ్ కంపెనీల షేర్లు టాప్ లూజర్లుగా చివరికి నిలిచాయి.

మరోమారు అస్వస్థతకు గురైన అద్వానీ

● ఆస్పత్రికి తరలించి చికిత్స

న్యూఢిల్లీ, ఆగస్ట్6 (జనంసాక్షి) : భాజపా సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆద్వాణీ మరోమారు అనారోగ్యానికి గురయ్యారు. మంగళవారం ఆయనను దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్చినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. 96 ఏళ్ల ఆద్వాణీ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. జూన్ చివర్లో కూడా ఆయన అస్వస్థతకు గురవడంతో ఎయిమ్స్‌లో చేర్చారు. యూరాలజీ వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. ఆ తర్వాత జులై మొదటివారంలో మరోసారి అనారోగ్యానికి గురవడంతో అపోలో ఆసుపత్రిలో రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీలో జన్మించిన ఆద్వాణీ సుదీర్ఘకాలం పాటు భాజపాలో పనిచేసి రాజకీయ కురువృద్ధుడిగా పేరుగాంచారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం 'భారతరత్న'తో సత్కరించిన సంగతి తెలిసిందే.

పడుగు పేకల దుఃఖానికి ముగింపేది?

● మారిన యంత్రం- మారని సిరిసిల్ల నేతన్నల బతుకులు

● నేడు జాతీయ చేనేత దినోత్సవం

రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఆగస్టు 6, (జనంసాక్షి) : చేనేత వృత్తిదారులకు సంబంధించి ఒక కథన ప్రాచుర్యంలో ఉంటుంది. సాక్షాత్తు దేవుడే ఇంటికి అతిథిగా వచ్చిన ఏదో ఒక పని చెబుతారని నేతన్నల అలుపు లేని జీవనం గురించి చెబుతుంటారు. సంక్షోభం లో కూరుకొని పోయిన సిరిసిల్ల చేనేత వృత్తిదారుల జీవనం పై జాతీయ చేనేత దినోత్సవం జనం సాక్షి"సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక కథనం. జాతీయస్థాయిలో చేనేత రంగానికి సంబంధించిన విభిన్న పరిణామాలు గమనంలో ఉంచుకోవాలి. దేశంలో అనేకచోట్ల చేనేతకు మర నేతకు మధ్య ఘర్షణ పూరిత వాతావరణం కనిపిస్తుంది. కాకపోతే తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల దీనికి మినహాయింపు. 1980 తర్వాత చేనేత ఆదరణ కరువై న పరిస్థితుల్లో అనేకమంది కుటుంబాలతో సహా గుజరాత్, మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలకు వలసలు పోతున్న పరిస్థితి. క్రమక్రమంగా ఈ వలసలు కొత్త పరిణామాన్ని తీసుకొచ్చాయి. చేనేత నుండి పలస వెళ్లిన నేతన్నలు ఇతర రాష్ట్రాల నుంచి మరనేతను ఇక్కడికి తీసుకొచ్చారు. చేతి మగ్గం చప్పుళ్ళు క్రమక్రమంగా కనుమరుగాయ్యే దిశకు చేరుకున్నాయి. చేనేత వృత్తి నుంచి మరుమగ్గాల ప్రస్థానం ప్రారంభం కావడం సిరిసిల్లకే ప్రత్యేకం. కొత్తగా ప్రారంభమైన ఈ స్థితి నుంచి కాటన్ వస్త్ర పరిశ్రమ పురుడోసుకుంది. సంఖ్య నుంచి మొదలై సుమారు పదివేల వరకు మర మగ్గాలపై కాటన్ ఉత్పత్తులు జరుగుతుండేదవి. వీటికి తోడు కాటన్ పరిశ్రమకు అనుబంధంగా సైజింగ్, అద్దకం పరిశ్రమలు రావడం వేగంగా మారిపోతున్న పరిణామాల మధ్య 1990 వరకు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నేతన్నలుకు కొంత మేరకు స్వయంకృషితో రాణిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. 1990 అనంతర కాలంలో కొత్తగా వచ్చిన పాలిస్టర్ ఉత్పత్తులు క్రమక్రమంగా కాటన్ వస్త్ర పరిశ్రమలు కోలుకోలేని దెబ్బ కొట్టాయి. పోటీ ప్రపంచంలో నిలబడలేక కాటన్ వస్త్ర పరిశ్రమ 5వేల మగ్గాలకు తగ్గిపోయి చతికిల పడితే పాలిస్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తూ పోయింది. పాలిస్టర్ ఉత్పత్తులు ప్రారంభమైన మొదట్లోనే సంవత్సరం పొడుగుతూ పనిలేని పరిస్థితి తీసుకు వచ్చింది. అట్లా ఉపాధి కరువై నేత కార్మికుల ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు రోజురోజుకు పెరుగుతూ పోయాయి. రెండు దశాబ్దాల పరిణామ క్రమంలో కాటన్ ఉనికిని కోల్పోతున్న పరిస్థితి. పాలిస్టర్ హైదరాబాద్ మార్కెట్ కేంద్రంగా చేసుకొని సాగుతూ పోయింది. సుమారు 30 వేల పైగా విస్తరించిన మరమగ్గాల పరిశ్రమ ఎన్నో సంక్షోభాలను ఎదురీదుతూ వచ్చింది. 2014 అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొత్త దిశగా ప్రయాణం మొదలైంది. సాక్షాత్తు చేనేత జౌళి శాఖ మంత్రిగా సిరిసిల్ల నుంచి ప్రాతిద్య వహించిన కేటీఆర్ ఉండడం బడ్జెట్లో కేటాయింపులు పెంచడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వడం కొత్త పరిణామనే చెప్పాలి. దశాబ్ద కాలంలో జరిగిన పరిణామాలు చివరకు పరిశ్రమను ఎటువైపు తీసుకుపోయారు సిరిసిల్ల నేతన్నలను తోలుస్తున్న ప్రశ్న.బతుకమ్మ చీరల ఆర్డర్ పైనే ఆధారపడ్డ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ క్రమంగా తనకున్న కొద్దిపాటి హైదరాబాద్ మార్కెట్ కూడా కోల్పోవాల్సి వచ్చింది. ఈమధ్య జరిగిన పరిణామాల్లోని కొంతమేరకు చిన్న మధ్యతరగతి పారిశ్రామికులు పూర్తిగా పరిశ్రమకు దూరమై పెద్ద పెద్ద పారిశ్రామికుల చేతుల్లోని ఎక్కువ మరమగ్గాలు ఉన్న పరిస్థితి సిరిసిల్లాలో చోటు చేసుకోవడం గమనించవచ్చు. ప్రస్తుతానికి రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెబుతోంది. గడిచిపోయిన కాలమంతా పడుగు పేకల మధ్య తడిగారని కన్నీటి దుఃఖమే సిరిసిల్ల మోసింది.

సంక్షోభాలకే కాదు.. 'కళ'లోను అద్భుతాలే...

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఎప్పుడు సంక్షోభాలు, కన్నీటి వ్యథ లే కాదు. ప్రపంచానికి చేనేత "కళ" లో ఎన్నో అద్భుతాలను పరిచయం చేసింది. చేతిమగ్గంపై అనేక అద్భుతాలను సృష్టించి అగ్గిపెట్టెలో అమీరే చీరతోపాటు, మగ్గంపై ఒలంపిక్స్ పథకాన్ని ఆవిష్కరించిన కళాకారుడు నల్ల పరంధాములు సిరిసిల్లకు చెందినవారే. సోలాపూర్ కేంద్రంగా చేతిమగ్గంపై అపురూప చిత్రాలు నేస్తున్న కళాకారుడు కూరపాటి శ్రీనివాస్ సిరిసిల్ల కు చెందినవారే కావడం పలస జీవనంలోనూ అనేక అద్భుతాలను చేనేత లో ఆయన అందించారు. సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు అందుకున్న సిరిసిల్ల ప్రతానికి చెందిన చేనేత కళాకారులు వెల్ది హరిప్రసాద్ సిరిసిల్లకు చెందినవారు. సూక్ష్మ కళారూపాలతో పాటు చేనేతలో ఆయన అనేక కళారూపాలను ఆవిష్కరించారు. చేనేతలో చెరగని ముద్ర వేశారు.

వారణాసిలో కుప్పకూలిన రెండిళ్లు

● ఓ మహిళ మృతి..శిథిలాల కింద మరో ఏడుగురు

వారణాసి, ఆగస్ట్6 (జనంసాక్షి) : ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ ఆలయం సమీపంలో మంగళవారం ఉదయం రెండు ఇళ్లు కూలిపోయాయి. ఈ ఘటనలో ఓ మహిళ మృతి చెందగా.. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్), వైద్యులు, డాగ్ స్క్వాడ్‌తో కూడిన బందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న 8 మందిని బయటకు తీశారు. తెల్లవారుజామున 3గంటలకు ఒక ఇళ్లు కూలిపోగా..ఆ వెంటనే దాని పక్కనున్న మరో ఇళ్లు కుప్పకూలినట్టు స్థానికులు తెలిపారు. ప్రమాదం తర్వాత మైదాగిన్, గొదౌలియా నుంచి కాశీ విశ్వనాథ ఆలయానికి వెళ్లే రహదారిని మూసివేశారు. నగరంలో భారీ వర్షం కారణంగానే ఇళ్లు కూలిపోయాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై సీఎం యోగీ ఆధిత్య నాథ్ స్పందించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో నేలమట్టం అయ్యాయి. ఇళ్లు కూలిపోయామని సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. సహాయక చర్యల్లో ఆరోగ్యశాఖ, డాగ్ స్క్వాడ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నాయి. చౌక్ పోలీస్ స్టేషన్ ఏరియాలో గల ఖొవా గలిలో ఉన్న రెండు గృహాలు ఒక్కసారిగా కూలిపోయాయి. అర్ధరాత్రి సమయం కావడంతో ఇళ్లలో ఉన్నవారు గాఢ నిద్రలో ఉన్నారు. శిథిలాల కింద ఎనిమిది మంది చిక్కుకున్నారని ప్రాథమికంగా అధికారులు వివరించారు. వారిలో ఓ పోలీసు కానిస్టేబుల్ కూడా ఉన్నారు. ముగ్గురిని శిథిలాల నుంచి బయటకు తీశారు. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మరో ఐదుగురు శిథిలాల కింద ఉన్నారు. వారిని వెలికితీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంకా ఎవరైనా చిక్కుకొని ఉన్నారా అని పరిశీలిస్తున్నారు. ఇళ్లు కూలిపోవడానికి గల కారణాలు తెలియరాలేదు.

ఎస్సీ వర్గీకరణ తీర్పు దారుణం

● దేశ సమగ్రతకు విరుద్ధంగా తీర్పు

● మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ ఆగ్రహం

న్యూఢిల్లీ, ఆగస్ట్ 6 (జనంసాక్షి) : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ తప్పు పట్టారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యంగ విరుద్ధమని, దేశ సమగ్రతకు విరుద్ధంగా సుప్రీం కోర్టు తీర్పు ఉందని చింతా మోహన్ విమర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీం తీర్పు భారత అఖండతను దెబ్బతీసేలా ఉందని, దేశ పౌరుడిగా ధర్మాసనం తీర్పును వ్యతిరేకిస్తున్నానని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు దేశం పేదరికం, కులాల గురించి తెలుసా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో ఉన్న న్యాయమూర్తులు సంపన్నులని, వారు పేద వర్గాల గురించి తీర్పు ఇస్తారా అని చింతా మోహన్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎప్పుడన్న దళిత వాడల్లో తిరిగారా అని నిలదీశారు. ఎస్సీ వర్గీకరణపై న్యాయస్థానం అనాలోచిత, తల తిక్క తీర్పు ఇచ్చిందన్నారు. దేశంలో వెయ్యి ఉపకులాలు ఉన్నాయని.. ఎలా వర్గీకరణ చేస్తారని అన్నారు. వర్గీకరణపై కమిషన్ వేయాలని, కేంద్ర ప్రభుత్వానికి.. రాష్ట్రాలకు తలకాయ లేదని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపికలో క్రిమిలేయర్ ఉందా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీలు ఉంటే.. అందులో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉండేది ఐదుగురేనా?.. మిగిలినవారు ఉత్తర భారత దేశం నుంచి వస్తారా? అని చింతా మోహన్ ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఐదుగురు న్యాయమూర్తులు ఉన్నారని, ఢిల్లీ, ముంబై నుంచి 10 మంది న్యాయమూర్తులు ఉంటారా? అన్నారు. ఇది క్రిమిలేయరా ఇక్కడ వర్గీకరణ ఉందన్నారు. దేశ సమైక్యతను దెబ్బతీసేవిధంగా ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.

చీరాలలో నేడు జాతీయ చేనేత దినోత్సవం

● ముఖ్య అతిథిగా వస్తున్న సిఎం చంద్రబాబు

బాపట్ల, ఆగస్ట్6 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం చీరాలలో పర్యటించనున్నారు. ఈ మేరకు చంద్రబాబు పర్యటన షెడ్యూల్ ఖరారైంది. చంద్రబాబు పర్యటన వివరాలను సీఎంఓ ప్రకటించింది. జాండ్రపేట హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. సభా ప్రాంగాణాన్ని చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే కొండయ్య యాదవ్ పరిశీలించారు. మధ్యాహ్నం 3 గంటలకు జాండ్రపేటకు సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. నేతన్నలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ముఖ్యమంత్రి వస్తుంటడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

డివిజన్ల అభివృద్ధికి రమేష్‌నగర్ సెంటర్‌లో శంకుస్థాపన..

- సంవత్సర కాలంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..
- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్..

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 44వ డివిజన్ రమేశ్‌నగర్ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ప్రత్యేక అభివృద్ధి నిధులతో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి కొబ్బరికాయకొట్టి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రూ.80లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ఎస్‌డిఎఫ్, డిఎంఎస్‌టిసిఎస్‌ఆర్ నిధులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించామని ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ అన్నారు.రానున్న రోజులలో పూర్తిస్థాయిలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని, అదేవిధంగా రామగుండంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని, ఇతర పార్టీ నాయకులు అభివృద్ధి చూడలేక ప్రజలను తప్పుదారి చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ప్రజలు మనిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక నిందలు వేస్తే ప్రజలు ఊరుకోరని ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాధనే జీవితలక్ష్యంగా బతికిన జయశంకర్..

- జయశంకర్ అడుగుజాడల్లోనే కేసీఆర్ తెలంగాణ సాధించారు..
- మాజీ శాసనసభ్యులు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు చందర్..

గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణ సాధనే జీవితలక్ష్యంగా బతికిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం చందర్ మాట్లాడుతూ జీవితమంతా ఒకే ఎజెండాతో జీవించారని, తెలంగాణ రాష్ట్రం కోసం జయశంకర్ పరితపించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కేసీఆర్‌తో సాధ్యమవుతుందని జయశంకర్ భావించారని, కేసీఆర్ నాయకత్వం యావత్తు తెలంగాణ ప్రజలందరిని ఒకతాటిపై తీసుకువచ్చి స్వరాష్ట్రాన్ని సాధించారన్నారు.10ఏళ్లు కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాదె అంజలి, పాముకుంట్ల భాస్కర్,నాయకులు వడ్డెపల్లి శంకర్, నారాయణదాసు మారుతి, చల్లగురుగుల మొగిళి, బొడ్డు రవీందర్, పిల్లి రమేష్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, తోకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్.. 91వ జయంతి వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి): ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనీ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. తెలంగా తెలంగాణ ఉద్యమం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు చురుకుగా పాల్గొనాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ , బీసీ వెల్ఫేర్ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి): తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో వారికి ఘనంగా నివాళులు అర్పించారు. పుట్టుక నీది చావు నీది నడుమ జీవితమంతా తెలంగాణది అనే నినాదాన్ని నమ్మి ఆచరించిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని చదువుకునే రోజుల్లోనే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని, తెలంగాణప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించిన ధీరోధాత్తుడని 1954 లొనే మొదటి ఎస్ఆర్సి ముందు ధైర్యంగా తన వాదనలను వినిపించిన ధీరశాలన్నారు. తెలంగాణా ప్రాంత సమస్యల గురించి రాసిన ఆర్టికల్స్ సారాంశాన్నే మూలాధారంగా చేసుకుని 610 జీవో రూపుదిద్దుకోవడం, 2009 డిసంబర్ 9 నాడు అప్పటి కేంద్ర హెూంశాఖామంత్రి చిదంబరం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రకటనలోని ప్రతిపలుకూ ఆచార్య జయశంకర్ స్వయంగా తయారుచేసిన డ్రాఫ్ట్ అవడం కీర్తికి ప్రతీకలు, తెలంగాణా ఆవశ్యకత గురించి తెలంగాణాలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఎన్నో అద్భుతప్రసంగాలు చేసి ఉద్యమానికి ఊపిరిలూదిన శక్తి వారిదని వేదిక ఏదైనా సందర్భం ఏదైనా తన తెలంగాణ సిద్ధాంతకర్త , మార్గదర్శకుడుగా నిలిచిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అన్నారు.

టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదినం సందర్భంగా మూగ బధిర విద్యార్థులకు అన్నదానం

మంగళవారం రోజు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదిన సందర్భంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మూగ బధిర విద్యార్థులకు అన్నదాన కార్యక్రమము చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ జిల్లా అధ్యక్ష , కార్యదర్శిలు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణరావు , రాష్ట్ర నాయకులు హరికృష్ణ , రాగి శ్రీను, జిల్లా నాయకులు

రవీందర్ రెడ్డి, ఒంటెల ప్రసాద్ రెడ్డి, ఎన్ టిపిఎ రాష్ట్ర అధ్యక్షులు వేంకటేశ్వర రావు, తిమ్మాపూర్ అధ్యక్ష కార్యదర్శులు పోలు కిషన్, అంబటి నాగరాజు, కోశాధికారి పుప్పాల అశోక్ రెడ్డి, కయ్యం శ్రీను, అజ్జర్, పత్తెం శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే కాంతారావు

కామారెడ్డి జుక్కల్ ఆగస్టు 06 (జనంసాక్షి) : ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. మంగళవారం నాడు ప్రజాదర్బార్ లో వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో అన్ని వర్గాలనూ ఆదుకునేందుకు తమ ప్రభుత్వం ఎన్నడూ ముందుంటుందని, రానున్న కాలంలో ఏ కష్టం వచ్చినా తోడుండేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య చికిత్సల నిమిత్తం సీఎం రేవంత్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ కింద నిధులు మంజూరు చేస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవన్, సాయిలు, స్వరూప మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ గడ్డపై ఓ బీసీల నిరసన

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి): మంగళవారం రోజు దేశ రాజధాని ఓబిసి సమస్యలపై బీసీల రాజ్యాధికార కోసం నిరసన ధర్నా కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు పెద్దలు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుండి ఓ బీసీలు తరలివచ్చి డిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గుజ సత్యం కు, గుజ కృష్ణ కు గువ్వల భరత్ కు రాజ్ కుమార్ కు నాతోటి ఢిల్లీకి వచ్చిన సహకారం బీసీ నాయకులకు, మహిళా నాయకురాలకు, బీసీ వందనాలు. ఆర్ కృష్ణ అన్న నాయకత్వం వర్ధిల్లాలని ఆది మల్లేశం పటేల్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తెలిపారు.

ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయం ముందు జిల్లా బీసీ నాయకుల ధర్నా

దేశంలో బీసీ కుల గణన చేపట్టాలని ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయము కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకయ్య గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే బీసీ కుల గణన చేపడుతామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఊసే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కుల గణన చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్, నాయకులు బోనేల భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

దద్దరిల్లిన బీసీల మహాధర్నా

బీసీ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో మంగళవారం రోజు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ మహాధర్నా కార్యక్రమానికి బీసీ సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.బిసి యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ దేశంలో దాదాపు 2641 బీసీ కులాలు ఉంటే స్వతంత్రం వచ్చిన తర్వాత ఈ 77 సంవత్సరాల లో కేవలం 65 కులాలకు చెందిన వారు మాత్రమే పార్లమెంటు, అసెంబ్లీలో అడుగు పెట్టారంటే బీసీలు ఎంత వెనుకబాటుతనంలో ఉన్నారనేది అర్థం చేసుకోవచ్చన్నారు. దేశ జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలు పార్లమెంట్లో బీసీల బలం 15% కూడా లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. దేశం మొత్తంలో 16 రాష్ట్రాల నుంచి ఒక్క బీసీ సీఎం కూడా లేకపోవడం అత్యంత దారుణం అన్నారు. 10 శాతం జనాభా గల ఉన్నత వర్గాలకు చెందిన రిజర్వేషన్లు దేశ సంపదలో 85, 90 శాతం సంపద వారి చేతుల్లోనే ఉందన్నారు. 56 శాతం ఉన్న బీసీల్లో ఐదు శాతం దేశ సంపద కూడా లేదన్నారు. స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కి ఇప్పటివరకు బీసీ ముఖ్యమంత్రిగా ఇంతవరకు రాజకీయంగా లేకపోవడం దుర్మార్గం అన్నారు. వెంటనే దేశ జనాభాలో ఓ బి సి కులగణనలో జనగణన దేశవ్యాప్తంగా చేయాలని డిమాండ్ చేశారు. 1931లో బ్రిటిష్ వారు జరిపిన జనగణనను ఇప్పటికి కూడా పాటిస్తున్నారు. అన్ని శాఖలకు మంత్రిత్వ శాఖలు ఉంటాయి కానీ దేశంలో 56%శాతానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిత్వ శాఖ లేకపోవడం విడ్డూరం అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... జనగణనలో కులగనను వెంటనే చేసి తెలంగాణ రాష్ట్రంలో 42% శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థలను నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బీసీలు ఇప్పటికైనా మేల్కొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయకపోతే భావితరాల వాళ్లు కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ మహాధర్నలో కరీంనగర్ జిల్లా నుంచి బీసీ సంక్షేమ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప, బీసీ యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, ఉమ్మడి పెద్దపెల్లి జిల్లా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్, బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున కరీంనగర్ జిల్లా నుంచి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్..

జగిత్యాల్ బ్యూరో, ఆగస్టు 6,(జనంసాక్షి): జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ బి , సత్య ప్రసాద్ అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి పురస్కరించకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి

చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, పి రాంబాబు, (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి, బిసి వెల్ఫేర్ సాయిబాబా, ఎస్సీ వెల్ఫేర్ రాజు కుమార్, డీపీఓ, రఘు వరుణ్, సీపీఓ, పూర్ణచందర్ , ఆర్డిఓ శ్రీనివాస్,కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతురావ్ కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ ఉద్యోగుల బదిలీలు..

17 ఏళ్ల అనంతరం 28 మంది సిబ్బందికి స్థాన చలనం..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనంసాక్షి). రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖలో బదిలీలు చేపట్టిన క్రమంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఉద్యోగులకు స్థాన చలనం కలిగింది. 2007 సంవత్సరంలో రాజన్న ఆలయ ఉద్యోగులు బదిలీ కాగా తిరిగి 17 సంవత్సరాల అనంతరం బదిలీలు జరిగాయి. బదిలీ అయిన ఉద్యోగులు మూడు రోజుల విధుల చేరాలని దేవాదాయ శాఖ కమిషన్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారని ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. బదిలీలు జరిగిన వారిలో ఇద్దరు ఏఈవోలు, 7 గురు సుపరిండెంట్లు, 8 మంది సీనియర్ అసిస్టెంట్లు, పదిమంది జూనియర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ విభాగం డి ఈ ఉన్నారన్నారు. ఆలయ ఈవో తెలిపిన వివరాల ప్రకారం బదిలీ అయిన వారి వివరాలు ఏఈఓ హరికిషన్ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలం, ఏఈఓ ప్రతాప నవీన్ కుమార్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, సూపరిండెంట్లు సిరిగిరి శ్రీరాములు కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం, నటరాజ్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, హరిహర నాథ్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు, లక్ష్మణరావు శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం బాసర, శ్రీనివాస్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట , నాగుల మహేష్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, అరుణ్ కుమార్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం కు బదిలీ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్లు ప్రతాప శ్రీనివాస్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, భూపతి రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు, రాజేందర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, ముదిగంటి రవీందర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, రాజేశ్వర్ జ్ఞాన సరస్వతి దేవస్థానం బాసర, పవన్ కుమార్ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, రమేష్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, సిహెచ్ అశోక్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు, జూనియర్ అసిస్టెంట్లు సిహెచ్ శ్రీనివాస్ శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం బాసర, తిరుపతి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, నగేష్ రాజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, రాజేందర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, శ్రీనివాస్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు, లింగయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట, రవి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు నాంపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు శివరాం సీతారామచంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం రాములు, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు కు బదిలీ అయ్యారు. ఇంజనీర్ విభాగం నుంచి డి రామేశ్వరరావు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్టకు స్థానచలనం కలిగింది. ఇక్కడి నుంచి బదిలీ అయిన సిబ్బందికి అనుగుణంగా ఇతర దేవాలయాల

నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సిబ్బంది వస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేటగిరీ వారీగా సీనియార్టీ ప్రకారం 40 శాతం మంది ఉద్యోగుల బదిలీలు జరిగినట్లు వినోద్ రెడ్డి తెలిపారు.

బదిలీలపై కోర్టుకు వెళ్లనున్న ఉద్యోగులు...?

రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ ధర్మాదాయ శాఖలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలను నిర్వహించింది. బదిలీల అంశంపై పలువురు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించేందుకు చర్చ కొనసాగుతుంది. కాగా బదిలీలకు ముందుగానే పలువురు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను కలిసి బదిలీలు ఆపాలని కోరగా ప్రభుత్వం బదిలీలకే మొగ్గు చూపింది. ఎట్టకేలకు బదిలీలు జరగడంతో ఉద్యోగులు చివరి ప్రయత్నంగా కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది.

భారత్ స్వర్ణం గెలవాలి..!

పాక్ హాకీ దిగ్గజం ఆకాంక్ష

ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టు చరిత్రకు రెండడుగలు దూరంలో ఉంది. 44 ఏండ్లుగా ఊరిస్తున్న పసిడి పతకాన్ని ముద్దాడాలని టీమిండియా పట్టుదలతో ఉంది. మంగళవారం సెమీ ఫైనల్లో జర్మనీతో మర్మన్‌ప్రీత్ సింగ్ సేన అమీతుమీ తేల్చుకోనుంది. కీలకమైన ఈ పోరుకు ముందు పాకిస్థాన్ దిగ్గజం హసన్ సర్దార్ భారత జట్టుకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు. ఈసారి తన మద్దతు భారత్‌కే అని, ఇండియా స్వర్ణం గెలవాలని కోరుకుంటున్నానని అన్నాడు. 'భారత జట్టు బలంగా ఉంది. గెలవడం కోసమే వాళ్లు ఆడుతున్నారు. ఇక ఆస్ట్రేలియాపై భారత జట్టు ఆడిన తీరు చూసి ఎంతో ముగ్ధుడిని అయ్యాను. క్రికెట్ అయినా, హాకీ అయినా పాకిస్థాన్ పోటీలో లేదంటే కచ్చితంగా నా మద్దుతు ఇండియాకే. నేను ఇంతవరకూ చూసిన భారత జట్లలో ఇదే అత్యుత్తమం.

యూరోపియన్ జట్లను ఎదుర్కొని ఆటగాళ్లంతా ఎంతో మెరుగయ్యారు. అందుకని ఈసారి భారత జట్టు కచ్చితంగా స్వర్ణం గెలవాలి అని' సర్దార్ ఓ టీవీ ఇంటర్వ్యూలో తెలిపాడు.

పాకిస్థాన్ దిగ్గజం హసన్ సర్దార్

విశ్వ క్రీడల్లో పునఃవైభవం దిశగా అడుగులేస్తున్న భారత హాకీ జట్టు వరుసగా రెండోసారి సెమీస్ చేరింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతక పోరులో జర్మనీని ఓడించి దేశానికి మెడల్ అందించింది. ఈసారి కచ్చితంగా స్వర్ణమే లక్ష్యంగా పెట్టుకున్న టీమిండియా అదరగొడుతోంది. ప్రీ క్వార్టర్స్‌లో ఆస్ట్రేలియాపై 3-2తో గెలిచి 52 ఏండ్ల రికార్డును బ్రేక్ చేసిన భారత్.. అనంతరం క్వార్టర్ ఫైనల్లో బ్రిటన్‌ను షూటౌట్‌లో 4-2తో మట్టికరిపించింది. అయితే సెమీస్‌లో జర్మనీతో మ్యాచ్‌కు డిఫెండర్ అమిత్ రోహిదాస్ అందుబాటులో లేకపోవడం భారత్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. కానీ, బ్రిటన్‌పై అమిత్ రెడ్‌కార్డ్‌తో బయటకు వెళ్లగా 10 మందితోనే ఆడిన హర్మన్‌ప్రీత్ సేన సంచలన విజయం నమోదు చేసింది.

జావెలిన్ త్రో ఫైనల్లో నీరజ్ చోప్రా

మళ్లీ పసిడితో మెరుస్తాడా..?

టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణంతో మెరిసిన నీరజ్ చోప్రా పారిస్‌లోనూ దుమ్మురేపాడు. విశ్వక్రీడల జావెలిన్ త్రో పోటీల్లో వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. మంగళవారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో నీరజ్ ఈటెను 89.34 మీటర్ల దూరం విసిరాడు. తొలి ప్రయత్నంలోనే అంత దూరం బడిసెను విసిరి పతకం వేటలో అడుగు ముందుకేశాడు. చోప్రాకు ఇది కెరీర్‌లోనే రెండో అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. డిఫెండింగ్ చాంపియన్ నీరజ్ చోప్రా ఒలింపిక్స్‌లో మరోసారి అదిరే ప్రదర్శన చేశాడు. నాలుగేండ్ల క్రితం టోక్యోలో (87.58 మీటర్ల) పసిడి పతకంతో ఈ బడిసె వీరుడు చరిత్ర సృష్టించాడు. విశ్వ క్రీడల్లో గోల్డ్ మెడల్ కొల్లగొట్టిన తొలి భారత అథ్లెట్‌గా రికార్డు పుటల్లోకి ఎక్కాడు. ఇప్పుడు పారిస్‌లోనూ నీరజ్ సత్తా చాటాడు. భారత పతకాల సంఖ్య మూడు వద్దే ఆగిపోయన సందర్భంలో కోట్లాది మంది ఆశలను మోస్తున్న అతడు అంచనాలకు తగ్గట్టు రాణించాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 89.34 మీటర్ల దూరం విసిరాడు. దాంతో, ఒలింపిక్స్‌లో వరుసగా రెండోసారి ఫైనల్ బెర్త్ సంపాదించాడు. సాధించాడు.

కేంద్ర ఖజానా నింపుతున్న బీసీసీఐ

ఒకే ఏడాది 2 వేల కోట్ల జీఎస్టీ

ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు అయిన భారత క్రికెట్ నియంత్రణ మండలికి పన్నుల రూపంలో ఖర్చు కూడా భారీగానే ఉంటోంది. ఐపీఎల్ వేలం, మీడియా ప్రసార హక్కుల ద్వారా పెద్ద మొత్తంలో ఆర్జించే బీసీసీఐ భారీగా జీఎస్టీని చెల్లిస్తోంది. ఈ విషయాన్ని తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరీ వెల్లడించారు. ఒక ఏడాది కాలంలో బీసీసీఐ 2వేల కోట్ల జీఎస్టీ కట్టిందని పంకజ్ చెప్పారు. 2023-24 వార్షిక సంవత్సరానికి బీసీసీఐ రూ.2,038.55 కోట్లను గూడ్స్ సర్వీసెస్ టాక్స్ కింద కేంద్రానికి ముట్టజెప్పిందని మంత్రి తెలిపారు. ఐపీఎల్ వంటి క్రీడా కార్యక్రమాలపై 28 శాతం జీఎస్టీ విధిస్తున్నామని పంకజ్ పేర్కొన్నారు. అంతేకాదు ఆదాయపు పన్ను చట్టం 11వ సెక్షన్ కింద బీసీసీఐకి

మినహాయింపులేదని ఆయన ఉభయ సభలకు తెలియజేశారు. పథకాల రూపేణ కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ బీసీసీఐకి ఎలాంటి గ్రాంట్లు ఇవ్వడం లేదని, బీసీసీఐ మీద ప్రత్యక్ష పన్నులు విధించాలనే ఆలోచన లేదని మంత్రి విన్నవించారు. బీసీసీఏ ఓ స్వతంత్ర సంస్థ. తమిళనాడు సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం 1975 ప్రకారం బీసీసీఐ ఏర్పడింది.

నేడే ఆఖరి వన్డే..!

స్పిన్ ఉచ్చును ఛేదిస్తేనే..!

పొట్టి ప్రపంచ కప్ విజేత భారత జట్టుకు శ్రీలంక గడ్డపై కఠిన సవాల్ ఎదురవుతోంది. టీ20 సిరీస్‌ను 3-0తో గెలుపొందిన టీమిండియా వన్డే సిరీస్‌లో లంక స్పిన్నర్ల ధాటికి తేలిపోతోంది. గెలవాల్సిన తొలి వన్డేను టైగా ముగించిన భారత్.. రెండో మ్యాచ్‌లో 32 పరుగుల తేడాతో భారీ ఓటమి మూటగట్టుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ రెండు మ్యాచుల్లో అర్ధ శతకాలతో గట్టి పునాది వేసినా అనూహ్యంగా రెండింటా ఓడడం హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు కోట్లాదిమంది అభిమానులను

సిరీస్ సమం చేయడంపై రోహిత్ సేన దృష్టి పెట్టనుంది. ఒకవేళ మూడో వన్డేలోనూ గెలిస్తే లంక 27 ఏండ్ల తర్వాత భారత్‌పై ద్వైపాక్షిక సిరీస్ కైవసం చేసుకుంటుంది.

కలవరపెడుతోంది. పక్కా స్పిన్ పిచ్‌లను రెడీ చేసిన లంక మూడో వన్డేలో విజయంపై కన్నేయగా..

సూపర్ ఓవర్ మిస్..

కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో తొలి వన్డేలో లంకను 240కి కట్టడి చేసిన భారత్.. ఛేదనలో తడబడింది. రోహిత్ శర్మ 58 పరుగులతో మెరిసినా విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, ఆఖర్లో శివం దూబే దంచడంతో విజయానికి చేరువైంది. అయితే.. అసలంక 48వ ఓవర్లో వరుస బంతుల్లో దూబే, అర్ష్‌దీప్ సింగ్‌లను ఎల్బీగా ఔట్ చేసి భారత్‌కు షాకిచ్చాడు. స్కోర్లు సమం అయినా అంపైర్లు సూపర్ ఓవర్ నిర్వహించలేదు. దాంతో ఆ వన్డే టైగా ముగిసింది. ఇక రెండో మ్యాచ్‌లో భారత జట్టు మరీ దారుణంగా ఓటమి మూటగట్టుకుంది. వనిందు హసరంగ స్థానంలో జట్టులోకి వచ్చిన లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్సే ఏకంగా ఆరుగురు టాపార్డర్ బ్యాటర్లను పెవిలియన్ పంపాడు. మరోవైపు చరిత అలసంక కూడా తిప్పేయడంతో టీమిండియాకు 32 పరుగుల ఓటమి తప్పలేదు. ఇరుజట్ల మధ్య బుధవారం మధ్యాహ్నం 2స30 గంటలకు మూడో వన్డే మొదలవ్వనుంది.

అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయండి

- వన మహోత్సవంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు రూ 11.69 హరిత నిధులు
- రాష్ట్ర అటవి, దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ

వరంగల్,ఆగస్ట్6(జనం సాక్షి):

నగరంలో జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవి, దేవాదాయ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హన్మకొండ రోడ్ల భవసనాల శాఖ అతిథి గృహంలో నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నగర పర్యటనలో ఆదేశించిన అభివృద్ధి పనులు, జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలసి అధికారులతో సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. జిడబ్ల్యు ఎం సి ద్వారా సాధారణ నిధులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, స్మార్ట్ సిటీ మిషన్ కింద 15వ ఫైనాన్స్ తదితర పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు.

కొనసాగుతున్న పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఇంకను పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ సిటీ కింద భద్రకాళి బండ్ వద్దేపల్లి అభివృద్ధి పనులను, నియోజకవర్గానికి ఒకటి చెప్పున 4 స్టేడియాల ఏర్పాటు, రంగ సముద్రం బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులపై మంత్రి సమీక్షిస్తూ వరంగల్ ఆర్టీవో ఆఫీస్ ఖమ్మం రోడ్డు నుండి ఆరేపల్లి వరకు 13 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని దీనికి సంబంధించిన భూ సేకరణ త్వరితంగా చేపట్టి ఐ ఆర్ ఆర్ పనులు పూర్తి చేయాలన్నారు. రూ వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు , అదేవిధంగా కొనసాగుతున్న భద్రకాళి మాడా విధుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు కాళోజి కళాక్షేత్రం పనులు దాదాపు 90% పూర్తయినాయని మిగిలిన పనులు పూర్తి చేసి సెప్టెంబర్ 9న కాళోజీ నారాయణ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చే ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు అటవీ శాఖ ద్వారా రూ 11.69 హరిత నిధులు మంజూరు చేశామని, అందులో వరంగల్ , హన్మకొండ జిల్లాలకు రూ 5.6 కోట్లు, ములుగు జిల్లాకు రూ 6 కోట్లు సమ్మక్క జాతర కు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్వచదనం పచ్చదనం చివరి రోజు ఆగస్టు 9 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలు, విద్యా సంస్థల భాగస్వాములను చేసి అవెన్యూ ప్లాంటేషన్ చేసేలా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత జూన్ మాసంలో వరంగల్ పర్యావరణ సందర్భంగా ఆదేశించిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితులకు టౌన్షిప్ లో సదుపాయాలతో ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్, ఎయిర్పోర్ట్ భూసేకరణ తదితర పనులపై సమీక్షించి వేగంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖడే, బల్దియా ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర,రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజేష్,సిటీ ప్లానర్ వెంకన్న శైలజ, హన్మకొండ, ఆర్డీవోలు రమేష్, కుడా పిఓ అజిత్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినేశ్ ఫోగట్ ఉడుంపట్టు

సెమీస్‌లో భారత రెజ్లర్

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ విశ్వ క్రీడల్లో అదరగొడుతోంది. 16వ రౌండ్‌లో వరల్డ్ నంబర్ 1ను చిత్తు చేసిన వినేశ్ క్వార్టర్స్‌లోనూ జోరు చూపించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. 50 కిలోల విభాగం క్వార్టర్ ఫైనల్లో వినేశ్ ఉడుం పట్టుతో ఉక్రెయిన్ రెజ్లర్ ఒక్సానా లివాచ్‌ను మట్టికరిపించింది. ఆరంభం నుంచి ప్రత్యర్థిని ముప్ప తిప్పలు పెట్టిన భారత రెజ్లర్ 7-5తో గెలుపొంది సెమీస్‌లో అడుగుపెట్టింది. దాంతో, ఇండియాకు కనీసం కాంస్యం ఖరారు చేసింది. ఫైనల్ బెర్తు కోసం ఆమె రాత్రి 10:15 గంటలకు తలపడనుంది.

డీజీపీ చేతుల మీదుగా సీఐ

శ్రీధర్ రెడ్డికి ప్రశంసా పత్రం

కొడంగల్ ఆగస్టు 06(జనం సాక్షి):

సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీధర్ రెడ్డి 2023 సంవత్సరంలో పనిచేస్తున్నప్పుడు ఒక హత్య కేసు చేధించి పరిశోధన అనంతరం ఛార్జ్ షీట్ వెయ్యడం జరిగింది. ఇట్టి కేసులో వదోపవాదాలు విన్న సంగారెడ్డి న్యాయస్థానం నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా దర్యాప్తు చేసిన పస్తుతం కొడంగల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డికి రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ జితేంధర్ రెడ్డి ప్రశాంసా పత్రం ఇచ్చి అభినందించారు.

నియంతలకు కాలం చెల్లక తప్పదు

అవినీతి, అక్రమార్కులను ప్రజలు సహించరు

సిపిఐ జాతీయకార్యదర్శి నారాయణ

భద్రాద్రికొత్తగూడెం,ఆగస్ట్ 6(జనం సాక్షి):

రాజకీయాల్లో గర్వం, అవినీతి, నియంతృత్వం ఉన్నవాళ్లు ఎప్పటికీ బాగుపడరని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. చుంచుపల్లి మండలంలో రజబ్ అలీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు పట్టిన గతే సీఎం రేవంత్ రెడ్డికి పట్టనుందా అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షం లేకుండా చేద్దామనుకున్న కేసీఆర్, జగన్ లకు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టనుందన్నారు. చంద్రబాబు, కేసీఆర్, జగన్ , రేవంత్ రెడ్డి అందరూ కూడా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రతిపక్షం లేకుండా చేసిన ప్రధానమంత్రి షేక్? హసీనాను ప్రజలు దేశం నుంచి తరిమికొట్టారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేసిన జగన్ ను ఏపీ ప్రజలు పక్కన పెట్టారన్నారు. అధికార మదంతో వ్యవహరించిన కేసీఆర్ నూ పక్కన పెట్టారని ఆయన చెప్పారు. రౌడీలు చట్టసభల్లో వెళు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో కాకుల మధ్య కోకిలలా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతున్నారని ప్రశంసించారు. కార్పొరేట్ వ్యవస్థకు మోడీ లబ్ధి చేకూరుస్తున్నాడని, రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని ఆయన మండిపడ్డారు. మోడీ అన్ని ప్రతిపక్షాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా బీజేపీ బలహీన పడిందన్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్‌ల సహకారంతో బ్లాక్ రాజకీయాలతో మూడోసారి పీఎం అయ్యాడని ఆయన విమర్శించారు.

స్కూలు బస్సు బోల్తా

విద్యార్థులకు తప్పిన ముప్పు

హైదరాబాద్,ఆగస్ట్6(జనం సాక్షి):

కాటేదాన్ టీఎన్జీవో స్ కాలనీ మణికంఠ హిల్స్‌లో ఉన్న పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. విద్యార్థులను ఎక్కించుకోవడం కోసం బస్సును వంపుగా ఉన్న ప్రాంతంలో డ్రైవర్ నిలిపి ఉంచాడు. స్కూల్ అయిపోగానే రోజూలానే చిన్నారులు బస్సు ఎక్కారు. బస్సు వంపులోకి మెల్లిగా కదిలి ముందు నిలిపిన కారును, విద్యుత్ స్థంభాలను ఢీ కొని పక్కకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. పెను ప్రమాదమే తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులకు ఏం కాకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అలాంటి వంపుగా ఉన్న ప్రాంతంలో బస్సును నిలిపి ఉంచినందుకు డ్రైవర్‌పై స్కూల్ యాజమాన్యం మండిపడింది. డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

బిట్స్ పిలానిలో క్రెన్స్ లోగో ఆవిష్కరణ

జవహర్ నగర్ ఆగస్టు 6: (జనంసాక్షి)

జవహర్ నగర్ బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో నేషనల్ సెక్యూరిటీలో పరిశోధనా విశిష్టత కేంద్రం క్రెన్స్ ని మంగళవారం రోజున ప్రారంభించారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ బిట్స్ పిలానీ హైదరాబాద్, సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎక్సలెన్స్ ఇన్ నేషనల్ సెక్యూరిటీ క్రెన్స్ ని ప్రారంభించడం జరిగింది. ఉమ్మడి పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత ద్వారా దేశీయ సాంకేతికత అభివృద్ధి ద్వారా దేశం యొక్క భద్రతా సామర్థ్యాలను గణనీయంగా పెంచడం ఈ వ్యూహాత్మక చొరవ లక్ష్యం. డిఆర్డీఓ, ఐఎస్ఆర్ఓ, డిఏఈ, సర్వీస్, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లు, డిఫెన్స్ పిఎస్‌యూలు, పరిశ్రమల సహకారంతో జాతీయ భద్రతా డొమైన్‌లో దేశం స్వావలంబనగా మారడానికి క్రెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని .ఈ యొక్క విజయం దేశం యొక్క వ్యూహాత్మక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది, సురక్షితమైన,సంపన్నమైన దేశానికి భరోసా ఇస్తుందని మంగళవారం రోజున జరిగిన క్రెన్స్ ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా డిఆర్‌డిఓ మాజీ ఛైర్మన్, మాజీ సెక్రటరీ డిడి ఆర్‌అండ్‌డి డా. జి. సతీష్ రెడ్డి, రక్షణ మంత్రి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్ హాజరయ్యారు. డాక్టర్ రెడ్డి క్రెన్స్ ను, దాని లోగోను ఆవిష్కరించారు. సరిహద్దుల నుండి ఆరోగ్యం వరకు సైబర్‌స్పేస్

వరకు బహుళ అంశాలను విస్తరించి ఉన్న క్రెన్స్ యొక్క సమగ్ర దృష్టిని ఆయన అభినందించారు. ప్రస్తుత గ్లోబల్ సెక్యూరిటీ ల్యాండ్‌స్కేప్‌లో ఆధిపత్యం చెలాయించే అసమాన యుద్ధాన్ని ఎదుర్కోవడానికి కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ రెడ్డి చెప్పడం జరిగింది. హైదరాబాద్ క్యాంపస్‌లో ఉన్న క్రెన్స్ యొక్క భౌగోళిక ప్రయోజనాన్ని ఆయన హైలైట్ చేశారు. ఇది హైదరాబాద్ చుట్టుపక్కల జాతీయ ప్రాముఖ్యత కలిగిన అనేక సంస్థలతో సహకరించడానికి వీలు కల్పిస్తుందని అన్నారు.

ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,ఆగస్ట్6(జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ అని,వారి సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించకుని మంగళవారం కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జయశంకర్ చిత్ర పటానికి మంత్రి జూపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణనే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శకంగా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు.. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.

తెలంగాణా సాధనలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిది

రిజిస్టర్ పరిశోధన సంచాలకులు పి.రఘురాం రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు6(జనం సాక్షి)

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర ప్రవేశద్వారం వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురాం రెడ్డి పూలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణా సాధనలో జయశంకర్ సార్ పాత్రని మరువలేనిదని ఆయన ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని జయశంకర్ సార్‌కి నివాళులర్పించారు.

JANAMSAKSHI DAILY
జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07 ఆగస్ట్ 2024

అనాలోచ నిర్ణయాలు.. రోగుల అవస్థలు

నిమ్స్ ప్రధాన గేటు మూసివేత • వన్ వేతో రోగులకు ఇబ్బందులు

ఖైరతాబాద్, ఆగస్టు 06 (జనంసాక్షి) : ప్రభుత్వం పేద రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు నిమ్స్‌లో పలు సేవలను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో నగరం నుంచి కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిమ్స్‌కు వచ్చి వైద్య సేవలు తీసుకుంటారు. నిత్యం నిమ్స్ ఆసుపత్రికి వేలాదిమంది రోగులు వారి బంధువులు వస్తుంటారు. నిమ్స్ ఆస్పత్రికి కొంతమంది వాహనాలపై మరి కొంతమంది కాలినడకగా వైద్యం కోసం వస్తున్నారు. ఈ క్రమంలో నిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వన్ వే నిర్ణయాన్ని మంగళవారం నుంచి మొదలు పెట్టింది.దీనితో రోగులు నిమ్స్ ఆస్పత్రి రాగానే బయటికి వెళ్లకుండా మిలీనియం బ్లాక్ నుంచి వెళ్లాలని తెలియకుండా నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు.కనీసం మీడియా ద్వారా నైనా ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో రోగులు నాన్న అగచాట్లు పడుతున్నారు.నిమ్స్ ఆస్పత్రి లోపలికి వెళ్లే పంజాగుట్ట ప్రధాన రహదారి అవుట్ గెట్ (బయటకు వెళ్ళు) మూసి వేయడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు తిరిగి బయటకి వెళ్లడాని కి దారి లేకపోవడంతో తిరిగి మిలీనియం బ్లాక్ నుంచి బయటకు రావాల్సిన పరిస్థితి తలెత్తింది. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 1 ప్రధాన గేటు నుంచి బయటకి వెళ్లడానికి రోగులకు అనుమతిస్తుండడం తో నిమ్స్ కు వచ్చిన రోగులు వారి బంధువులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. నిమ్స్ అధి కారులు ముందస్తుగా ఎలాంటి సమాచారం తమకు ఇవ్వకపోవడంతో అధికారుల తీరుపై రోగులు వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల అనాలోచ నిర్ణయాలు పేదల పాలిటి శాపంగా మారాయి.

గోదావరి రెండో దశ పనులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం
- పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఉత్తర్వులు జారీ
- ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5560 కోట్లు కేటాయింపు
- 3600 ఎంఎం డయా భారీ పైపు లైన్, నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం
- మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 15 టీఎంసీల నీటి తరలింపు
- తాగునీటి అవసరాలతో పాటు మూసీ ప్రక్షాళనకూ ఉపయోగం
- ఇప్పటికే గోదావరి మొదటి దశ ద్వారా 163 ఎంజీడీల నీరు సరఫరా

హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నగర ప్రజలకు తీపి కబురు చెప్పింది. హైదరాబాద్ మహా నగర తాగునీటి అవసరాలు మరింత మెరుగు పర్చేందుకు గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్.. జీవో ఆర్టి నెం.345 జారీ చేశారు. గోదావరి రెండో దశ పనులకు రూ.5560 కోట్లు కేటాయించింది. ఈ పథకం ద్వారా నగరానికి అదనపు జలాలను తరలించడంతో పాటు.. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర జలాశయాల్ని పునరుజ్జీవం చేయనుంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో పనులు పూర్తి చేయనుంది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. 2030వ సంవత్సరం వరకు నీటి అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని 170 ఎంజీడీల అదనపు జలాల్ని సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నది నుంచి మొత్తం 30 టీఎంసీల నీరు వాడుకునే వెసులుబాటు ఉండటంతో.. అదనపు జలాల కోసం గోదావరి ప్రాజెక్టు ఫేజ్-2ను చేపట్టాలని నిర్ణయించింది. 2030వ సంవత్సరం వరకు.. హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 750 ఎంజీడీలకు పెరుగుతుంది. 2050 నాటికి ఈ సంఖ్య 1014 ఎంజీడీలుగా ఉండనుంది. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించింది. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై పథకం ఫేజ్-1 కింద.. నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా పథకం రెండో దశ ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 15 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 15 టీఎంసీల్లో.. 10 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా.. మూసీ ప్రక్షాళనలో భాగంగా.. జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు లాభాలున్నాయి. ఒకటి హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం. రెండోది.. మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం చెయ్యడం. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ను.. వాప్కోస్ అనే కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్ హౌజ్ లు, సబ్ స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్ పూర్ వరకు 3600 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్ పూర్, శామీర్ పేట్ వద్ద 780 ఎంఎల్డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని (డబ్ల్యూటిపి)ని నిర్మించనున్నారు. ఘన్ పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్ -1 ద్వారా 163 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం 6 నెలల లోపే నగర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ.. తాగునీటి సరఫరా, మురుగు నీటి శుద్ధికి భారీగా నిధులు కేటాయించింది. మొన్న ఎస్టీపీల ప్రాజెక్టు కోసం రూ. 3849.10 కోట్లు కేటాయిస్తే.. తాజాగా తాగునీటి సరఫరా, మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం కోసం రూ.5560 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇప్పటిదాకా దాదాపు రూ.9410 కోట్లు కేటాయించింది. గత పదేళ్లలో జలమండలికి ఈ స్థాయిలో నిధులు కేటాయించడం ఇదే తొలిసారి.



అల్ఫోర్స్‌లో యూఫోరియా జోష్

సాంస్కృతిక కార్యక్రమాలకు వన్నె తెచ్చిన కార్యక్రమం

కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) : విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవని వారికి ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తూందని తద్వారా సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా ఉపాది అవకాశాలను చాలా సులభంగా సద్వినియోగం చేసుకోగలుగుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 'యూఫోరియా' పేరుతో నిర్వహింపబడిన ఇంటర్ విద్యార్థుల కల్చరల్ కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళిక బద్ధంగా అధ్యాపకులు భోదించిన విషయాలను సమగ్రంగా సాధన చేసి విజయానికి చేరువ కావాలని, ఆదర్శంగా కొనసాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా బాల్య దశనుండే అధ్యాపకులు నిర్దేశించి నటువంటి మార్గాని అనుసరిస్తూ లక్ష్య సాధనవైపు పయనించాలని కోరారు. ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని, వెలకట్టలేదని అభివర్ణిస్తూ వారు భోదించిన విషయాలు చాలా శ్రేయస్సుకరంగా ఉంటాయని భవిషత్ తరాలకు పునాదులాంటివని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలో విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సాహం అందిచండంతో పాటు పారితోషికాలను కల్పించడం జరుగుతున్నదని వారు చెప్పారు. గత ఏడాది పలు పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. తోటి స్నేహితులతో వారి భావాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి హైలో హైలెస్సారే, మధుసూదన కృష్ణ, స్నేహం కావాలి మనకు, స్నేహ బంధం కొనసాగాలి ఎల్లప్పుడు, సొగసుచూడతరమా పలు నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు బృందం పాల్గొన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

80 గొర్రెలు మృతి

ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపరుల వేడుకోలు

చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 06 : గొర్రెల దొడ్డిలో ఉన్న గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేసి 80 గొర్రెలను హతమార్చిన సంఘటన మద్దూరు మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చేసుకుంది. బాధిత గొర్రెల కాపరులు నంగి చంద్రయ్య, నంగి కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి వృత్తిలో భాగంగా తనకున్న గొర్రెలను మేత మేపుకొని వచ్చి సోమవారం గొర్ల దొడ్డిలో వదిలివెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున గొర్రెల దొడ్డి వద్దకు వచ్చి చూసేసరికి అర్ధరాత్రి వీధి కుక్కలు చేసిన దాడిలో 80 గొర్రెలు మృతి చెందినట్లు బాధిత గొర్రెల కాపరులు వాపోయారు. సుమారు 10లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం గొర్రెల కాపరులను ఆదుకుని వీధి కుక్కల బెడదను నివారించి చర్యలు చేపట్టాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి డిమాండ్ చేశారు.

ఆపరేషన్ చేసి.. పర్యవేక్షణ వదిలేసి..

డాక్టర్ నిర్లక్ష్యంతో బాలింత మృతి!

- తీవ్రంగా రక్తస్రావమై క్షీణించిన ఆరోగ్యం
- సరిగ్గా పట్టించుకోక పరిస్థితి విషమించిన వైనం
- రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన

రామన్నపేట (జనంసాక్షి) : వైద్యుల నిర్లక్ష్యంతో ఆపరేషన్ వికటించి బాలింత మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. మోత్కూరు మండలం అనాజిపురంకి చెందిన కొల్లు మానస (25) రెండోసారి గర్భం దాల్చడంతో గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేతా ప్రియాంక ద్వారా వైద్య పరీక్షలు చేయించుకుంటున్నది. డెలీవరీ కోసం ఆదివారం సాయంత్రం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. సోమవారం ఉదయం సుమారుగా 11 గంటల ప్రాంతంలో మానసకు డాక్టర్ శ్వేతా ప్రియాంక, అనస్తేషియా డాక్టర్ లింగ ఇరువురు ఆపరేషన్ నిర్వహించారు. పండంటి ఆడ బిడ్డకి జన్మనిచ్చింది. ఆపరేషన్ అనంతరం మానసను పట్టించుకోకుండా డాక్టర్ వెంటనే వెళ్ళిపోయింది. ఆ సమయంలో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆరోగ్యం క్షీణించింది. డాక్టర్ అందుబాటులో లేనందున నల్గొండకు తీసుకెళ్లాలని డ్యూటీ నర్స్ సూచన చేసింది. 8 గంటల ప్రాంతంలో బంధువులు అంబులెన్స్ సహాయంతో నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మానస మృతి చెందింది. దిక్కుతోచని స్థితిలో నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మానసను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ చేశారని భర్త మహేష్ వాపోయాడు. మానస మృతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమంటూ రామన్నపేట ఆసుపత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. మానస మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులు, స్థానిక సీఐ వెంకటేశ్వర్లు మృతురాలి బంధువులకు నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు. అనంతరం శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. 'మానసకు ఆపరేషన్ చేసిన తర్వాత అధిక రక్తస్రావంతో పాటు ఊపిరితిత్తులు, గుండె సమస్యతో బాధపడుతుండడంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళమని సూచించాం. ఈ విషయమై పూర్తి సమగ్ర విచారణ నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తాం' అని డిసిహెచ్ఎస్ చిన్న నాయక్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల దేశవ్యాప్త మహా ధర్నాలు

వైద్య సౌకర్యాలను కుదించవద్దు

హైదరాబాద్ (జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల వైద్య సౌకర్యాలలో కోత విధింపును నిరసిస్తూ ఆరోగ్య పథకాలను మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ వేలాది రైల్వే, డిఫెన్స్, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, పారామిలిటరీ తదితర పెన్షనర్లు నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ (ఎన్సీసీపీఏ) పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) అదనపు డైరెక్టర్ (ఏడీ) కార్యాలయాల ఎదుట మంగళవారం భారీ ధర్నాలు నిర్వహించి ప్రధాన మంత్రి తదితరులకు వినతి పత్రాలు సమర్పించారు. హైదరాబాద్ బేగంపేటలో వందలాది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్న ధర్నాలో ఎన్సీసీపీఏ డిప్యూటీ సెక్రటరీ జనరల్ పాలకుర్తి కృష్ణమూర్తి సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స అందించాలని, అదనపు మొత్తాలను డిమాండ్ చేసే విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్లను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిపై ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించుకోవాలని టాప్రా నాయకులు ఎన్. సోమయ్య విజ్ఞప్తి చేశారు. సీజీహెచ్ఎస్ కు ఉద్యోగులు ప్రతి నెలా తమ జీతంలో చందా చెల్లిస్తున్నారని, రిటైరైన తర్వాత కూడా 120 నెలల సబ్సిక్రిప్షన్ చెల్లించారని కానీ ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ తో లింక్ చేసి వైద్య సౌకర్యాలను కుదించాలనే నిర్ణయాన్ని రద్దు చేయాలని సీసీజీజీఓఓ జాతీయ చైర్మన్ వి. కృష్ణ మోహన్ కోరారు. రైల్వే ఆసుపత్రులలో, సీజీహెచ్ఎస్ లో నిపుణులైన వైద్యులను, పారా మెడికల్ మరియు ఇతర సిబ్బందిని వెంటనే నియమించాలని ఏఐఆర్ఆర్ఎఫ్ అధ్యక్షులు స్వామి కోరారు. దేశవ్యాప్తంగా వేలాదిమందితో జరిగిన ధర్నాల్లో నాయకులు న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించనట్లైతే దశలవారీగా ఆందోళనలను ఉధృతం చేస్తామని, ఐక్య ఉద్యమాలతో కలిసికట్టుగా పోరాడి సమస్యలను పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో సీనియర్ నాయకులు ఎంఎన్ రెడ్డి, ప్రభాకర్ నాయర్, బిజెఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

హుజూర్‌నగర్ ఆగస్టు 6 (జనంసాక్షి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ రామస్వామి గుట్ట వద్ద హౌసింగ్ కాలనీని పరిశీలించిన అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వచ్చే ఐదేళ్లలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2 బి కే హౌసింగ్ స్కీమ్ చుట్టూ ఒక హైప్ క్రియేట్ చేయబడిందని, వాస్తవానికి అది ఒక అభూత కల్పన, బోలు వాగ్దానం అని నిరూపించబడింది. కెసిఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఇళ్లులేని ప్రజలను మోసం చేసిందని, ఇల్లులు పంపిణీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన బలహీన వర్గాల ఇళ్ల ప్రాజెక్టులను కేసీఆర్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. హుజూర్‌నగర్ రామస్వామి గట్టు వద్ద 2,160 యూనిట్లతో ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టును 2013-14లో తాను కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన విషయాన్ని ఉత్తమ్‌కుమార్ రెడ్డి గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 10 సంవత్సరాలు ఆపేసిందని, 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన వెంటనే, నేను ప్రాజెక్టులను పునరుద్ధరించి, పనులను వేగవంతం చేసానని అవి ఇప్పుడు అధునాతన దశలో ఉన్నాయని అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ఐటీఐ కళాశాల ఏటీసీ సెంటర్ వర్క్‌షాప్ శంకుస్థాపన, క్రిస్టియన్ శ్మశాన వాటిక పనుల పరిశీలన, టౌన్‌హాల్, 100 పడకల ప్రభుత్వాసుపత్రి, భవన నిర్మాణ పనులను పరిశీలించారు. స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో టీయూఎఫ్ఐడీసీ పనులకు శంకుస్థాపన చేశారు. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకుని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు న్యాయ, రాజకీయ పోరాటంలో విశేష సహకారం అందించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ డబుల్ బెడ్రూం పథకం ఒక అభూత కల్పన

హౌసింగ్ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

రామస్వామి గుట్ట వద్ద హౌసింగ్ కాలనీని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

జూనియర్ కాలేజీకి అధునాతన హంగులు

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటం కోసం అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి హుజూర్ నగర్ లోని డిగ్రీ, ఇంటర్ కాలేజీలను సందర్శించారు. గత 10 సంవంత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని, మీరు ఆహ్వానించకపోయిన నేనే కాలేజీకి వచ్చానని వారం రోజులలో కాలేజీకి ఐదు లక్షల రూపాయలతో కంప్యూటర్లు మంజూరు చేస్తానని తెలిపారు. డిగ్రీ కాలేజీ కి కోటి రూపాయలతో మంజూరు చేపిస్తానని వాటితో మౌళిక వసతులు ఏర్పాటు, ల్యాబ్‌లు, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకోవచ్చు అని అలాగే ప్రతి సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదివే ఆయా కోర్స్ లలో ప్రథమ ర్యాంక్ సాధించిన వారికి గోల్డ్ మెడల్ అందజేస్తానని మంత్రి తెలిపారు. అంతకుముందు 70 లక్షలతో టౌన్ హాల్ లో చేపట్టే మౌళిక వసతుల పనులను పరిశీలించి హాల్ లో ప్రతిధ్వని రాకుండా నాణ్యతతో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే మిని స్టేడియం కోసం ఎన్ఎస్పి క్యాంప్ నందు ఉన్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం హుజూర్నగర్ మున్సిపాల్టిలోని 3 వ వార్డ్ లో 3 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రియాంక, జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఆర్ అండ్ బి ఇంచార్జి ఈ ఈ కాజన్ గౌడ్ ,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలని మంత్రి నలమాద ఉత్తమ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 100 పడకల హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి సూపరిటీడెంట్, డాక్టర్లు , స్టాఫ్ నర్సులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్ని విభాగాల సిబ్బంది వివరాలు అలాగే ఓ పి, ఐ పి సేవలు, మెడికల్ స్టోర్ వివరాలు, ఆహారం, శానిటేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో అందిస్తున్న ఆహారం,శానిటేషన్ సేవలు పై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సూపర్ టిడెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డి సి హెచ్ వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

చింతలపాలెం, మేళ్లచెర్వు, మట్టంపల్లి, హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, షాదీ ముబారక్ చెక్కులను మొత్తం 325 చెక్కులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లబ్ధిదారులకు అందించారు. మొత్తం 325 మందికి 3,25,37,700 విలువ గల చెక్కులను ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ , తహసీల్దార్లు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370